www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 5 - 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 228 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

### బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం..



పార్టీ పెద్దల సుదీర్ఘ చర్చలో కీలక విషయాలు

2వ పేజీలో..

బాలికల గురుకులాల్లో మహిళా సిబ్బందే ఉండాలి! 2లో.

## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ





**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ సమావేశం జరిగింది. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. అంతకు ముందు రోజే నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానిని ఆయన నివాసంలో కలుసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినేట్ కమిటీ భేటీ జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు మిగతా 2లో..

## కేంద్రం 'కగార్'ను ఆపాలి

- మేధావులు, నాయకులు
- మావోయిస్టులు సాధారణ సమాజంతో కలవాలి...
- కష్టాలు వీడి జనజీవనంలోకి రావాలంటున్న ప్రజలు

# బలప్రయోగం.. భిన్నాభిప్రాయం



**కరీంనగర్ బ్యూరో (నినాదం) :**
కార్మిక, కర్షకులకు ఆదివాసి గిరిజనులకు అండగా భూస్వాములకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని నక్సల్బరిలో నక్సలైట్ ఉద్యమం మొదలైంది. అప్పటి నుంచి పేద ప్రజలకు అండగా దున్నేవాడికే భూమి అనే నినాదంతో ఉద్యమాలు కొనసాగుతూనే వచ్చాయి. అలా 1967 న మొదలైన ఉద్యమం మెల్లగా తెలుగు రాష్ట్రాల్లోని శ్రీకాకుళం వరకు పాకింది. గత కొన్ని దశాబ్దాల కాలంగా నక్సలైట్ ఉద్యమం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఎక్కడ కార్మికులకు, రైతులకు, రైతుకూలీలకు అన్యాయం జరిగినా అక్కడ మావోయిస్టులు వారికి అండగా నిలిచి సమస్యలను పరిష్కరించే వారు. ఛత్తీష్‌గడ్‌లో సమస్యల పరిష్కారానికి జనతన సర్కార్ అనే ఓ ప్రత్యేక ప్రభుత్వాన్నే నడిపించారు. రాను రాను ప్రభుత్వాల ఒత్తిడి పెరిగి నక్సలైట్ ఏరివేత కార్యక్రమాలు చేపట్టడంతో మావోల ప్రాధాన్యత తగ్గుతూ వస్తోంది. దీనికొనసాగింపుగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా 2026 వరకు నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తానని ప్రకటించారు. దీంతో ఛత్తీష్‌గడ్, మహారాష్ట్ర, ఒరిస్సా, తెలంగాణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారా మిలటరీ బలగాలతో నక్సలైట్ల ఏరివేతకు కూబింగ్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఎంతో మంది మావోయిస్టులు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించారు. గత వారం రోజుల నుంచి నక్సలైట్లకు కేంద్రస్థానమైన ఛత్తీష్‌గడ్‌లోని కరిగుట్టలను దాదాపుగా 10 వేల మందికి పైగా బలగాలతో గాలింపు చర్యలు చేపట్టారు. నక్సలైట్లను పూర్తిగా తుద ముట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ గాలింపు చర్యలు చేపట్టినట్లు మేధావి వర్గం భావిస్తోంది.

### శాంతి చర్చలకు సిద్ధమన్నా స్పందించని ప్రభుత్వాలు

గత కొన్ని రోజులు క్రితం మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి అబరు పేరు మీదుగా శాంతి చర్చలకు మేమే సిద్ధంగా ఉన్నాము ఆపరేషన్ కాగార్‌ను ఆపాలని లేఖ విడుదల చేసారు. అమాయక గిరిజనుల ప్రాణాలకు ఇబ్బందిగా ఉందని ఈ యుద్ధంలో అమాయకులు బలవుతున్నందును శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని సదరు లేఖలో పేర్కొన్నాడు. దీంతో ఛత్తీషగడ్ ప్రభుత్వం స్పందించినప్పటికీ కేంద్రం ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదు. పైగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తూ వస్తోంది. అటుపై మావోయిస్టుల ఏరివేత తప్పదని కేంద్రం మరోసారి పునరుద్ఘాటించింది. ఇప్పటికీ కరిగుట్ట ప్రాంతంలో కూంబింగ్ కొనసాగుతూనే ఉంది. మిలటరీ బలగాలు జాతీయ జెండా సైతం ఎగరవేసి కరిగుట్టల ప్రాంతం తమ ఆధీనంలోకి తీసుకున్నామని ప్రకటించారు. భారీ స్థాయిలో డంప్ స్వాధీనం చేసుకున్నట్లు స్పష్టంచేసారు.

### ప్రభుత్వాలు సమాలోచన చేయాలి

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా పని చేస్తున్న కేంద్రం ప్రభుత్వం శాంతి చర్చలకు రావాలని మేధావులు, ప్రజా సంఘాల నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మిగతా 2లో..

### ఆపరేషన్ 'కగార్'ను అపాలి

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ కగార్‌ను ఆపాలంటూ ఇటీవల వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ సభలో మాజీ సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వానికి భహిరంగగానే విజ్ఞప్తిచేసారు. కగార్‌ను నిలిపి వేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరారు. అదే విధంగా ఎంపీ కవిత, ఎమ్మెల్యే కేటీఆర్ ఇతర నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సైతం ఇదే వాదాన్ని బలపరుస్తున్నారు. ప్రభుత్వాల మార్పు, ఆధునీకరణ వలన చర్చలు తప్పని సరికాగా, ఎన్నో దశాబ్దాల క్రితం భూస్వామ్య, పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా మొదలైన నక్సలైట్ ఉద్యమం ఇప్పటికి కొనసాగుతూనే ఉంది. కానీ మారుతున్న ప్రభుత్వాలు, ఆధునీకరణ వల్ల పాలనా వ్యవహారాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రజల అభివృద్ధికి ప్రభుత్వాలు,అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయి. కనుక ఇలాంటి పరిస్థితుల్లో శాంతి చర్చలు జరిపితే ఇరువైపులా నష్టం వాటిల్లకుండా ఉంటుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. చర్చలు జరిపినట్లయితే పరిపాలన పరమైన సిద్ధాంతపరమైన విషయాలు ఏమైన ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకవాశం ఉంటుందని చెబుతున్నారు.

## భూభారతి రైతులకు రక్షణ కవచం



- రేపటి నుంచి 28 మండలాల్లో భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, (నినాదం):**
తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి (రేపటి నుంచి) 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు. ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే మిగతా 2లో..

## మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్..

బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



2

# రాహుల్‌గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శం...
- వడ్డెర ఓబన్న చిరస్మరణీయుడు..
- స్వాతంత్ర్య పోరాటంలో ఆయనది ముఖ్య భూమిక
- వడ్డెర కులస్తులకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ,మే 4 (నినాదం న్యూస్):**
తెల్లదొరలను ఎదురొడ్డి నిలిచిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న అని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని మిగతా 2లో..

### ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద కారులో మంటలు..

2

# మూసీనదిని మూసేస్తుంటే.. కళ్లు మూసుకున్నారా!

- యథేచ్ఛగా ఉల్లంఘనలు.. షరతులు హుష్‌కాకి..
- నది ఒడ్డునే 38 అంతస్తుల భారీ నిర్మాణం

రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, మంచిరేవుల గ్రామం పరిధిలో నార్సింగి బాహ్యావలయ రహదారి ఎగ్జిట్ 18ఏ పక్కనే ఉంది మూసీ నది. ఇక్కడ ఓ సంస్థ భారీ నిర్మాణం చేపట్టింది. నిర్మాణ వ్యర్థాలను, ఇతర సామగ్రిని మూసీ నదిలో నింపేసింది. నదిలో ఫెన్సింగ్ (ఇనుప కంచె) ఏర్పాటు చేసింది. ఇంత జరుగుతున్నా.. అధికారులెవరూ అటు కన్నెత్తి చూడలేదు. 2



## విజయవాడలో... ఈదురుగాలులతో భారీ వర్షం



**విజయవాడ:** నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోకి వర్షపు నీరు చేరింది. భారీవర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీకనకదుర్గానగర్ గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం



కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కృష్ణా జిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం జరిగింది.



## ప్రమాదమా.. ఉద్దేశపూర్వకమా?

పైపుల దగ్ధంపై ఎస్పీ ఆరా

**తుళ్లూరు :** రాజధాని గ్రామం వెంకటపాలెం సమీపంలో ఎల్‌అండ్‌టీ కంపెనీ పైపులు దగ్ధమైన స్థలాన్ని గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్.. తుళ్లూరు డీఎస్పీ టి.మురళీకృష్ణతో కలిసి శనివారం పరిశీలించారు. అమరావతి పనుల పునఃప్రారంభోత్సవం జరుగుతుండగా శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించిన సంగతి విదితమే. ఘటనా స్థలాన్ని పరిశీలించాక ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, 2014-19 మధ్య ఎల్‌అండ్‌టీ సంస్థ రాజధాని పనుల కోసం సిలికాన్ హెచ్‌డీపీఈ పైపులను నిల్వ చేసింది. రహదారుల వెంబడి భూగర్భంలో 133 కేవీ విద్యుత్తు తీగలను అమర్చడానికి ఆ పైపులను వినియోగిస్తారని, అవి కాలిపోవడం వల్ల రూ.9 కోట్ల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. నాలుగు చోట్ల పైపులు నిల్వ ఉండగా, రెండు చోట్ల పూర్తిగా మంటల్లో కాలిపోయాయన్నారు. ఈ ప్రమాదం మిగతా 2లో..

# ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం..

- గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం
- హైటెక్ తరహాలో బస్టాండ్ ఏర్పాటుకు చర్యలు
- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**ములుగు ప్రతినిధి, (నినాదం) :**
ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కలను జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌లతో కలిసి ఆయన నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని మంత్రి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మిగతా 2లో..

# రాహుల్‌గాంధీ ఒత్తిడి మేరకే జాతీయ కులగణన

(మొదటిపేజీ తరువాయి)

బస్టాండ్ ఎదురుగా వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డెర ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే నేడు కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో కులగనన కు ఆమోదముద్ర వేసింది అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాసనసభలో మొట్టమొదటిసారిగా చర్చించింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ విషయంలో దేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు తాను బీసీ సబ్ కమిటీ చైర్మన్గా బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేశానన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం తనకు చేసిన సహాయం మర్చిపోలేననీ గుర్తు చేసుకున్నారు. కోదాడలో వడ్డెర కులస్తుల స్మశాన వాటికకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. తప్పకుండా వడ్డెర కులస్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఓబన్న విగ్రహం కోదాడలో ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు ఎమ్మెల్సీ ఏసు రత్నం ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్ జేరి పేటి జైపాల్, వడ్డెర సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్య



రాష్ట్ర నాయకులు ఒంటి పులి గోపయ్య ఒంటి పులి వెంకటేష్ నాయకులు ఒంటి పులి శీను బత్తుల ఉపేందర్ చింతల నాగేశ్వరరావు లింగయ్య బండ్ల దాసు, చింతల నాగేశ్వరరావు తదితరులున్నారు.

### 28 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ప్రభుత్వ విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాల వారికి రెవెన్యూ శాఖ నందు ఐదుగురు అభ్యర్థులకు వైద్య ఆరోగ్య శాఖ నందు ఒక అభ్యర్థికి మంత్రి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ నందు కాంట్రాక్టు పద్ధతిన మెరిట్ ఆధారంగా వివిధ పోస్టులలో 22 మంది అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. .ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎన్ఎస్పి అధికారులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం

ఎన్ఎస్పి అధికారులపై నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉత్తం పద్మావతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలు నిర్వహిస్తున్నప్పుడు పనులు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని జలవనుల శాఖ అధికారులు సిఈ, ఎస్ఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లిఫ్ట్ పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి అధికారులను మందలించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ను పనులపై పర్యవేక్షించాలని ఆదేశించారు. మరోసారి ఇలా నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై వేటు తప్పదన్నారు. జాతీయ కార్యక్రమంగా పూడిక తీత పనులు మొదలు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులలో మట్టి,ఇసుక పేరుకు పోవడంతో నీటి సామర్థ్యం తగ్గి పోయిందన్నారు. ఆరు దశాబ్దాలుగా పూడికతీత పనులు చేపట్టక పోవడంతో నీటి లభ్యత తగ్గిపోయి టెల్ ఎండ్ భూములకు సరిపడా నీరు అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారాం సాగర్ ప్రాజెక్టుకు 67 టి.యం.సిల గోదావరి జలాల నీటి కేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం సాదించిందన్నారు. మునేరు నుండి పాలేరు రిజర్వాయర్‌కు వరద కాలువ ద్వారా పది టి.యం.సిల నీటిని తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తద్వారా పాలేరు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మించి కోదాడ నియోజకవర్గ పరిధిలోని మోతె మండలానికి నీరు అందించ నున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్, కోదాడ ఆర్డిఓ సూర్య నారాయణ, సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ ధర్మతేజ, జిల్లా ఎస్పీ నరసింహా, జలవను రలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బలప్రయోగం.. భిన్నాభిప్రాయం



(మొదటిపేజీ తరువాయి)

ఒత్తిడి తెస్తున్నారు. చర్చలు జరిపి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని కోరుతున్నారు. ప్రజాస్వామ్య యుతంగా పాలన జరగాలని ప్రభుత్వం తన బలమైన శక్తిని ఉపయోగించడం వల్ల అమాయకులైన గిరిజనుల ప్రాణాలకు ముప్పు కలగడమే కాకుండా, సిద్ధాంతపరంగా విభేదించనప్పటికి స్వదేశ పౌరులపైనే యుద్ధం సరి కాదని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంపై నే ఇటీవలే శాంతి చర్చల బృందం ప్రో.హరగోల్ వంటి మేధావులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శాంతి చర్చలకు కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సైతం తాము చర్చలకు సానుకూలంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపేసి మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలని కోరారు.

### సాధారణ జీవనంలోకి రావాలి

కార్మికులకు, కర్షకులకోసం ఏర్పాటైన మావోయిస్టులు ప్రజల పక్షాన ఎన్నోపోరాలు చేశారు. కానీ వారికి సరైన తిండి, నీరు లేక అడవుల్లో ఎన్నో కష్టాలు పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. కనుక శాంతి చర్చలు జరిగితే మావోయిస్టులు ఇకనైనా జనజీవన స్రవంతిలో కలిసి తమతో కలిసి జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జనంలో ఉంటూ ప్రజాస్వామ్యబద్దంగా ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేయోచ్చని సూచిస్తున్నారు. తమ కుటుంబంలోని వ్యక్తులను దూరం చేసుకుని తాము నిరాశతో జీవిస్తున్నామని మావోయిస్టు కుటుంబాలు సైతం ఆవేదనవ్యక్తంచేస్తున్నాయి. మెజారిటీ ప్రజల ఆకాంక్షలకనుగునంగా శాంతిచర్చలు జరిగి అన్నలు జనజీవనంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మూసీని మూసేస్తుంటే.. కళ్లు మూసుకున్నారా!

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనకు ప్రత్యేకంగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను 2017లో ఏర్పాటు చేసింది. నది బఫర్ జోన్ పరిధిలో 50 మీటర్ల వరకు, ఆ తర్వాత 100 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలకు అనుమతించకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే నిర్మించిన దాదాపు 15వేల కట్టడాలను తొలగించాలనే ప్రతిపాదన ఉంది. కొత్తగా అనుమతులు ఇవ్వకూడదు. కానీ ఈ భవంతి నిర్మిస్తున్న పరిస్థితుల్లో మూసీ ప్రక్షాళన సాధ్యమవుతుందా అనే ప్రశ్న వ్యక్తమవుతోంది. అనుమతుల జారీలో హెచ్ఎండీఏలో భారీగా సొమ్ములు చేతులు మారి ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై రెవెన్యూ అధికారులను వివరణ అడిగితే న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నిర్మాణం కొనసాగిస్తున్నారని చెబుతున్నారే తప్ప.. షరతులు పాటించని విషయంపై మాట్లాడడం లేదు.

వివాదాల మధ్య..

ఈ భవంతిని 9.19 ఎకరాల విస్తీర్ణంలోని పట్టాభూమిలో రెండు సెల్లార్లు, నాలుగు బ్లాకులు, ఒక గ్రౌండ్ ఫ్లోర్, 38 అంతస్తులతో నిర్మిస్తున్నారు. నిబంధనల ప్రకారం బఫర్ జోన్ వదులుతున్నట్లు, అన్ని రకాల నిబంధనలు పాటిస్తున్నట్లు దరఖాస్తు చేయడంతో క్షేత్రస్థాయి పరిశీలన లేకుండానే అన్ని స్థాయిల అధికారులు అనుమతులు ఇచ్చేశారు. మూసీ నది ఆక్రమణపై ఫిర్యాదులు రావడంతో భవన నిర్మాణ అనుమతులు రద్దు చేస్తామంటూ



2023 ఆగస్టులో హెచ్ఎండీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు సంస్థ ఇచ్చిన వివరణపై హెచ్ఎండీఏ సంతృప్తి చెందలేదు. సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తర్వాత అధికారుల నుంచి నివేదికను, సంస్థ నుంచి ఓ ప్రమాణ పత్రం తీసుకున్న న్యాయస్థానం ఆ మేరకు పిటిషన్‌ను మూసివేసింది. సంస్థ మళ్లీ నిర్మాణం ప్రారంభించింది.

సంయుక్త కమిటీ ముఖ్య పరిశీలనాంశాలు ఇవీ...

రెవెన్యూ, హెచ్ఎండీఏ, జలవనరుల శాఖ అధికారులు 29.5.24న క్షేత్రస్థాయిలో ఈ భవంతికి సంబంధించి సంయుక్త విచారణ నిర్వహించి నివేదిక ఇచ్చారు. పట్టాభూమి 9ఎకరాల 19 గుంటల్లో నది వైపు 50 మీటర్ల వరకు బఫర్ జోన్ వదలాల్సి ఉంది. అంటే దాదాపు 3ఎకరాల 9గుంటల స్థలం బఫర్ జోన్ కింద ప్రభావానికి గురవుతుందని నివేదించారు. నదిని ఆక్రమించి నింపిన వ్యర్థాలను, నది మధ్యలో వేసిన భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని, ఒక కాంటా, మిక్సింగ్ ప్లాంటు(బాచింగ్) బఫర్ జోన్‌లో ఉన్నాయని తెలిపారు. లోలెవల్ కాజ్‌వే కూడా మట్టితో పూడిపోయినట్లు గుర్తించారు. బఫర్ జోన్ పరిధిలో కాంక్రీట్ నిర్మాణాలు చేయకూడదని పేర్కొన్నారు. అధికారులు బఫర్ జోన్ హద్దు గుర్తించాలి... అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలి... నది ప్రవాహ మట్టం గుర్తించి బోర్డు ఏర్పాటు చేయాలి అని స్పష్టం చేశారు.

**కానీ ఏం జరుగుతోంది...**

- **నిర్మాణ స్థలం నదిలోనే ఉన్నట్లు కనిపిస్తోంది. మూసీ నది వెడల్పు వివిధ ప్రాంతాల్లో ఒక్కో రకంగా ఉంటుంది. కనీసం 50 మీటర్ల నుంచి 100, 200 మీటర్ల వరకు ఉంది. నిర్దేశిత ప్రాంతంలో ఎంత ఉందనేది అధికారులు స్పష్టత ఇవ్వలేదు. కానీ పట్టాభూమి 9ఎకరాల 19 గుంటలకు రేఖా చిత్రం ఇచ్చారు. ఇది నదిలోకి చొచ్చుకు వచ్చింది. అక్కడి నుంచి 50 మీటర్ల దూరం బఫర్ జోన్, 9 మీటర్లు సెట్‌బ్యాక్ వదలాలని సూచించారు.**
- **బఫర్‌జోన్ వద్ద కాంక్రీట్ గోడ తొలగించిన సంస్థ ఫెన్సింగ్ వేసింది. నిర్మాణ సామగ్రి నదిలోనే ఉంది. వెనుక వైపు మూసీ చాలా వరకు పూడిపోయింది. కాంక్రీట్ మిక్సింగ్ ప్లాంటు, కాంటా అలాగే ఉన్నాయి. ఎక్కడా రెవెన్యూ, జలవనరుల శాఖల హెచ్చరిక బోర్డులు లేవు.**
- **పూడిపోయిన లోలెవల్ కాజ్‌వేలో మట్టిని తొలగించాలని సూచించినా జరగలేదు.**
- **బఫర్ జోన్ 50 మీటర్లనే భవన నిర్మాణ అనుమతుల్లో ఖాళీ స్థలంగా చూపించినట్లు చెబుతున్నారు.**

# భూభారతి రైతులకు రక్షణ కవచం

(మొదటిపేజీ తరువాయి)



భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒక కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధరణితో ప్రజల జీవితాలను ఆగమాగం చేసింది. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగింది. రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయి. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు కాగా దానిని అమలు చేయడం మరో ఎత్తు. ప్రజలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

### భూభారతి అమలవుతున్న 28 మండలాల వివరాలు

ఆదిలాబాద్ – భరోజ్
భద్రాద్రి కొత్తగూడెం – సుజాతనగర్
హనుమకొండ – నడికుడ
జగిత్యాల – బుగ్గారం
జనగాం – ఘన్‌పూర్
జయశంకర్ భూపాలపల్లి – రేగొండ
జోగులాంబ గద్వాల్ – ఇటిక్యాల్
కరీంనగర్ – సైదాపూర్
కొమరంభీం ఆసిఫాబాద్ – పెంచికల్‌పేట్
మహబూబాబాద్ – దంతాలపల్లె
మహబూబ్ నగర్ – మూసాపేట్
మంచిర్యాల – భీమారం
మెదక్ – చిల్పిచెడ్
మేడ్చల్ మల్కాజిగిరి – కీసర
నాగర్‌కర్నూల్ – పెంట్లవల్లి
నల్గొండ – నక్రేకల్
నిర్మల్ – కుంతాల
నిజామాబాద్ – మెండోరా
పెద్దపల్లి – ఎలిగేడ్
రాజన్న సిరిసిల్ల – రుద్రంగి
రంగారెడ్డి – కుందుర్గ్
సంగారెడ్డి – కొండాపూర్
సిద్దిపేట – అక్కన్నపేట
సూర్యాపేట – గరిడేపల్లె
వికారాబాద్ – ధరూర్
వనపర్తి – గోపాలపేట
వరంగల్ – వర్దన్నపేట్
యాదాద్రి భువనగిరి – ఆత్మకూర్

# మావోయిస్టులతో మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్..



**కరీంనగర్:** మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌తెలిపారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. "తుపాకీతో అమాయకులను చంపేవారితో చర్చలు ఉండవు. మావోయిస్టులతో ఇక మాటల్లేవ్.. మాట్లాడుకోడాల్లేవ్. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్సే. మావోయిస్టులు.. పలు పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. ఇన్‌ఫార్మర్ల పేరుతో గిరిజనులను అన్యాయంగా పొట్టన పెట్టుకున్నారు. ఎన్నో గిరిజనుల కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చారు. తుపాకీ వదిలిపెట్టేవరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు. పాస్‌పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై తన వైఖరి ఏమిటో కాంగ్రెస్ పార్టీ చెప్పాలి" అని బండి సంజయ్ అన్నారు.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ భేటీ

తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని నాడు సీసీఎస్ వెల్లడించింది. ఇక శుక్రవారం సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత్ వాయుసేన పాక్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫెల్ యుద్ధ విమానాలు, ఎస్–400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఏఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

### ప్రమాదమా.. ఉద్దేశపూర్వకమా?

ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేక ప్రమాదవశాత్తు సంభవించిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ చెప్పారు. ఘటనా స్థలంలో కొన్ని నమూనాలను సేకరించారు.

# ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం..

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కైంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్,



డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గట్టమ్మ గుట్ట వద్ద మంత్రుల పూజలు

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గట్టమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాకు చేరుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు.

# బీజేపీ రాష్ట్ర పదాధికారుల సమావేశం..

రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేసేందుకు కమల నాథులు వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేపడుతామని ప్రకటన చేయడంతో పార్టీ నేతల్లో ఎనలేని ఉత్సహం ఉరకలేస్తోంది. ఈ కులగణన ఆయుధంతో పార్టీ తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి త్వరలో జరిగే పంచాయతీ, మున్సిఫల్? ఎన్నికల్లో విజయ భేరి మోగించేందుకు పార్టీ సీనియర్లు కసరత్తు మొదలు పెట్టినట్లు తెలిసింది. కుల గణనకు బీజేపీ వ్యతిరేక మనే కాంగ్రెస్, బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టేందుకు శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. బీసీ సంఘాలను తమ వైపు తిప్పికునేందుకు వారితో మంతనాలు జరిపేందుకు ప్లాన్?చేస్తున్నట్లు, బీసీలకు రాజకీయంగా న్యాయం జరిగేది బీజేపీతోనే అనే బలమైన నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు నడుం బిగించారు. ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్?రెడ్డి ఆధ్వర్యంలో పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీలు లక్ష్మణ్, ఆర్.కృష్ణ య్య, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పాల్గొని పహల్గాం

**పార్టీ పెద్దల సుదీర్ఘ చర్చలో కీలక విషయాలు**



దాడి, రాష్ట్రంలో పార్టీ పరిస్థితితో పాటు అసమ్మతి నాయకులు దారిలోకి వచ్చేందుకు ఏవిధంగా ముందుకు వెళ్లాలని, దేశచరిత్ర లో మొదటిసారిగా మోడీ సర్కార్ కులగణన చేపడుతున్నట్లు చేసిన ప్రకటన అన్ని వర్గాలకు తెలిపేలా కార్యకర్తలను ప్రచారం చేయాలనే అంశాల పై చర్చ జరిగినట్లు ఆ పార్టీ నేతలు వెల్లడించారు.

### కాంగ్రెస్ కులగణన ముస్లింల కోసమే..

ఇటీవల రాష్ట్రంలో రేవంత్ సర్కార్ చేసిన కులగణన సర్వే ముస్లింలను బీసీలో చేర్చేందుకు చేసింది. కుట్ర పూరితంగా బీసీల జనాభా తగ్గించి 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు దక్కకుండా మోసం చేసిందనే ప్రచారం చేసేందుకు రెడీ అవుతున్నారు. మత ప్రతిపాదిక రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని, బీసీలకు అన్యాయం చేస్తే సహించబోమనే విషయం ఊరురా ప్రజలకు వివరించేందుకు ముందుగా జిల్లా, మండల స్థాయి నేతలకు అవగాహన కార్యక్రమం చేపట్టేందుకు ప్లాన్?చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడంతో అదే బలం ఉందని నిరూపించుకునేందుకు ఇదే సరైన సమయమని ఆపార్టీలు నేతలు భావిస్తూ కుల గణన అంశం రాజకీయంగా వాడుకుని విపక్ష పార్టీల ఉనికి లేకుండా చేసేందుకు పల్లె పల్లెకు వెళ్లేందుకు అడుగులేస్తున్నారు.

**పహల్గాం దాడిపై కలెక్టర్లకు వినతిపత్రాలు..**

కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నారు. ప్రజలకు వివరించి దాయాది పాక్తిసాన్? కుట్రలను బహిర్గతం చేసి కుట్ర వెనక ఉన్న రహస్యం బయటకు తీసేందుకు మోడీ సర్కార్ ?ప్రయత్నంలో ఉందని ప్రచారం చేయనున్నట్లు పార్టీ వర్గాల్లో టాక్? వినిపిస్తోంది. ఈ దాడిని కొన్ని పార్టీలు రాజకీయం చేసేందుకు ఎత్తగడలు వేస్తున్నాయని వాటిని తిప్పికొట్టి బీజేపీతోనే దేశానికి రక్షణ అనే నినాదం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద కారులో మంటలు.. భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్: నగరంలోని ఉప్పల్ రింగ్ రోడ్డులో వెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. నాగోలు నుంచి తార్నాక వైపు వెళ్తున్న కారు ఇంజిన్‌లో పొగలు రావడంతో అందులో ఉన్నవారు అప్రమత్తమై బయటకు దిగారు. వారంతా బయటకు వచ్చిన నిమిషాల వ్యవధిలోనే కారు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. అదే మార్గంలో వెళ్తున్న వాహనదారులు ఒక్కసారిగా చెలరేగిన మంటలను చూసి భయాందోళనకు గురయ్యారు. రహదారికి మధ్యలో ప్రమాదం జరగడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ఉప్పల్ నుంచి తార్నాక మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేసే లోగా కారు పూర్తిగా దగ్ధం అయింది.

# బాలికల గురుకులాల్లో మహిళా సిబ్బందే ఉండాలి!

తెలంగాణలోని బాలికల గురుకులాలు, కళాశాలల్లో అన్ని కేటగిరీల పోస్టుల్లో మహిళా సిబ్బంది ఉండాలని గురుకుల సొసైటీ స్పష్టం చేసింది. ఈమేరకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాల్లో బాలికల భద్రత సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని విద్యాసంస్థలలో మహిళా టీచర్స్?, సిబ్బంది, సబార్డినేటర్లు నియమకం చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. తద్వారా బాలికలకు మరింత భద్రత, అనుకూల వాతావరణం ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ సోషల్ ?వెల్ఫేర్ ?రెసిడెన్షియల్? ఎడ్యుకేషనల్? ఇన్సిస్ట్యూషన్స్ సొసైటీ మహిళా సిబ్బంది మాత్రమే ఉండాలని భావించి టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి వర్షిణి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని బాలికల గురుకులాలు, కళాశాలల్లో అన్ని కేటగిరీల పోస్టుల్లో మహిళా సిబ్బంది ఉండాలని ఆమె స్పష్టం చేశారు. గతంలో సాధారణ పరిపాలన శాఖ



జారీ చేసిన జీవో నం.1274 ఉత్తర్వులు యథావిధిగా అమలు చేయాలని ఆమె జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ సబార్డినేట్ సర్వీసు నిబంధనల విషయంలోని రూల్ 22 (ఏ) (3) ప్రకారం బాలికల స్కూళ్లు, విద్యా సంస్థల్లో అన్ని పోస్టుల్లో మహిళా సిబ్బందిని మాత్రమే భర్తీ చేయాలని సూచించారు.

### పురుష సిబ్బంది ఉంటే కఠిన చర్యలు..

బాలుర పాఠశాలలు, విద్యాసంస్థల్ని జనరల్?గా పరిగణిస్తూ అందులోని పోస్టులను మహిళలు, పురుషులతో భర్తీ చేస్తామని పేర్కొంది. బాలికల పాఠశాలలు, బాలుర పాఠశాలలకు ప్రత్యేక రోస్టర్?ను ఏర్పాటు చేయాలని సూచించారు. గురుకుల సొసైటీలోని మల్టీజోనల్ అధికారులు, జోనల్ అధికారులు, జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు ఈ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఎక్కడైనా బాలికల స్కూళ్లు, విద్యాలయాల్లో పురుష సిబ్బంది ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతానికి డ్యూటీలో ఉన్నటువంటి 50 ఏళ్లు పైబడిన పురుష ఉద్యోగుల వయస్సును బట్టి వారిని కొనసాగించాలా? వద్దా.. అన్నదానిపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

### పురుష ఉద్యోగుల ఆందోళన..

తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి బాలికల గురుకులాలు, కాలేజీలో టీచింగ్, నాన్?టీచింగ్ ?సిబ్బంది డ్యూటీలు నిర్వర్తిస్తున్నారు. అయితే, ప్రస్తుతానికి తమ పరిస్థితి ఏమిటన్నదానిపై ఆందోళన చెందుతున్నారు. కొన్నేండ్లుగా కాంట్రాక్టు, ఔట్?సోర్సింగ్? కింద ఉద్యోగాలు చేస్తున్న తమకు ప్రత్యామ్నాయం చూపాలని కోరుతున్నారు.

# మావోయిస్టులతో మాటల్లేవు మాట్లాడు కోవడాల్లేవ్

- రేవంత్ రెడ్డి సర్కార్‌కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?
- కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం
- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది
- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు
- కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మే 4(నినాదం న్యూస్) :** మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు.. వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. "తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు.కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఈరోజు ఉదయం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్ధతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేదం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్చలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదన్నారు.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015. ఇ-మెయిల్: auction@hindujahousingfinance.com

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు ఋణగ్రహీతలు/హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

**1** ఖాతా నెం. & ఋణగ్రహీతల పేరు

**AP/WGL/KRNR/A000000377. 1. శ్రీ కలిపిండి జగదీష్ ఫణీంద్ర తండ్రి కలిపిండి దుర్గా రావు 2. శ్రీమతి కలిపిండి లక్ష్మీ పార్వతి భర్త శ్రీ కలిపిండి దుర్గారావు 3. శ్రీ కలిపిండి దుర్గా రావు తండ్రి కలిపిండి కొరుమ నాయుడు,** ఇ.నెం. 9-63/1బి, కుషాల్‌నగర్, మిలాన్ గార్డెన్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103 / **భౌతికముగా స్వాధీనతా తేది: 22.04.2025**

**డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 26.07.2023 రూ. 29,81,374/-**

**తేది: 05.04.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 31,66,778/-**

సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మున్సిపాలిటీ, సిద్దిపేట టౌన్, రంగదంపల్లి, వార్డు నెం. 3 వద్ద సర్వే నెం. 1050/ఎ, 1050/సి, 1049లలో మొత్తం 2742.82 చ.గ.లు లేదా 2291.27 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో "గ్రీన్ హోమ్స్"కు సంబంధించి మొత్తం 2742.82 చ.గ.లకు గాను 58.9 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో 1197.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. 306తో (ఇంటి నెం. ఇంకనూ కేటాయించలేదు) సగం పూర్తి అయిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: ఖాళీ ప్రదేశము, ఉత్తరం: 6'-06" వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశము. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: ఇతరుల ఖాళీ ప్రదేశము, పడమర: 21'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు & ఇతరుల ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఇతరుల ఖాళీ ప్రదేశము.

**2** **AP/WGL/WRNG/A000000636. 1. శ్రీ పొన్నం కృష్ణమూర్తి 2. శ్రీమతి పొన్నం రంగ,** ఇ.నెం. 1-278, రాజపల్లె, నర్సంపేట్, వరంగల్, రూరల్, నర్సంపేట్, తెలంగాణ, ఇండియా-506331 / **భౌతికముగా స్వాధీనతా తేది: 22.02.2025**

**డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 30.04.2024 రూ. 10,00,426/-**

**తేది: 23.02.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం రూ. 11,49,459/-**

సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ-506132, వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం, రాజాపల్లె గ్రామంలోని డోర్ నెం. 1-278 ఆవరణములో మొత్తం 247.30 చ.గ.లు లేదా 206.77 చ.మీ.ల విస్తీర్ణములో 650 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తి. ఎస్ఆర్ఓ నర్సంపేట పరిధిలో కలదు. ఆధార్ నెం. 492698200024. ఆస్తి సరిహద్దులు: తూర్పు: ముత్యం రవి & నూనే కొమురయ్య, పడమర: గెల్లి మణెమ్మ గృహము & ఖాళీ ప్రదేశము, ఉత్తరం: జీపి రోడ్డు, దక్షిణం: పొన్నం లక్ష్మీ గృహము & ఖాళీ ప్రదేశము.

కావున ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

సం/- అధీకృత అధికారి
తేది: 05.05.2025, ప్రదేశము : కరీంనగర్ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**- 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు**

**నేరేడుచర్ల మే4 (నినాదం న్యూస్) :** తల్లీ, తండ్రీ, గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బిక్షమయ్య,కరీం,ఉమాశంకర్,చిన్నయ్య, చంద్రశేఖర్,వెంకట్ నారాయణ నాయక్, సువర్ణ,కాటయ్య,వెంకట మహేష్, శ్రీనివాస్, శ్రీను,శంకర్ నాయక్,ఎండి హసీన్,విజయ్ కుమార్,చైతన్య,లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భావ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని,జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో, ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య,వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని,ఆనందోత్సాహాలతో గడిపారు.కార్యక్రమములో అధ్యాపకులతో పాటు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి



**అల్వాల్, మే 4 (నినాదం న్యూస్) :** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లోని పలు కాలనీల ప్రజా సమస్యలను కాలనీల అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కృషి చేస్తానని తెలిపిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని ఎన్ఎండిసి కాలనీలో బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని సిసి రోడ్లు వేయించాలని డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధించాలని, తాళ్లబస్తీలో బోర్ వెల్స్ రిపేర్ చేయించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఆధునికరించాలని.ప్రొఫెసర్ జయశంకర్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, లోతట్టు ప్రదేశాల్లో వర్షపు నీరు రాకుండా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రశాంత్ నగర్ కాలనీలో బీటి రోడ్లు వేయించాలని చింతల్ బస్తీలో బోర్వెల్ రిపేరు త్రాగునీరు సమస్య పరిష్కరించాలని సత్తిరెడ్డి నగర్ కాలనీలో బాక్స్ ట్రైన్ నిర్మాణం బోర్వెల్ రిపేర్, బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని మూడు బోర్వెల్ పంపులను రిపేర్ చేయించాలని డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని రోడ్లు వేయించాలని. దుర్గా నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని నూతన పైపులైన్లు వేయించాలని మాన్ హోల్స్ రిపేర్ చేయించాలని, వసంతపురి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఓపెన్ బాక్స్ బ్రెయిన్ పై స్లాబ్ వేయించాలని .బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం వారు దుర్గా నగర్ దొడ్ల బస్తీలో ఉన్న కమ్యూనిటీ హాల్ను పునరుద్ధరించాలని సిఫిల్ కాలనీలో నూతన కార్యవర్గానికి అభివృద్ధి పనులకు సహకారం అందించాలని పలు సమస్యలు కాలనీవాసులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏకే మురుగేష్, జేపీసీ వెంకన్న, శ్రీనివాస్, బాబు, లక్ష్మి, రంగమ్మ ,పలు కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- కాలనీని మరింత అభివృద్ధి చేసుకోవాలి ఎమ్మెల్యే, ఎంపీ



**కుత్బుల్లాపూర్** నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ షిర్డీ హిల్స్ లో సుమారు 1.10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సాయి చిల్డ్రన్స్ పార్క్, బాలాజీ పార్క్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో కేవలం ప్రజా ప్రతినిధులది మాత్రమే పాత్ర కాదని, కాలనీ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యమై పనిచేసినప్పుడే ఆ ప్రాంతం, ఆ కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, షిర్డీ హిల్స్ ప్రెసిడెంట్ పి.రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య బాబు, కోశాధికారి జి.బాలకిషన్, జాయింట్ సెక్రటరీ వేణుగోపాల చారి, బ్రహ్మ చారి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి సహకారంతో కాలనీల అభివృద్ధి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**జిన్నారం/ పటాన్ చెరు మే 04 (నినాదం న్యూస్) :** సమిష్టి సహకారంతో కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో 55 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన పార్కును ఆయన ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు ఎమ్మెల్యే జిఎంఆర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మల్లికార్జున్ నగర్ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న పార్కు స్థల వివాదాన్ని పరిష్కరించి.. జిహెచ్ఎంసి నిధులతో పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం భవనం లో డైనింగ్ హాల్ ఏర్పాటుకు అతి త్వరలో నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రఘురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఠల్, బల్దియ అధికారులు సురేష్, నరేందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కులస్తుల సంక్షేమానికి కృషి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**జిన్నారం /పటాన్ చెరు మే 04 (నినాదం న్యూస్) :** ప్రస్తుత సమాజంలో కుల సంఘాల పాత్ర గణనీయంగా పెరిగిందని.. నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల అభివృద్ధికి పక్షపాతం లేకుండా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన.. పటాన్ చెరు పట్టణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణంలో మెజార్టీ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు సొంత నిధులను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులను వారికి అండగా నిలుస్తామని తెలిపారు. కులం అంటేనే బలమని.. వారి వారి కులాలలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆడపిల్ల పెళ్లిళ్లకు.. మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి కులంలోనూ వర్గాలు సహజమని.. అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.






# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ దంపతులు

**హైదరాబాద్ మే 4 (నినాదం న్యూస్):** శ్రీ ఉమా మహేశ్వర సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, మెట్టుగూడ, సికింద్రాబాద్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటి యుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథు లుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి ప్రణా ప్రతిష్ట, శ్రీ ఆంజనేయ స్వామి, నవగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, డిప్యూటీ మేయర్ శతాబ్ది ఉత్సవాలకు హాజరైనందుకు ఆనం దం వ్యక్తం చేస్తూ, దేవాలయం అభివృద్ధికి సహకారం అందించేందుకు తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.

# సమ్మెకు సై అంటున్న ఆర్టీసీ కార్మికులు

**- సమ్మె వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన కార్మికులు**



**కుత్బుల్లాపూర్, మే 4 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు వారి న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని ఆర్టీసీలోని పలు సంఘాల నేతలు సమన్వయంతో ప్రభుత్వానికి విన్నవించారు. వినతి పత్రాలతో సమస్య పరిష్కారం కాకపోవడంతో సమ్మె నోటీసులను ఆర్టీసీ యాజమాన్యానికి అందజేశారు. కార్మికులు న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోకపోవడంతో యాజమాన్య నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ మే ఏడవ తారీఖు నుండి ఆర్టీసీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు దాటుతున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారడంతో తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు పేర్కొన్నారు. అందులో భాగంగా ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులు మే ఏడో తారీఖు నుండి ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె సన్నాహకంలో భాగంగా వాల్ పోస్టర్ను విడుదల చేశారు. మే 7 తారీఖు నుండి చేపట్టారున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయుటకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేసినారు.

## ఇంటి నుండి బయటికి వెళ్లిన యువకుడి అదృశ్యం

**జవహర్ నగర్ మే 4 (నినాదం న్యూస్):** ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి బజరంగ్ కాలనీలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం తాడిశెట్టి రంగారావు బజరంగ్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి నివసి నివసిస్తున్నారు. కుమారుడు కార్తీక్ సాయి (20) ఈనెల3 న ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఈసీ నగర్ కాలనీ సమస్యలపై కార్పొరేటర్‌కి వినతి పత్రం



**నాచారం, మే 4(నినాదం న్యూస్ ) :** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కాలనీ ఈసీఐఎల్ ఈసీ నగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు బూడిద శ్రవణ్ కూమార్ గౌడ్ కార్యదర్శి ఎం జగ్గా రాజు ఆధ్వర్యంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈసీ నగర్ కాలనీలోని రోడ్స్ మరియు భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ పై కప్పు మూతలు లేకుండా ఉన్నాయని తెలిపారు. కాలనీ లోని వృద్ధులు, చిన్నపిల్లలు నడుస్తూ వెళ్లేటప్పుడు అనుకోకుండా మ్యాన్ హోల్స్ లో పడే ప్రమాదం ఉందని, నడవడానికి ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. వెంటనే భూగర్భ డ్రైనేజ్ మ్యాన్ హోల్స్ పైకప్పులు మంజూరు చేయాలని మరియు మెయిన్ రోడ్ ప్లాట్ నెంబర్ 222 నుండీ ప్లాట్ నెంబర్ 304 వరకు ఓపెన్ నాలా ను పైకి లేపి దాని పై కప్పు వేయగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రానికి సానుకూలంగా స్పందించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు బొడిగ ప్రభు గౌడ్, గోపాల్ యాదవ్, ప్రకాష్ రెడ్డి ,రాఘవేందర్ గౌడ్, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషితో ప్రధాన న్యాయమూర్తి అయిన లీలా సేథ్

## మే 5...లీలా సేథ్ వర్ధంతి



**అఖండ భారతావనిలో సహస్రాబ్దుల కాల గమనంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు గురవుతూ వచ్చింది. భర్తను ఎన్నుకొనే హక్కుని మహిళలు కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపు తున్నాయి. పతంజలి, కాత్యాయనుడు వంటి వారి రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనే వారని తెలుస్తోంది. క్రమానుగతంగా, మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి దిగజారింది. కొన్ని వర్గాలలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాల నిషేధం వంటివి భారతదేశం.లోని కొన్ని వర్గాల సామాజిక జీవనంలో భాగమయ్యాయి.**

ఆధునిక భారతంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు పులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. సతీసహగమనం, జౌహర్, దేవదాసివంటి ఆచారాలు సంఘ సంస్కర్తల కృషి వల్ల నిషేధించ బడ్డాయి.

భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వద్దేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైన మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు. స్వాతంత్ర్య పోరాటం నుండి అనేక సామాజిక సంస్కర్తలతో , సమాన హక్కులు, మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఇక ఆధునిక భారత దేశంలో, స్త్రీలు ముందడుగు వేసి ఉన్నత పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం మహిళలు ముఖ్య పదవులను అలంకరించారు.దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానిగా, గవర్నరుగా సీఎం లుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, న్యాయ మూర్తులుగా, వివిధ పదవులలో మహిళలు రాణించే అవకాశం వచ్చింది. వస్తున్నది. అలాంటి ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సమర్థతతో పైకి వచ్చిన మహిళ లీలా సేథ్.....

లీలా సేథ్ (20 అక్టోబరు 1930 – 5 మే 2017) ఢిల్లీ హైకోర్టు కు మొదటి మహిళా న్యాయమూర్తి. 1991 ఆగస్టు 5న రాష్ట్ర హైకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా భాధ్యతలు చేపట్టారు.

లీలా సేథ్ లక్నోలో 1930లో జన్మించారు. అస్సాం రైల్ లింక్ ప్రాజెక్టులో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆమె వివాహం ప్రేమ్‌నాథ్ సేథ్తో జరిగిన క్రమంలో భర్తతో లండన్ వెళ్ళారు. 1958లో లండన్ బార్ పరీక్షల్లో టాప్‌గా నిలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఆ పరీక్షకు కొన్ని రోజుల ముందే మగబిడ్డకు జన్మనిచ్చారు. దాంతో బిడ్డను ఎత్తుకుని ఉన్న లీలా సేథ్ ఫోటోను 'మదర్–ఇన్–లా' అనే క్యాప్షన్‌తో లండన్ పత్రిక ప్రచురించడం జరిగింది. అదే ఏడాది ఐఎఎస్ అధికారిగా ఎంపికయ్యారు. కాని ఆమెకు న్యాయవాది వృత్తిపట్ల అభిమానంతో ఆ వృత్తిని చేపట్టారు. 1959వ సంవత్సరంలో కొల్‌కతా హైకోర్టులో న్యాయవాదిగా, తర్వాత సుప్రీంకోర్టులో పేరు నమోదు చేసుకున్నారు. పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా తొలుత ప్రాక్టీస్ చేసి, పదేళ్లు ఉన్నారు. తర్వాత. కోల్ కతా లో కొంత కాలం ఉన్నాక ఢిల్లీ వెళ్లి అక్కడ ఐదేళ్లు ముఖ్యమైన పలు విభాగాల్లో పనిచేశారు. తరువాత ఢిల్లీ హైకోర్టుకు 1978లో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టుల్లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా గుర్తింపు దక్కించు కున్నారు. ఆగస్టు 5, 1991న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత పదవీ విరమణ చేశారు. తరువాత కూడా 'లా కమిషన్ ఆఫ్ ఇండియా'లో 2000 సంవత్సరం వరకూ పనిచేశారు. అప్పుడే హిందూ వారసత్వ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూతుళ్లకు కూడా సమానహక్కు ఉంటుందని తీసుకొచ్చిన సవరణలో ఆమె పాత్ర గణనీయ మైనది. డిసెంబర్ 2012లో జరిగిన నిర్భయ ఘటన తరువాత నాటి కేంద్ర యుపిఎ ప్రభుత్వం జస్టిస్ జె ఎస్ వర్మతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో లీలాసేథ్ కూడా సభ్యురాలు. కమిటీ ఏర్పడిన నెలరోజులకే అంటే జనవరి 23, 2013న ఈ కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది.

అనారోగ్యంతో బాధపడుతూ లీలా సేథ్ 5, 2017 న తన 86వ యేట నోయిడాలోని తన నివాసంలో మరణించారు.

–రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఆంధ్రప్రదేశ్ తొలి ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు

## కోకా సుబ్బారావు వర్ధంతి



రాజ్యాంగ సంక్రమిత ప్రాథమిక హక్కులను, సవరించేందుకు చట్టసభలకు వీలులేదని, అలాగే చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారం లేదని చారిత్రాత్మక తీర్పులు వెలువరించిన న్యాయమూర్తి కోకా సుబ్బారావు.కోకా సుబ్బారావు (జూలై 15, 1902 – మే 6, 1976) ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి, తొమ్మిదవ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి.

రాజమండ్రిలో 1902 జూలై 15న కోకా సుబ్బారావు విద్యావంతులైన వెలమ కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి సుబ్రమణ్యేశ్వర నాయుడు కూడా రాజమండ్రిలో ప్రముఖ న్యాయవాదిగా పేరెన్నిక గన్నారు. తండ్రి చిన్నతనంలోనే మరణించారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పొందిన తరువాత, మద్రాసు లా కాలేజీలో న్యాయశాస్త్రం చదివారు. అక్కడ మంచి క్రీడాకారునిగా రాణించారు.

టంగుటూరి ప్రకాశం పంతులుకు జూనియరుగా ఉన్న తన మామయ్య పి. వెంకట రమణారావు నాయుడు వద్ద సుబ్బారావు జూనియర్ గా వృత్తి ప్రారంభించారు. .

వెంకట రమణారావు మద్రాసు ఉన్నత న్యాయస్థానంకు జడ్జిగా పదవోన్నతి పొందిన తర్వాత, సుబ్బారావు తన బావమరిది పి.వి.రాజమన్నార్ తో కలిసి ప్రాక్టీసు కొనసాగించారు. రాజమన్నార్ ఆ తరు వాతి కాలంలో అడ్వకేట్ జనరల్, తర్వాత మద్రాసు ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. వీరిరువురు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రధాన కేసులన్నీ చేపట్టారు. 1948లో సుబ్బారావు బెంచికీ నియమించ బడ్డారు.

1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో, సుబ్బారావు విశ్వ విద్యాలయపు తొలి సంచాలకులుగా నియమించ బడ్డారు. విశ్వ విద్యాలయల చట్టాన్ని సవరించి రాష్ట్ర గవర్నరుకు విశ్వవిద్యాలయాల సంచాలక పదవిని పునరుద్ధరించే వరకు సుబ్బారావు ఆ పదవిలో కొనసాగారు.

మద్రాసు హైకోర్టులో జడ్జిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత 1958 జనవరి 31న ఆయన సుప్రీంకోర్టు జడ్జిగా నియమించ బడ్డారు. 1966 జూన్ 30న కోకా సుబ్బారావు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితుడయ్యారు. ఆయన వ్రాసిన తీర్పులలో ప్రసిద్ధ గోలక్‌నాథ్ – పంజాబ్ రాష్ట్రం కేసు అత్యంత ప్రముఖమైనది. ఈ కేసులో భారత రాజ్యాంగం ఆపాదించిన ప్రాథమిక హక్కులను చట్టసభలు సవరించేందుకు వీలులేదని తీర్పునిచ్చారు. చట్ట సభలకు (పార్లమెంట్ కి) కూడా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన చేసే అధికారంలేదని చారిత్రాత్మిక తీర్పులో పేర్కొన్నారు. ప్రధాన న్యాయవాది సుబ్బారావు, జస్టిస్ షా, సిక్రి, షిలత్, వైదియలింగంతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని ప్రకటించింది. అలా పౌరుల ప్రాథమిక హక్కుల భంగంకు సంబంధించిన కేసుల విషయం వచ్చినపుడల్లా కోకా సుబ్బారావు పేరు గుర్తుకు రాక మానదు.

సుబ్బారావు భారత నాలుగవ రాష్ట్రపతి ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీల యొక్క ఏకగ్రీవ అభ్యర్థిగా పోటీ చేయటానికి వీలుగా 1967 ఏప్రిల్ 11న న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. అయితే ఆ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థి అయిన జాకీర్ హుస్సేన్ చేతిలో ఓటమి చవి చూశారు.

సుబ్బారావు మే 6, 1976న బెంగుళూరులో మరణించారు.బెంగుళూరు విశ్వవిద్యాలయం ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. సుమారు 55 ఏళ్ల తర్వాత మరో తెలుగు వ్యక్తి జస్టిస్ ఎన్వి రమణ కు ఈ అరుదైన అవకాశం లభించడం విశేషం.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజాజీ, సీనియర్ జడ్జి అయిన గోవింద మీనన్ ను 1954లో గుంటూరులో ఏర్పాటు కానున్న ఆంధ్ర రాష్ట్ర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పంపాలను కున్నారు, అయితే ప్రకాశం పంతులు... హైకోర్టు ఏర్పాటును పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిగా సుబ్బారావే కావాలని పట్టుబట్టిన కారణంగా గుంటూరులో హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత సుబ్బారావు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు సుబ్బారావు హైదరాబాదు లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# మాతాశిశువులకు అమ్మలు - మంత్రసానులు

## (05 మే "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం" సందర్భంగా)

**గర్భిణి స్థాయి నుంచి శిశు జననం వరకు అనంతర మాతాశిశు సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో మంత్రసానుల పాత్ర అనన్య సామాన్యం. నవజాత శిశువు, బిడ్డకు జన్మనిచ్చిన తల్లి ఆరోగ్య సంరక్షణ మాత్రమే తన ఏకైక లక్ష్యం అని నమ్ముతూ, తల్లి బిడ్డకు ఆరోగ్య గొడుగులు పట్టడం ఆమెకు మాత్రమే సాధ్యం. గర్భం దాల్చిన నాటి నుంచి ప్రసవ వేదన/సునాయాస ప్రసవం/ ప్రసవానంతర మాతాశిశు సురక్ష తన భుజాన వేసుకొని రేపటి ఆరోగ్యకర సమాజానికి నేడు తన నైపుణ్యాలతో పునాదులు వేస్తున్నది మంత్రసాని లేదా మిడ్‌వైఫ్. మిడ్‌వైఫరీ కోర్సును పూర్తి చేసుకొని, అర్హతను సాధించి, తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రసానుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, పౌర సమాజం పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడం పౌరులుగా మన కనీస బాధ్యత అని అవగాహన పరచడానికి ప్రతి ఏట 5 మే రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది మిడ్‌వైఫ్"ను పాటించనట ఆనవాయితీగా మారింది.**



**అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం–2025 ఇతివృత్తం:**

ప్రకృతి విపత్తులు, సంక్షోభాలు, యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు పెరుగుతున్న వేళ మహిళలు, శిశువులు, పిల్లల ఆరోగ్య భద్రత గాల్లో దీపం అవుతున్నది. లింగ అసమానతలు, లైంగిక వేధింపులు, లింగ ఆధార హింసలు పెరుగుతున్న వేళ వారి శ్రేయస్సు/ మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నది. ఈ సంధి కాలంలో మాతాశిశు ఆరోగ్య సురక్ష తన కర్తవ్యం అంటూ సేవలు అందిస్తున్న మంత్రసానుల ప్రాధాన్యాన్ని వ్యక్తం చేసే విధంగా 2025 అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవ ఇతివృత్తంగా "మంత్రసానులు : ప్రతి సంక్షోభంలోనూ అత్యంత కీలకం (మిడ్‌వైఫ్స్ : క్రిటికల్ ఎట్ ఎవ్రీ క్రయసిస్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. మంత్రసానులు దాదాపు 90% వరకు లౌంగిక, పునరుత్పత్తి, మాతృ సంబంధ, నవజాత శిశువు, కౌమార ఆరోగ్య సేవలను నిస్వార్థంగా అందిస్తున్నది.

అందుబాటులో ఉన్న కనీస వసతులతో సురక్షిత శిశు జననం, జనన పూర్వ సంరక్షణ, ప్రసవానంతర సేవలు, గర్భ నిరోధక, అబార్షన్ కేర్, మాతా సురక్ష లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు. వీటితో పాటు రొమ్ముపాలు పట్టించడం, నవజాత శిశువుకు అనుక్షణ భద్రత, తల్లులకు చక్కటి పోషకాహారాన్ని అందించడం, పౌర సమాజాన్ని మాతాశిశు సురక్ష పట్ల అవగాహన కల్పించడం, గర్భిణి స్త్రీల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రచారం చేయడం, పిల్లల/శిశువుల పోషణలో మెలకువలు వివరించడం లాంటి అమూల్య సేవలను అందిస్తున్నారు మంత్రసానులు. విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను ప్రదర్శిస్తున్న మిడ్‌వైఫ్స్ సేవలు అనితరసాధ్యం, అభినందనీయం. మన సమీప మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మంత్రసానులను కలిగి అభినందనలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## ఉగ్రవాదాన్ని ఊదెయ్యాలి

భూతల స్వర్గం ఇప్పుడు దుఃఖ నదిని
దాటుతుంది
పరుచుకున్న పచ్చని తివాచీలు ఇప్పుడు
తనువంత తూట్లుపడి తల్లడిల్లిపోతుంది
పుడమి పై పులకరించే ప్రకృతి ఒడి
ఇప్పుడు రక్తపు ధారలతో తడుస్తుంది
మస్తిష్కంలో మతం వేర్లను దించుకొని
మదినిండా విద్వేషపు గంధాన్ని పూసుకొని
మనిషి తత్వాన్ని మూటకట్టి అట్కు మీద పెట్టి
అమాయకులపై మరణ శాసనాలను లిఖిస్తున్నారు
తెల్లని మంచుకొండలపై ఎర్రటి సింధూరాన్ని
అద్దుతున్నారు .
ఏ మతం చెప్పింది నవ వధువు నుదిటి బొట్టును చెరిపి
రక్తపు ముద్దగా మార్చమని
ఏ గ్రంథం నేర్పింది గన్ను పట్టి ట్రిగ్గర్ నొక్కి
పరమత జనులకు పాడెకర్రలు పేర్చమని
ఏ షరియత్ , ఏ శ్లోకం బోధించింది
సాటి మనుషులకు సావు కీర్తనలు పాడమని
ఏ మసీదు ఏ మందిరాలు సెలవిచ్చాయి
ఊపిర్లులూదేసి శవాల దిబ్బగా మార్చమని
నింగికిలేదు నేలకులేదు పారుతున్న సెల ఏరుకు లేదు
వెల్గుతున్న భానుడికి లేదు
కాలుతున్న కట్టెకు నీడనిస్తున్న చెట్టుకు
లేదు ఏ మతం ?
మరీ! మనిషికెందుకు ఈమరుగుజ్జు తనం ?
పుర్రెల్లో పాతుకున్న మతం మత్తును ఫినాయిల్ తో
కడుక్కోవాలి
మూసుకుపోయిన మానవత్వపు తలుపులను బార్లా
తెరుచుకోవాలి
ఇరుకు మనసులను విశాలం చేసుకొని
ఉగ్రవాదాన్ని ఊదెయ్యాలి
రాజకీయ రచ్చబండకు ఫుల్ స్టాఫ్ పెట్టాలి

– తాటిపాముల రమేశ్ (తార )
వరంగల్ , 7981566031

# విజయనగర సామ్రాజ్య స్థాపకుడు విద్యారణ్యుడు"

"సదాశివ సమారంభం శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం వందే గురు పరంపరాం"...
"అవిద్యారణ్య కాంతారే భ్రమతం ప్రాణినాం సదా, విద్యా
మార్గోపదేష్టారం విద్యారణ్య గురుం శ్రయే"...
"విద్యా విద్యావివేకీన పారం, సంసార వారిధే: ప్రాపయత్య
నిశం భక్తాన్ తం విద్యారణ్యమాశ్రయే...

ఆదిశంకరుని అనంతరం అంతటి వారిగా పేరెన్నికగన్నారు విద్యారణ్యస్వామి. విఖ్యాత పురుషుడు, మహాయోగి, మహా మతి, కవి, తాత్వికుడు, ద్రష్ట, వేదత్రయ భాష్య కర్త, బ్రహ్మ విద్య పారంగతుడు, శ్రౌత స్మార్త క్రియా పరుడు, వేదాంత శాస్త్ర ఆది రచయిత, శతాధిక గ్రంథకర్త, విశేషించి విజయ ɔనగర మహా హిందూ సామ్రాజ్య నిర్మాత, రాజ్య స్థాప కుడు, మహామంత్రి, హిందూ మతోద్ధారకుడు, విరూపాక్ష పీఠ స్థాపకుడు, శృంగగిరి పీఠాధిపతిగా పలు విధ ప్రత్యే కతలు లతో , జగత్ ప్రసిద్ధి పొందారు విద్యారణ్యస్వామి.

1267 లో వైశాఖ శుక్ల సప్తమి నాడు జన్మించి, 1331 లో సన్యాసం స్వీకరించి, శృంగేరి పీఠాధిపత్యం వహించారు. 1386 లో శుద్ధ త్రయోదశి నాడు సిద్ధి పొందారు విద్యారణ్యులు. విద్యారణ్య స్థాపిత పుష్పగిరి తదితర స్థలాలలో, జ్యేష్ఠ శుక్ల త్రయోదశీ నాడు, ఆరాధనోత్సవాలు సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తారు.

ఉత్తర హిందూ దేశమంతా మహమ్మదీయుల వశమై, అన్య మతస్తుల ఆధిపత్యం అధికమైన పరిస్థితులలో, శంకరుని తర్వాత అంతటి వాడైన, ప్రాధాన్యత కలిగిన విద్యారణ్యుడు విద్యానగరం (విజయనగర) సామ్రాజ్య నిర్మాత సామ్రాజ్య రక్షకులు అయినారు. భరత జాతిని జాగృతపరిచే చేం దుకు అహరహం శ్రమించి, విశేష కృషి సల్పి లక్ష్యసాధ నలో సిద్ధి పొందారు. ముస్లిం మతం బలవంతంగా పుచ్చుకొని ఇష్టపడని స్థితిలో, తిరిగి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి, కల్పవృక్షమై నిలిచారాయన.

1331లో ప్రజోత్పత్తి సంవత్సర కార్తీక శుద్ధ సప్తమి నాడు శృంగేరి పీఠాధిపత్యం వహించారు.

తమకు ముందున్న శృంగేరి పీఠాధిపతులు, విద్యా తీర్థుల అనుమతితో శృంగేరి పీఠానికి అనుబంధంగా విరూపాక్ష, పుష్పగిరి, శివగంగ, ఆమని సంకేశ్వర్, కొల్లాపురంలలో స్థాపనలు గావించి, తద్వారా హిందూమత దీక్షలు ఇప్పిం చి, అన్య మతాల బాధితులకు ఆశ్రయ దాత అయినారు. "పరాశర మాధవీయం" అనే స్మృతి గంధంలో తమ గూర్చి చెప్పుకున్నారు. శ్రీమతి మాయణనిల తనయుడై, సాయన, సోమ నాథుడు ఇరువురు సోదరులు, సింగల సోదరిని కలిగి, కృష్ణ యజుర్వేది, బోధాయన సూత్రుడు, భారద్వాజ సగోత్రుడు, మాధవ జన్మనామం కలిగి, సన్యాసి నుంచి "విద్యారణ్య" నామధేయులైన స్వామి, బాల్యమున విద్యాభ్యాసం నాటికి దక్షిణ భారతంలో ఆర్ష పరిస్థితి శోచనీయమై, వేదశాస్త్రాలు అడుగంటి, శ్రౌతస్మార్త విద్యలు భ్రష్ట మై, ఉపనిషన్మతం పెడత్రోవలో పడి, మతం పలు శాఖలుగా చీలిన పరిస్థితులలో, విద్యారణ్యుడు అవతరించి వేద మతాన్ని ఉద్ధరించారు. మత త్రయాచార్యులు, వేదాంత శాస్త్రాలను మాత్రమే విస్తరింప చేయగా, వేదార్థ



విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకులు శ్రీ విద్యారణ్య స్వామి

విశదీకరణ కానరాని స్థితిలో, గాయత్రీ మంత్రోపాసకుడై, భువనేశ్వరి మాత ప్రత్యక్ష ప్రసన్నతో, హరిహర బుక్కరాయలచే రాజ్యస్థాపన గావించి, 1350–13 ఏళ్ల మధ్య కొంత కాలము మంత్రిగా ఉండి, 1400 గ్రంథాలు రచించి 1380లో శృంగేరి పీఠాధిపతులై లౌకిక, వైదికాం శములలో,అసమాన ప్రతిభులై, మత, రాజ్యోద్ధరణ గావించినట్లు, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. సర్వజ్ఞ విష్ణు అనే గురువు వద్ద లేదా వేదాంత శాస్త్రాలు ఆయన అభ్యసించినట్లు సర్వదర్శనం సంగ్రహం లో ఉంది. బ్రహ్మచ ర్యాశ్రమం నుండి మాధవుడు సన్యసిం చినట్లు చెబుతారు కానీ చాళుక్య చక్రవర్తి మంత్రి అయిన వీతి హోత్రుని కుమార్తె వీతి హోత్రి అను కన్యను తల్లిదండ్రుల ఆజ్ఞానుసారం పెండ్లి చేసుకుని కొంతకాలం సంసారం సాగరమున ఉన్ననూ, బ్రహ్మచర్య నిష్ఠా గరిష్ఠు డు అగుటచే యవ్వన వంతులుగా ప్రకాశించి నట్లు పురా ణపండ రామ్మూర్తి పేర్కొన్నారు. అన్యమతస్తుల ఆగడాలు కలత పెట్టగా, మాధవుడు తుంగభద్ర తీరాన భువనేశ్వరి అమ్మవారిని గురించి గాయత్రి మంత్రంతో తీవ్ర తపస్సు ప్రారంభించగా అమ్మవారు ప్రత్యక్షమైన వేళ... ఆయన ఐశ్వర్యం కావాలని కోరుకోగా, అందుకు ఆయనకు అర్హత లేదని, అమ్మ వారు చెప్పిన ప్రకారం సన్యసించి శృంగేరి పీఠాధిపత్యాన్ని వహించగా, అప్పుడు, ఆ జగజ్జనని మూడు గడియల సేపు సువర్ణ వృష్టి కురిపించినట్లు కథనాలు. భువనేశ్వరి మాత అనుగ్రహించిన అపార సంపత్తిని విరూపాక్ష పీఠం నెలకొల్పడానికి, విద్యా నగరాన్ని పెంపొందించడానికి, విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరింపచేయడానికి ఉపయోగించారు.

"ధర్మపురి తో విద్యారణ్యుల అనుబంధం"

విజయనగర సామ్రాజ్య రాజధాని విజయనగరాన్ని నిర్మించిన, శృంగేరి పీఠం అధిష్ఠించిన పవిత్రాత్ములకు, ధర్మపురి క్షేత్రంతో విడదీయాలని సంబంధం, అనుబంధం ఉన్నాయి. ప్రాచీన ఆర్ష విద్యా, సంస్కృతులకు కేంద్ర సా ్ధనం అయి, వేద విద్యకు కాణాచియై, చరిత్రకందని అంత పూర్వకాలికంగా, ఉజ్వల సాంస్కృతిక వైదిక పౌరాణిక పుణ్యస్థలమై, పవిత్ర గోదావరి తీర క్షేత్రమైన ధర్మపురితో, ఆయనకు అత్యంత సాన్నిహిత్యం ఉంది. ఈ నేపథ్యంలోనే శాలివాహన శకం 1258 (క్రీస్తుశకం 1336) ధాత్రు నామ సంవత్సర వైశాఖ శుక్లపక్ష సప్తమి పుష్యమి నక్షత్ర సింహ లగ్నం సుముహూర్తాన, "విజయ నగర సామ్రాజ్య స్థాపన" సమయాన ధర్మపురికి చెందిన, చతుర్వేద పండితులను, ఆహ్వానించినట్లు చెప్పబడు తున్నది. పింగళి సూరన "కళా పూర్ణోదయం"లో చతుర్వే దాలు, బ్రాహ్మణ కుమారులుగా, ధర్మపురిలో జన్మించినట్లు గాధ నిర్మించారు. చతుర్వేదాలు ప్రభవించడానికి, యోగ్యమైన క్షేత్రంగా ధర్మపురి సూరన భావించాడు. అంతేగాక ధర్మపురికి, విజయనగర రాజ్యానికి, దగ్గర సంబంధం ఉన్నట్లు, చారిత్రక పరిశోధకులు, బహు గ్రంథ కర్త, డాక్టర్ సంగనభట్ల నరసయ్య ఈ విషయంలో విశేష కృషి సలిపారు. ధర్మపురి లోని యోగ నరసింహుడు విజయనగరంలోనూ ఆరాధ నీయుడైనాడు. ధర్మపురి లోని 60 స్తంభాల గుడిని పోలిన వంద స్తంభాల విఠలాలయం హంపిలో ఉంది. హంపీలోని తుంగభద్ర నదిలో కోదండ రామాలయానికి ఎదురుగా ఉన్న చక్రతీర్థం, గోదావరిలోని చక్రతీర్థం పోలి ఉంది. ధర్మపురి లాంటి కళ్యాణ డోలోత్సవ మంటపాలు, విఠలేశ్వర మందిరం అందులోనూ ఉన్నా యి. కృష్ణ దేవరాయల సోదరుడు వీర నరసింహ రాయలు ఉదయమే, నూటొక్క దివ్య క్షేత్రాలు ప్రసాదం తీసుకొనిదే, రాయ సింహాసనం అధిరోహించే వారు కాదట. అలా నూటొక్క దివ్య తిరుపతిలలో ఒకటిగా, నవనారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా ధర్మపురి ప్రసిద్ధమైనది. ధర్మపురి క్షేత్రంలో వీధి వీధికి శివలింగం, నంది, పార్వతి, గణపతి, ఆంజనేయులుతో కూడిన "శివ పంచాయత నాలు" అనబడే గ్రామ రక్షక దేవతల గద్దెలు ఉన్నాయి. ఇలాంటివే శృంగేరి లోనూ ఉన్న నేపథ్యంలో, ధర్మపురి ప్రాంత ప్రభావితుడైన విద్యారణ్యుల ద్వారానే ఈ సాంప్ర దాయం ప్రబలినట్లు చెబుతారు. దక్షిణామ్నాయ శృంగేరి పీఠం 12వ అధిపతి అయిన విద్యారణ్యులు, ధర్మపురి లో నివసించి, వేదాధ్యయనం చేసినట్లు, విజయనగర రాజ్య స్థాపకుడు హక్క, బుక్క సోదరులలో జ్యేష్ఠుని పట్టాభిష క్తుడిని చేసి "హరిహర రాయలు" అని నామమిడినట్లు, ఇది హరి హర క్షేత్ర మైన ధర్మపురి ప్రభావ ఫలితమేనని, హరిహర అభేదమైన నరసింహునికి, శివునికి సమాన పూజలు, అనాదిగా జరుగుతూ, బ్రహ్మ, శివ అంశలతో జన్మించిన ఆంజనేయుని, గణపతి విగ్రహాలు నరసింహ ఆలయంలో కలిగి, శివకేశవ అభేద తత్వాన్ని చాటుతూ, స్మార్త ఆగమ పూజ రీతులతో, శైవ వైష్ణవ ఆగమ విధా నాలతో, ఉభయ దేవతలు ఉపాస్యులుగా, ఆచరించే సత్సంప్రదాయం, విద్యారణ్యుల పై తీవ్ర ప్రభావం చూపి నట్లు, అది యావత్ భారతానికి ఆదర్శ ప్రాయమైనట్లు భావించ డానికి ఆధారాలు ఊతమిస్తున్నాయి.


జాతిని ఉత్తేజపరిచిన మహనీయులలో అగ్రశ్రేణికి చెందిన విద్యారణ్యులను ఏడాదికి ఒక నాడైనా ఆరాధించడం, మన విధాయక కృత్యం. వివిధ పీఠాలలో వలెనే ప్రతి చోట ఆయన స్మరణ, పూజ సాగ వలసి ఉంది.

–రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### మే 5 న ప్రపంచ చేతులపరిశుభ్రత దినం సందర్భంగా...

## చేతుల పరిశుభ్రతే

# వివిధ వ్యాధుల నుండి రక్ష



చేతుల పరి శుభ్రత ప్రతీ ఒక్కరికీ కీలకం.ప్రజలకు వచ్చే అనేక రోగాలకు చేతుల అపరిశుభ్రత కారణం.చేతుల పరిశుభ్రత అనేది ప్రతి రోజు చేసే ఒక సాధారణ ప్రక్రియ. కోవిడ్ సమయంలో చేతులు కడుక్కోవడం వలన వైరస్ వ్యాప్తి నివారించడంలో దాని ప్రాముఖ్యత ఉంటుందని ఎప్పుడూ ఊహించలేదు. హ్యాండ్ వాష్ అనేది మన ప్రాణాలు కాపాడుతుంది. పాఠశాలలు, ఆస్పత్రులు, ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పౌర సమాజ సంస్థలు దీనిని ఆమోదించాయి. అందువల్ల చేతుల శుభ్రతకుప్రాధాన్యత పెరిగింది. 2008 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా 120 మిలియన్ల పైగా పిల్లలు, 70కి పైగా దేశాల్లో సబ్బుతో చేతులు శుభ్రం చేసుకున్నారు. చేతుల పరిశుభ్రత ను మూడు లక్ష్యాలుగా విభజించవచ్చును. 1. సబ్బుతో చేతులు కడగడం, సంస్కృతిని సృష్టించడం 2. ప్రతి దేశంలో హ్యాండ్ వాషింగ్ స్థితిపై అవగాహన కల్పించడం.3. చేతులు కడగడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేయడం. వాషింగ్ డే ను ఒక సంవత్సరం ఒక థీమ్ తో ప్రారంభిస్తారు. 2025లో " క్లీన్ హ్యాండ్స్ తో లైఫ్ బెటర్"అని ప్రచారం చేశారు . ఈ పరిశుభ్రత ప్రచారం తల్లిదండ్రులు, సంరక్షకులు ఉన్న పెద్దలను లక్ష్యంగా చేసుకొని హ్యాండ్ వాష్ ప్రాముఖ్యతను తెలియజేశారు.ప్రస్తుతం ప్రపంచ జనాభా లో 40 శాతం మురికి చేతులు కొనుక్కోడానికి సదుపాయాలు లేవని తెలిసింది.మనలను రక్షించడానికి అత్యంత సమర్థవంతమైన మార్గాలలో చేతుల శుభ్రత ముఖ్యం. చేతుల పరిశుభ్రత వలన డయేరియా, అనారోగ్యకరమైన జలుబు, ఫ్లూ, శ్వాసకోశ సంబంధమైన వ్యాధులు రాకుండా నివారించవచ్చును. చేతులను సబ్బుతో కనీసం 40 సెకండ్ల నుండి 1.నిమిషం వరకు శుభ్రం చేసుకోవాలి.చేతులను 7 దశలుగా (7హ్యాండ్ వాష్ స్టెప్స్) గా శుభ్రం చేసుకోవాలి. మన చేతిలో ఒక సెంటీమీటర్ లో 1500 బ్యాక్టీరియాలు ఉంటాయని ఆరోగ్యశాఖ అంచనాల ద్వారా తెలిసింది.2015 సంవత్సరంలో 54 దేశాల్లో చేతులు కడుక్కోవడం పై జరిపిన అధ్యయనంలో సగటున 38.7 శాతం గృహాలు సబ్బుతో కడుక్కోవడం అభ్యసించాయి.

చేతులను సబ్బు మరియు నీటితో కనీసం 20 సెకన్ల పాటు కడగాలి. దగ్గు లేదా తుమ్మిన తర్వాత శుభ్రంగా కడుక్కోవాలి. ప్రజా రవాణా లో బహిరంగ ప్రదేశాలను సందర్శించిన సమయంలో కడుక్కోవాలి. వస్తువులను తాకిన తర్వాత, అనారోగ్యా నికి గురైన వ్యక్తులను చూసుకునే ముం దు తర్వాత కూడా శుభ్రం చేసుకోవాలి. భోజనం చేయడానికి ముందు, చేసిన తర్వాత సబ్బుతో కడుక్కోవాలి. టాయిలెట్స్ ఉపయోగించిన తర్వాత, చెత్తను నిర్వహించిన తర్వాత కూడా పరిశు భ్రతను పాటించాలి. జంతువులను, పెంపుడు జంతువులను తాకిన తర్వాత, కానీ చేతులు మురికిగా ఉన్న ప్రతి సందర్భంలో సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. అలాగే వంట చేయడానికి ముందు, ఆహారం ఇతరులకు వడ్డించే ముందు మరియు ప్రభుత్వ కార్యాలయంలో ఫైల్స్ తీసిన తర్వాత , పరిశోధనలు చేసిన తర్వాత సబ్బుతో కానీ హాండ్స్ శానిటైజర్ తో కానీ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్వో) లక్ష్యాల మేరకు 2025సంవత్సరాన్ని "లిఅందరికీ హ్యాండ్ హైజీన్‌లి థీమ్ తో ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ సంవత్సరం విరేచనాలతో బాధపడే వారి సంఖ్య ను తగ్గించడం, అనారోగ్య కారణంగా పిల్లల గైర్హాజరు తగ్గించడం, అతిసార అనారోగ్యాన్ని 50 శాతం తగ్గించడం, సాధారణ జనాభా లో జలుబు నుండి శ్వాసకోస ఆనా రోగ్యాలు 16 నుండి 20 శాతానికి తగ్గించడం. లక్ష్యంగా పనిచేయాలని ఆయా దేశాలకు డబ్ల్యూహెచ్వో పిలుపునిచ్చింది.ప్రస్తుత పరిస్థితులలో పరిశుభ్రమైన నీరు ,సబ్బుకు ప్రాధాన్యత ఇవ్వాలి. సబ్బుతో చేతులు కడుక్కోవడం, సరళమైనది, చవకైనది కాకుండా ముఖ్యంగా చిన్నపిల్లలు అనారోగ్యం గురికాకుండా కాపాడును. ఈ విషయంలో సమాజంలో ఆరోగ్య కార్యకర్తలు, ఏ. ఎన్. ఎమ్ లు ,వైద్యాధికారులు, సమాజ సభ్యులు అంటువ్యాధులు నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. వారి సూచన లు పాటిస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉన్నప్పుడే ఎటువంటి వ్యాధులు తమ దరిచేరవని గుర్తుంచుకోవాలి. ప్రజలు తమ ఆరోగ్యం పై తగు జాగ్రత్తలు పాటించినప్పుడే ఆరోగ్య సమాజం నిర్మాణం అవుతుందని చెప్పవచ్చును.

జీవితాలను సేవ్ చేయండి –మీ చేతులను శుభ్రపరచండి.చేతుల శుభ్రత మనకు రక్ష

–కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా..9848445134.
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

# పోలీసుల దర్యాప్తు మొదలు..

## •ఎవరూ తప్పించుకోలేరని అధికార పార్టీ ట్వీట్

**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** రాజధాని పున:నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అత్యంత గ్రాండ్‌గా పనులు పున:ప్రారంభమైన రెండో రోజే ఈ ఘటన జరగటం కలకలం రేపుతోంది. అయితే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన పనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. గత టీడీపీ హయాంలో 2018, డిసెంబరు 27న సీఎం చంద్రబాబు దీనికి శంకుస్థాపన చేశారు. అప్పటి ప్రజాప్రతినిధులతో పాటు అధికారుల పేర్లను ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకం బోర్డులో రాయించారు. కొందరు కావాలనే ఈ ధ్వంసానికి పాల్పడ్డారని తెలుస్తోంది. విషయం తెలిసిన వెంటనే కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే ఈ శిలాఫలాల ధ్వంసం ఘటనపై అధికార తెలుగు దేశం పార్టీ స్పందించింది. ఈ మేరకు పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో దీనిపై పోస్టు పెట్టింది. "రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడింది అని ప్రధాని చెప్పారు. గ్రహణం వీడింది కానీ, ఆ సైకో భూతం మాత్రం ఇంకా పట్టుకుని వేలాడుతూనే సైకో చేష్టలు చేస్తోంది. అమరావతి మళ్ళీ మొదలు కాబోతుందని 5 కోట్ల ప్రజలు సంతోషంలో ఉంటే, సైకోలు మాత్రం విధ్వంసాన్నే కొనసాగిస్తూ, అమరావతి శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. దీని వెనుక ఏ గ్రహణం ఉన్నా ఈ ప్రభుత్వం వదలదు" హెచ్చరిస్తూ పోస్టు పెట్టింది.





**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1. | 1. శ్రీమతి మునెప్పగరి మంజుల. (రుణగ్రహీత), 2. శ్రీ రాజేష్. ఎం (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: నం. రాకెట్ల గ్రామం, సర్వే నం. 262/ఎ5, అసెస్‌మెంట్ నం. 09, డోర్ నం. 4-146, రాకెట్ల గ్రామం, కనేకల్ తాలూకా, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 515822. రుణ నం. KA/BLY/URVK/B000000002 & రుణ దరఖాస్తు నం. KA/BLY/URVK/B000000002 ప్రకారం రూ.5,87,951/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై ఒకటి మాత్రమే) | 06.08.2024 | 28.10.2024 & రూ.5,87,951/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఏడువేల తొమ్మిది వందల యాభై ఒకటి మాత్రమే) |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కి సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:- అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కనేకల్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లాలోని అనంతపురం జిల్లా, కనేకల్ తాలూకా, రెకెట్ల పంచాయతీ పరిధిలో రెకెట్ల గ్రామంలో ఉన్న డోర్ నెం. 4-146, సర్వే నెం. 262-ఎ5, అస్సెస్‌మెంట్ నెం. 9 గల ఆర్.ఎస్. భూమిలో ఏర్పడిన ఓపెన్ సైట్ యావదాస్తి. దిగువ కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు: వడ్డే అంజనమ్మ ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: యెరుకల రాములమ్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు. కొలతలు:- తూర్పు నుండి పడమర 29.8 అడుగులు లేదా 9.03 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 35 అడుగులు లేదా 10.61 మీటర్లు, తూర్పు నుండి పడమర 19.5 అడుగులు లేదా 5.91 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 19.9 అడుగులు లేదా 3.60 మీటర్ల విస్తీర్ణములో నిర్మించిన ఇల్లు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 04.05.2025, ప్రదేశం: అనంతపురం — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,


## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ..

### •సర్వదర్శనానికి 15 గంటల సమయం



**తిరుమల, మే 4 (నినాదం న్యూస్):** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేసవి సెలవుల కారణంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 31 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 15 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 84,113వేల మంది భక్తులు దర్శించుకోగా 33,868 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.12 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

**కోదండరాముని ఆలయంలో ఘనంగా పుష్పయాగం**

తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శనివారం పుష్పయాగ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇందులో భాగంగాసీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. ఆలయంలోని ఊంజల మండపంలో అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, రోజా, తామర, కలువ, మొగలిరేకులు వంటి 12 రకాల పూలు, ఆరు రకాల ఆకులు కలిపి మొత్తం 3 టన్నుల పుష్పాలతో స్వామి, అమ్మవార్లకు యాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి దాతలు 3 టన్నుల పుష్పాలను విరాళంగా అందించారు. పుష్పయాగం అనంతరం రాత్రి 7 నుంచి శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామి వారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

## మైనింగ్ కేసులపై సమాధానం చెప్పాలిందే..

### •మాజీ మంత్రి అనిల్ డిమాండ్



**నెల్లూరు, మే 4 (నినాదం న్యూస్):** నెల్లూరు జిల్లాలో అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులపై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమంగా కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనింగ్ మాఫియా అరాచకాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. ఉపాధి లేక వందలమంది రోడ్డున పడ్డారని ఆరోపించారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. సమాధానం చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో జరుగుతున్న మైనింగ్ పై తమపై బురద చల్లుతున్నారన్నారు. తాము అక్రమమైనింగ్ చేయలేదని, అంతా దేవుడే చూసుకుంటారని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## 'ఆడుదాం ఆంధ్ర' అవకతవకలపై విజిలెన్స్ విచారణ..

### •రెండో రోజు సైతం ప్రశ్నల వర్షం




**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యాలయంలో రెండో రోజు విజిలెన్స్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఆదివారం ఉదయం నుండి శాప్ అధికారులను విజిలెన్స్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విచారించిన విజిలెన్స్ అధికారులు శాప్ కార్యాలయంలో స్పోర్ట్స్ ఆఫీసర్‌లతో పాటు అప్పటి ఏవో రామకృష్ణని విజిలెన్స్ అధికారులు విచారించారు. నగదు బదిలీపై ఆరా తీశారు. టెండర్ల ప్రక్రియపై పూర్తి సమాచారం సేకరించినట్లు సమాచారం. ఏ ఏ కంపెనీకి ఎంత మేర బిల్స్ కట్టారనే ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశారు. కార్యక్రమానికి చెల్లింపులకు సంబంధించి హార్డ్ డిస్కలను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ ఎస్పీ శాప్ ఇంజనీరింగ్ విభాగం అధికారి సిద్ధయ్యని ప్రత్యేకంగా విచారిస్తున్నారు. ఇప్పటికే నందిగామ పోలీస్ స్టేషన్‌లో సిద్ధయ్యపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. రూ.12 కోట్ల వరకు లావాదేవీలు జరిగాయని విజిలెన్స్ ప్రత్యేక దృష్టి పెట్టింది.

## సీబీఎస్ఈ ఫలితాల వదంతులు.. బోర్డ్ క్లారిటీ




**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** సీబీఎస్ఈ ఫలితాల వదంతులపై బోర్డు క్లారిటీ ఇచ్చింది. 10వ, 12వ తరగతి సీబీఎస్ఈ ఫలితాలు మే 6న విడుదలవుతాయని సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతుండగా అవన్నీ ఫేక్ వార్తలుగా కొట్టిపడేసింది బోర్డ్. అయితే సోమవారం ఉదయం 11 గంటలకు సీబీఎస్ఈ 10వ, 12వ తరగతుల ఫలితాలు విడుదల అవనున్నాయని వస్తున్న వదంతులను ఖండిస్తూ బోర్డ్ అధికారులు ఓ లేఖను విడుదల చేశారు. తాము ఎలాంటి ప్రకటన చేయలేదని తేల్చి చెప్పింది. విద్యార్థులు, తల్లిదండ్రులు అలాంటి వార్తలను నమ్మకూడదు అని కోరింది. తాము ఏదైనా సమాచారం విడుదల చేస్తే దానిని తమ అధికారిక వెబ్సైట్ లో పొందుపరుస్తామని పేర్కొంది. కాగా ఈ ఏడాది అకడమిక్ ఇయర్ లో 10వ, 12వ తరగతి పరీక్షలకు దేశవ్యాప్తంగా దాదాపు 42 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 10వ తరగతికి చెందిన 24.12 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. 12వ తరగతికి చెందిన విద్యార్థులు 17.88 లక్షల మంది ఉన్నారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు దేశవ్యాప్తంగా 7,842 కేంద్రాలలో విద్యార్థులు ఈ పరీక్షలు రాశారు.

# ఏపీలో భారీ వర్షాలు..

### •కలెక్టర్లకు హోంమంత్రి కీలక ఆదేశాలు



**విశాఖపట్నం, మే 4 (నినాదం న్యూస్):** ఏపీలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బాపట్లలో వర్షంతో పాటూ ఉరుములు, బలంగా గాలులు వీచాయి. చీరాల, కారంచేడుతో పాటూ పలు మండల్లాలో వర్షం దంచికొట్టింది. చినగంజాం, పాతచీరాలలో పిడుగులు పడ్డాయి. పిడుగు పడటంతో గేదలు మేపుతున్న గడ్డం బ్రహ్మయ్య అనే వ్యక్తి అక్కడికక్కడే కన్నుమూశాడు. మరోవైపు రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ కోణంకి కూర్మనాథ్ ప్రకటించారు. రెండు రోజుల పాటూ రాష్ట్రంలో పిడుగులతో పాటూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. హోంమంత్రి అనిత విపత్తు నిర్వహణ సంస్థ ఎండీతో ఫోన్ లో మాట్లాడారు. పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆమె కలెక్టర్ లతో ఫోన్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్లు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, విద్యుత్ సరఫరా, నీటిసరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# తిరుమల క్యూ లైన్‌లో అపశ్రుతి..



**తిరుమల, మే 4 (నినాదం న్యూస్):** కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తారు. శ్రీవారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించి పోతాయని భక్తులు విశ్వసిస్తారు. ఈ తరుణంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తిరుమల చేరుకుని.. కాలినడకన శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించు కుంటారు. ఇక ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుంది. ఈ క్రమంలో అన్ని కంపార్ట్మెంట్లలో భక్తులు వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తిరుమలలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు క్యూలైన్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. భక్తులు గొడవకు దిగి కొట్టుకున్నారు. క్యూలైన్ లో చిన్న పిల్లలతో వస్తున్న మహిళలను తోటి భక్తులు తోసివేశారు. దీంతో పిల్లలతో వస్తున్న మహిళను ఎలా తోసివేస్తావంటూ తోటి భక్తులతో ఆమె బంధువులు గొడవకు దిగారు. ఈ క్రమంలో క్యూలైన్ లోనే పొట్టు పొట్టు కొట్టుకున్నారు. అక్కడే ఉన్న విజిలెన్స్, పోలీస్ సిబ్బంది వారిని అదుపు చేసేందుకు ఎంత ప్రయత్నించినా భక్తులు వినకుండా కొట్టుకున్నారు. ఈ క్రమంలో వెంటనే ఘటనా స్థలానికి విజిలెన్స్ అధికారులు చేరుకొని భక్తులను పక్కకు తీసుకెళ్లి సర్ది చెప్పడంతో గొడవ ముగిసింది.

## ఆంధ్రప్రదేశ్‌లో తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ




**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశపు తొలి ట్రాన్స్-మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని స్థాపించేందుకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా సంస్థలు ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్-2025లో సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. మే 1 నుంచి 4 వరకు ముంబయిలో నిర్వహితమైన వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్)-2025లో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటవుతాయని, ఇవి పర్యాటకులను ఆకర్షిస్తాయని మంత్రి తెలిపారు. అలాగే, ఈ ప్రాజెక్ట్ ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి దుర్గేశ్ వియత్నాంలో ఉన్న సమయంలో, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుంచి డేవిడ్ ఉంగర్ (సీఈవో, ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్), విలియం ఫైఫర్ (మేనేజింగ్ డైరెక్టర్, గ్లోబల్‌గేట్), నికోలస్ గ్రానాటినో (చైర్మన్, నోవాక్వార్క్) ఈ MoUపై సంతకాలు చేశారు. ఇటీవల క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా ప్రతినిధులు వెలగపూడి సచివాలయంలో మంత్రితో చర్చలు జరిపి, ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ, క్రియేటివ్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పర్యాటక రంగాన్ని ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ వినోద సౌకర్యాలు, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం కలిసి స్థానిక ఆర్థిక వ్యవస్థను, ఉపాధి అవకాశాలను పెంచి, ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ సృజనాత్మక వేదికగా నిలుపుతుందని వివరించారు. ఈ ప్రాజెక్ట్ సమగ్ర వృద్ధికి ఒక బ్లూప్రింట్‌గా ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోరుగడ్డ వ్యవహారంలో మరో బిగ్ ట్విస్ట్

### •కూటమి సర్కార్‌కు షాక్..!



**అనంతపురం, మే 4 (నినాదం న్యూస్):** వైసీపీ సానుభూతిపరుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ కు భారీ ఊరట దక్కింది. గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి నేతలు నారా లోకేష్, పవన్ కళ్యాణ్, చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో పలు కేసులు ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనిల్ బెయిల్ వ్యవహారంలో చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఫేక్ సర్టిఫికెట్ పెట్టి గతంలో హైకోర్టు ఇచ్చిన బెయిల్ ను పొడిగించుకున్నారనే అభియోగాల్ని ఎదుర్కొంటున్న ఆయనకు అనూహ్యంగా మరో రూటులో ఊరట లభించింది. బోరుగడ్డ అనిల్ తన తల్లి అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ గతంలో హైకోర్టు నుంచి బెయిల్ తీసుకున్నారు. అనంతరం ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగింపు కోరారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణ జరుపుతోంది. అదే సమయంలో తనకు రెగ్యులర్ బెయిల్ కావాలంటూ దాఖలు చేసిన మరో పిటిషన్ ను విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయినా ఆయనకు ఊరట దక్కలేదు. గతంలో ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బెయిల్ పొడిగించుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బోరుగడ్డ అనిల్ కు ఈ వ్యవహారం తేలకముందే రెగ్యులర్ బెయిల్ పై విచారణ జరిపేందుకు హైకోర్టు అంగీకరించడం లేదు. ఈ నేపథ్యంలో అనంతపురం కోర్టులో బోరుగడ్డ అనిల్ కు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి కీలక తీర్పు ప్రకటించారు. అదీ 90 రోజుల గడువులోకా ఛార్జిషీట్ వేయలేదనే కారణంతో ఆయనకు డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేశారు. అనంతపురం కోర్టులో పీపీ ఈశ్వరమ్మ సకాలంలో ఛార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో బోరుగడ్డకు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. అయితే వైసీపీ హయాంలో నియమించిన పీపీ ఈశ్వరమ్మ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారని ప్రభుత్వ వర్గాలు అనుమానిస్తున్నాయి. దీంతో ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. హైకోర్టులో పిటిషన్ పెండింగ్ ఉండగానే అనంతపురంలో కోర్టులో బోరుగడ్డకు బెయిల్ లభించిన వ్యవహారం ప్రభుత్వానికి షాకిచ్చింది.

## మానవత్వం చాటుకున్న మంత్రి నాదెండ్ల

**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు సహాయం అందించి ఏపీ మంత్రి మానవత్వాన్ని చాటుకున్నారు. విజయవాడ నుంచి కాకినాడ వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, భీమడోలు సమీపంలోని ఎం. నాగులపల్లి అడ్డరోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి ఆగారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఇన్నోవా కారు ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారని గమనించారు. ప్రమాదాన్ని గమనించిన మంత్రి వెంటనే తన వాహనం ఆపి గాయపడిన వ్యక్తులకు సహాయం అందించారు. అంబులెన్స్ కు కాల్ చేసి ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అంతేకాదు, తన కాన్వాయ్‌లోని ప్రోటోకాల్ వాహనాన్ని అంబులెన్స్‌కు ఎస్కార్ట్ వాహనంగా ఉపయోగించి వేగంగా ఆసుపత్రికి చేరేలా చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీకి స్వయంగా ఫోన్ చేసి గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు..


### •గత వారంతో పోల్చితే పెరుగుదల



**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** సండే వస్తే చాలు ఇంట్లో నాన్‌వెజ్ కర్రీ ఉండాల్సిందే. కొందరికి చికెన్ అంటే ఇష్టం, మరికొందరికీ మటన్ అంటే ఇష్టం ఉంటుంది. ఏదేమైనా సరే నాన్‌వెజ్ ప్రియులు మాత్రం మార్కెట్లోకి వెళ్లి సండే స్పెషల్‌గా ఇంట్లోకి చికెన్ లేదా మటన్ తీసుకొస్తారు. అయితే గత కొంతకాలం నుంచి మాంసం ధరలు పెరగడం, తగ్గడం వంటివి చూస్తున్నాం. ఈ క్రమంలో తాజాగా తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు గత వారంతో పోలిస్తే పెరిగినట్లు తెలుస్తోంది. తెలంగాణలో కేజీ స్కిన్ లెస్ ధర రూ.220-250 వరకు పలుకుతోంది. స్కిన్‌తో కలిపి రూ.210గా ఉంది. పలు ప్రాంతాల్లో విత్ స్కిన్ చికెన్ ధర కిలోకు రూ.220 నుంచి రూ.230 వరకు నమోదవుతోంది. ఏపీలో విత్ స్కిన్ చికెన్ కిలో ధర రూ.220-230 మధ్య ఉండగా, స్కిన్‌లెస్ చికెన్ ధర కిలోకు రూ.240 నుంచి రూ.270 వరకు పలుకుతోంది. గుంటూరులో స్కిన్ లెస్ రూ.240, బాపట్లలో రూ.220, విశాఖలో రూ.280, అనంతపురంలో రూ.200, వరంగల్‌లో రూ.220, ఖమ్మంలో రూ.230, హైదరాబాద్‌లో రూ.250 వరకు పలుకుతున్నాయి. ఇక కిలో మటన్ ధర హైదరాబాద్‌లో రూ.900 ఉండగా, జిల్లాల్లో రూ.800కు అమ్ముతున్నారు. ఇక గుడ్ల ధరల విషయానికొస్తే, తెలంగాణలో డజన్ గుడ్ల ధర రూ.68గా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ.60గా ఉంది. ఈ ధరలు ప్రాంతాలు, మార్కెట్ డిమాండ్‌ను బట్టి మారుతున్నాయని వ్యాపారులు తెలిపారు.

## రాష్ట్రంలో గాలివాన బీభత్సం..

### •పిడుగుపడి ముగ్గురు మృతి



**అమరావతి, మే 4 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో గాలివాన బీభత్సం సృష్టించింది. పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం హడలెత్తించింది. గంటకు 35 నుంచి 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో విజయవాడ, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ న ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పిడుగులు పడి ముగ్గురు మరణించారు. జిల్లాలో భారీ ఈదురుగాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో హోర్డింగులు, చెట్లు కుప్పకూలాయి. విజయవాడలో పలుచోట్ల రోడ్లపై నీరు నిలవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. అకాల వర్షాలతో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు మూడు రోజుల వరకు భిన్న వాతావరణ నెలకొంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సోమ, మంగళవారం వరకు పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో పిడుగుల పడే అవకాశం ఉండడంతో చెట్ల కింద నిలబడవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## అకాల వర్షం.. అపార నష్టం..



తాజా పరిస్థితిపై ఆరాతీశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

**కాకినాడ పరిధిలో..**

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కల్లాల్లోని ధాన్యం తడిసిపోయింది. పట్లలపై నిల్వ చేరిన వర్షపు నీటిని రైతులు తోడుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని కాట్రావులపల్లి రైతులు ఆందోళనకు దిగారు.

**ఉమ్మడి నెల్లూరు జిల్లాలో..**

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట, ఓజిలి మండలాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. ఓజిలి మండలం గొల్లపాలెం వద్ద పిడుగుపాటుకు కార్తీక్ అనే బాలుడు మృతి చెందాడు. అలాగే వద్ది గుంటకంద్రిక వద్ద ఆనాల భాస్కర్ (50) పిడుగుపాటు కారణంగా మృతి చెందాడు.

**మండవల్లి మండలంలో..**

ఏలూరు జిల్లా మండవల్లి మండలం దయ్యం పాడు గ్రామంలో పిడుగుపాటు కారణంగా సైదు గిరిబాబు (33)మృతి చెందారు. గిరిబాబు తన రొయ్యల చేపల చెరువుపై మేతల కడుతుండగా సడన్‌గా ఉరుము, మెరుపులతో వర్షం కురిసింది. ఈ క్రమంలో భారీ శబ్ధంతో పిడుగు పడడడంతో గిరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. అలాగే ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో ఈదురుగాలుల దాటికి ఇంటిపై భారీ వృక్షం కూలింది. ఈ ఘటనలో ఇంట్లో పడుకుని ఉన్న బాలుడు మృతి చెందాడు.

**మోస్తరు నుంచి భారీ వర్షాలు..**

అల్లూరి సీతారామరాజు, విజయనగరం, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అలాగే పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షం కురుస్తుందని చెప్పారు. విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ సూచిస్తున్నారు.

**అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం..**

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. విపత్తు నిర్వహణ శాఖ ఎండీ రోనంకి కూర్మనాథ్‌తో హోం మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి, తాజా పరిస్థితిపై ఆరాతీశారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సహాయక చర్యలు అందించేందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని మంత్రి అనిత ఆదేశించారు.

## అర్హులందరికీ తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రేసు ఎల్లయ్య



**ఆళ్లపల్లి, మే 4 నినాదం న్యూస్ :** అర్హులైన వికలాంగులకు, వితంతు ఒంటరి మహిళలకు తక్షణమే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ తరపున జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో మాజీ ఎంపిటిసి కొమరం హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... అసలైన నిరుపేదలను వదిలిపెట్టి పార్టీకి అనుకూలమైన వారిని అర్హుల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చారంటూ ఇందిరమ్మ కమిటీ కుటుంబ సభ్యులు నాయకులు, బంధువుల పేర్లు మొదటి లీస్టులో కొందరికి మాత్రమే ఇండ్ల పేర్లు జాబితాలో రావడం ఏంటని నిరుపేదలకు అసలైన అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకుల పద్ధతి మార్చుకోవాలని, ఇందిరమ్మ అర్హుల జాబితాలో కమిటీ పేర్లతో ఉన్న సభ్యులు ఆ కమిటీ లో ఉన్న అనర్హులు ఎవరైతే ఉన్నారో వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆళ్లపల్లి పంచాయతీలో 5 ఇండ్లు రావడం అనేది చాలా దౌర్భాగ్యంమైన విషయమని వారన్నారు. చాలామంది అర్హులైన ప్రజలు నిజంగా ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఇకనైనా ఇందిరమ్మ ఇండ్ల రీసర్వే చేయించి అర్హుల లిస్టును ప్రకటించి ఎల్ వన్ లిస్టులో పెట్టాలని ఎవరైతే అధికారులు అసంపూర్తిగా సర్వే చేశారో పూర్తిగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ తరపున ఖండిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె రహీం, ఆరిఫ్, సిపిఐ మండల నాయకులు వగలబోయిన రమేష్, రేసు వెంకన్న, తాళ్లపల్లి శ్రీను, బత్తిని శ్రీను, ఎస్.కె కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు, దుస్తులు పంపిణీ



**ఆళ్లపల్లి, మే 4 నినాదం న్యూస్:** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడలలోని ఆళ్లపల్లి సై టీం క్రీడాకారులకు క్రికెట్ కిట్టు, దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని, బీఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు వీరాభిమాని సయ్యద్ ఆరిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం క్రీడల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ యువత సత్ ప్రవర్తనతో, సన్మార్గంలోనూ, నడవాలని, క్రీడలతో పాటు, విద్యారంగంలోనూ, ఉన్నత పదవులను అధిరోహించడంలోనూ, భారతదేశ సమాజానికి మంచి పౌరులుగా, స్వగ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలను, సంపాదించి, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో మండల క్రికెట్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో క్రికెట్ కిట్టు, దుస్తులను క్రీడాకారులకు పంపిణీ చేయడంతో క్రికెట్ క్రీడాకారుడుగా, పినపాక నియోజకవర్గం యువజన ప్రధాన కార్యదర్శిగా, నాయకులుగా, స్వగ్రామానికి చెందిన వాడిగా ఎంతో సంతృప్తిగా ఉందని, పంపిణీ పట్ల గర్వపడుతున్నానని ఈ సందర్భంగా ఆరిప్ తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలు





**ఉమ్మడి మహబూబ్ నగర్, మే 4 (నినాదం న్యూస్):** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆదివారం దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో జరిగిన వేడుకల్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి, పలు మండలాల నుంచి వేలది సంఖ్యలో కార్యకర్తలు చేరుకోవడంతో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్యే జిఎంఆర్ భారీగా వచ్చిన కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి ఆనందోత్సవాల మధ్య జన్మదిన వేడుకలను నిర్వహించారు .జిఎంఆర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీంతో కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. దీంతో 500మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా రికార్డ్ స్థాయి లో రక్తదానం చేశారు. అదేవిధంగా మెగా మెడికల్ హెల్త్ క్యాంపును సహితం ఏర్పాటు చేయడంతో విశేష ఆదరణ లభించింది. ఇట్టి క్యాంపులో 1174 మందికి పైగా కార్యకర్తలు, ప్రజలు వైద్య సేవలు పొందారు . ఇందులో కార్డియాక్, ఆర్థోపెడిక్, బీపీ, షుగర్ తదితర వివిధ టెస్టులు చేయించుకోవడంతో పాటు ఉచితంగా మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన మరియు వైద్య శిబిరం ఏర్పాటు చేసి విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్‌కు మహిళల నీరాజనాలు



**ఖమ్మం, మే 4 (నినాదం న్యూస్):** ఈ మధ్య కాలంలో ఖమ్మం నియోజకవర్గంలో ప్రతి చోట, ప్రతి నోట ఇదే మాట. ఆయనెవరో కాదు అభివృద్ధి ప్రదాత కుమారుడు, తండ్రికి తగ్గ తనయుడు యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్. సమస్య ఉన్నదన్న ఆ ప్రాంత ప్రజలు తమ గోడు చెప్పగానే సమస్యలు తెలుసుకోవడానికి స్వయంగా వారి ఇంటికి వచ్చి దగ్గరుండి సమస్యలను పరిష్కరిస్తున్నాడు యుగంధర్. తమ తోబుట్టువే తన ఇంటికి వచ్చాడన్న ఆనందంతో మంగళ హారతులు పడుతున్న అక్క చెల్లెళ్లు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం నియోజకవర్గం నందు ప్రజలు తుమ్మల యుగంధర్ కి బ్రమరాధం పడుతున్నారు. ఈ సందర్భంగా మా 'నిదానం' ప్రతినిధితో మాట్లాడుతూ ఎంతో మంది నాయకులను చూసాం కానీ ప్రజా సమస్యల పట్ల ఇంత సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరించే నాయకుడు తుమ్మల యుగంధర్ మాత్రమేనని , అలాంటి నాయకుడు మాకుండటం మా అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు.

# అకాలవర్షం.. అపార నష్టం

- నీటిలో మునిగిన వరి ధాన్యం, పొగాకు పంటలు
- భారీగా నష్టపోయిన అన్నదాతలు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు





**మణుగూరు, మే 4 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో ఆదివారం ఉదయం కురిసిన అకాల భారీ వర్షానికి అన్నదాతలు భారీగా నష్టపోయారు. అనుకోకుండా తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైన అకాల వర్షానికి వరి పొలాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా నానిపోయి నీటిలో మునిగిపోయింది. అలాగే పొగాకు పంటలకు ఆకు పండు దశలో ఉండగా భారీ వర్షానికి వర్షపు నీటిలో మునిగిపోయింది. మునిగిపోయిన పంటలు వర్షపు నీటిలో తేలాడుతుంటే కళ్ళ ఎదుటే తడిసిపోయిన పంటలను చూసి రైతులు లబోదిబో మనీ మొత్తుకుంటున్నారు. ఆరుగాలం కష్టించి పండించుకున్న పంటలపై వరుణ్ దేవుడు చిన్నచూపు చూడడంతో పంటలన్నీ వర్షపు నీటిలో తడిసిపోవడంతో అన్నదాతలు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. పినపాక నియోజకవర్గం లో ఏడు మండలాల్లో అకాల వర్షం భారీగా రైతులను నష్టపరిచింది. నియోజకవర్గంలో మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో వరి ధాన్యంపై రైతులు భారీగా నష్టపోయారు. రాత్రి వేళలో ఆకస్మికంగా వచ్చిన భారీ వర్షంతో కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం మొత్తం తడిసి ముద్దయిపోయింది. వేసంగి పంటలు అకాల వర్షాలు బారిన పడటం పెద్ద ఎత్తున నష్టం జరిగినట్టు రైతన్నలు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు. ఆకస్మికంగా వచ్చిన ఈ భారీ వర్షం దాదాపు మూడు గంటలసేపు ఏకధాటిగా భారీ వర్షం కురవడంతో పంట పొలాల్లో నీళ్లు కూడా నిలబడిపోయాయి. తెల్లవారు జామున వచ్చిన ఈ వర్షంతో పంటల్ని రక్షించుకునే ప్రయత్నం కూడా రైతులు చేయలేకపోవడం చాలా బాధాకరమైన విషయమని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉండి లేని పరిస్థితులలో రైతులు అప్పులు తెచ్చి వేసంగి పంటపై పెట్టుబడి పెట్టి పండించిన పంటలు కళ్ళ ఎదురుగునే తడిసిపోవడం అనేక గ్రామాల్లో విషాదం ఛాయలు అములుకున్నాయి. వరి పొలాల్లో ఆరబోసిన వరి ధాన్యం, మిర్చి, పొగాకు పంటలు తడిసి ముద్దవటంతో రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు తడిసిపోయిన వరి ధాన్యం, మిర్చి పంటలకు రంగు మారే ప్రమాదం ఉండటంతో, పెట్టిన పెట్టుబడులు కూడా రావని రైతులు లబోదిబోమంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పంట నష్టంపై వ్యవసాయ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి సమర్పించే అంతవరకు పూర్తి సమాచారం రైతులు వద్ద కూడా లేకుండా పోయింది. బే షరతుగా అకాల వర్షానికి తడిసిపోయిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులను అన్ని విధాల ఆదుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

## రూ.128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

- భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం,మే 04(నినాదం న్యూస్):** మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేన్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్ఏ రాందాస్ నాయక్



**వైరా, మే 4 (నినాదం న్యూస్) :** వైరా మండల కేంద్రం లో బ్రాహ్మణ పల్లి రోడ్ లో నూతనంగా డాక్టర్ బత్తినేని శ్రీహర్ష యం డి. జనరల్ మెడిసిన్ చే ఏర్పాటు చేయబడిన నరేన్ ఆసుపత్రి ని వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నరేన్ ఆసుపత్రి బీదలకు ఎల్లవేళలా అందుబాటు లో వుండాలని డాక్టర్ శ్రీ హర్ష ఉత్తమ వైద్య సేవలతో అందరి బంధువుగా ఎదగాలని ఆసుపత్రి దినదిన ప్రవర్ధమానం కావాలని కోరారు.ఈ కార్యక్రమం లో బొర్రా రాజశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ సుతకాని జైపాల్,కట్ల రంగారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి,మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్,తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతి,ప్రముఖ వైద్యులు లయన్ కాపా మురళీ కృష్ణ,డాక్టర్ డి కోటయ్య, పి భాస్కరరావు,ఖమ్మం వైద్యులు కన్నెగంటి శివరామకృష్ణ, కాన్సల్టెంట్ డాక్టర్ రావూరి సాయి దీప్ ప్లాస్టిక్ సర్జన్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షుడిగా పల్లపు వెంకటేశ్వరరావు

- సన్మానించిన పార్టీ కార్యకర్తలు నాయకులు



**దమ్మపేట, మే 4(నినాదం న్యూస్):** బీజేపీ నూతన మండల అధ్యక్షుడుగా పల్లపు వెంకటేశ్వరరావును నియమిస్తూ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి అనంతరం అయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పార్టీ లో పని చేస్తూ యువమోర్చ మండల అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శి గా పని చేశానని, పార్టీ కోసం అహర్నిశల కష్టపడి పనిచేసిన తనను గుర్తించి మండల అధ్యక్షుడి పదవికి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని పార్టీ కోసం నిరంతరం శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలో గెలుపు దిశగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశానికి వచ్చిన కార్యకర్తలకు, నాయకులకు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులు నూతన మండల అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఉడతనేని విశ్వేశ్వరరావు, దారా నాగేశ్వరరావు, బజ్జూరి శ్రీనివాసరావు, పసుపులేటి నాగరాజు, దొడ్డా సతీష్, నంబూరి వసంత్, ఎస్ కే బాజీ, నాగుల చందు, సోయం వెంకట్, పసుమర్తి పుల్లారావు, లక్కాకుల ప్రశాంత్, రాఘవేంద్ర గుప్తా, గిద్ద కొండయ్య, పూచి ప్రసాద్, పల్లపు శిరీష, కారం రత్నకుమారి, బెల్లం కృష్ణవేణి, ఆళ్ల సుజాత పాల్గొన్నారు.

## బోనకల్‌లో నేటినుండి రెవెన్యూ సదస్సులు

- రైతులు, భూ సమస్యలు ఉన్నవారు పాల్గొని దరఖాస్తులు అందజేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మే04( నినాదం న్యూస్):** నేటినుండి బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేటి (సోమవారం) నుండి ఈ నెల 16 వరకు రెండు బృందాలతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఒక బృందానికి బోనకల్ తహసీల్దార్, రెండో బృందానికి మధిర మండల తహసీల్దార్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. సోమవారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు బోనకల్ మండలం గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు, రైతులు, భూ సమస్యలు ఉన్న వారు పాల్గొని లిఖితపూర్వకంగా తెలుపుతూ దరఖాస్తులు అందజేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# భూ భారతితో సాదా బైనామా సమస్యలకు తెర


- అవగాహన కల్పించిన అధికారులు
- సమస్య పరిష్కారమైతేనే పథకాల వర్తింపు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతులలో ఆశలను రేకెత్తిస్తుంది.ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన భూభారతి చట్టం అమలుకు రాష్ట్ర ప్రభుత్వ ము శ్రీకారం చుట్టింది.పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలో ముందుగా నాలుగు మండలా లను ఎంపిక చేసుకున్నారు.భూ భారతి పై అవగాహన కల్పించారు..ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్.. జాయింట్ కలెక్టర్లు..ఆర్డీవోలు భూ భార తిపై అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.జూన్ రెండో తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఈచట్టం అమలు కానుంది.అందుకు అనుగుణం గా ప్రభుత్వం..అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.ధరణి పోర్టల్ ఉన్నప్పటికీ రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయి.నేటికీ భూసమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారు.

*- వైరా, మే 04(నినాదం న్యూస్)*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు..సా దా బైనామా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఒక వైపు ఈసమస్య పరిష్కారానికి సంబంధించిన విధి విధానాలను ఖరా రు చేస్తూనే..మరోవైపు కొత్త రెవిన్యూ రికార్డ్స్ ఆఫ్ రైట్స్ ప్రభుత్వం(ఆర్ ఓఆర్)2024 చట్టం అమల్లోకి రాగానే పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించడానికి అవ సరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో భూ భారతి చట్టం ద్వారా సాదా బై నామాలకు మోక్షం కలగనుంది.ఏళ్ల తరబడి సాదా బైనామాల సమస్య నలుగుతుం ది.రైతులు సమస్య ఎలా పరిష్కరించుకోవాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నా రు.ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతితో తమ సమస్యకు తెర పడే రోజులు దగ్గర పడ్డాయని సంతోషి స్తున్నారు. ధరణి పోర్టల్ లో సాదా బైనామాల పరిష్కారానికి ఆప్షన్ లేక పోవడంతో ఐదుసంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగు తున్నారు. ధరణి పోర్టల్‌లో ఇప్పటికీ పరిష్కారం కానీ భూస మస్యలు ఎన్నో ఉండడంతో రైతులు కలెక్టర్..తాహసిల్దార్ కార్యాలయాల చుట్టూ స వరించుకునే నిమిత్తం తిరుగుతూనే ఉన్నారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవ డంతో భూ భారతితో తమ సమస్యలు తీరుతాయని రైతులు ఆశిస్తున్నారు.2020 అక్టోబర్ 24న బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిం దే.గతంలో 2020 అక్టోబర్లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం జీవో 112 ద్వారా సాదా బై నామాల క్రమ బద్దీకరణ కోసం దరఖాస్తులను ఆహ్వానించింది.కానీ సాదా బైనామాల ఫిర్యాదులు మాత్రం పరిష్కా రానికి నోచుకోలేదు. భూమి కొనుగోలు పద్ధతి..రిజిస్ట్రే షన్ డాక్యు మెంట్స్ ద్వారా జరుగుతున్న సంగతి తెలిసిందే..ఆ తరువాతే రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందచేస్తారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలేనప్పుడు రైతుల భూ ముల క్రయ..విక్రయాలకు సంబంధించి సాదా బైనామాలు తెల్లకాగితాలపై ఒప్పందా లు





చేసుకొని భూమిని తమ స్వాధీనంలోకి తెచ్చుకొని సాగు చేసుకున్నారు. అప్పు డు ఏసమస్యలు ఉండేవి కావు.రానురాను రెవిన్యూ వ్యవస్థను పతిష్ట పరిచేందుకు నూతన సంవత్సరములు చట్టాలను పాలకులు ప్రవేశపెట్టారు. రిజిస్ట్రేషన్ విధానా న్ని అమలు చేశారు.ఆ తర్వాత ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టారు.సదర్ పోర్టల్ సమస్యలకు నిలయంగా మారడంతో భూభారతిని ప్రవేశపెట్టారు. సాదాబైనామాలపై భూ ముల క్రయ..విక్రయాలు జరిగినప్పుడు రెవిన్యూ రికార్డులలో భూహక్కులు లేకుండ పోయాయి.ఈ క్రమములో రైతులకు ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయి. కిసాన్ సమాన్ నిధి.. రుణమాఫీ.. రైతు భరోసా, రైతు బీమా..తదితర పథకాలకు రైతులు దూరమవుతున్నారు.ఈ క్రమంలోనే సాదా బైనామాలపై రాసుకున్న భూముల వివరాలకు చట్టబద్ధత కలిగించేందుకు గాను రెవి న్యూ రికార్డులలో నమోదు చేసేందుకు గాను భూ భారతి తోడ్పడుతుంది.ఇప్పటి వ రకు జిల్లా వ్యాప్తంగా సాదా బైనామాల కోసం సుమారు లక్షకు పైగా సన్న..చిన్న కా రు రైతుల దరఖాస్తులు చేసుకున్నారు.ఇవి పెండింగులో ఉన్నందున భూ భారతితో పరిష్కారం అవుతాయని రైతులు భావిస్తున్నారు.2014 జూన్ 2 ముందు సాదా బై నామాల (తెల్ల కాగితాలు )పై ద్వారా భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకో లేని వారి భూములకు రెవెన్యూ భూదస్త్రాల ప్రక్షాళన చేసి పట్టాదారు పాస్ పుస్తకా లను జారీచేసేందుకు ప్రభుత్వం 2020 అక్టోబర్ 1నుంచి 31వ తేదీ వరకు అవకాశం కల్పించింది.ఆ తరువాత నవంబర్10 వరకు పొడిగించింది. మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు.

సదరు దరఖాస్తులన్నీ పరిష్కారానికి నోచుకోలేక రైతు లు నిరీక్షిస్తున్నారు.గత ప్రభుత్వము భూరికార్డుల ప్రక్షాళన చేయాలని..డిజిట లైజే షన్ చేయగా..ధరణి చట్టంతో కొత్త పాసుపుస్తకాలు జారీ చేసింది. ఈ క్రమంలో పలు లోపాలు చోటు చేసు కోవడంతో భూభారతి చట్టంతో పరి ష్కారం కానున్నాయి. పూర్తిస్థాయిలో భూభారతి అమల్లోకి వస్తే సాదా బైనామాల సమస్యకు తెరపడనుంది. దీం తో రైతుల ఇబ్బందులు తీరుతాయి. తెలంగాణలో రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల లుగా పెండింగ్ లో ఉన్న సాదా బైనామా సమస్యకు భూభారతి చట్టంతో త్వరలో పరిష్కారం లభించ నుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న భూ భారతి చట్టం అమ లులోకి వస్తే సన్న, చిన్న కారు రైతుల కుటుంబాలకు భూహక్కులు పొందే అవకాశం కలుగుతుంది.అంతే కాకుండా ధరణి చట్టంలో భాగంగా.. పెండింగులో ఉన్న దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుంది.వీటికి కూడా సాధ్యమైనంత తొందరలోనే పరిష్కారం లభించనుంది.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్



**కోదాడ,మే 4(నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలకి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి ఎస్ చౌహన్ అన్నారు.ఆదివారం కోదాడ పట్టణంలోని బాలాజీనగర్ పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే చిలుకూరు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చౌహన్ మాట్లాడుతూ... ధాన్యం లో తాలు, గడ్డి లేకుండా తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన వడ్లు తీసుకొస్తే వెంటనే కాంటా వేసి మిల్లులకి తరలించటం జరుగుతుందని తెలిపారు. బాలాజీనగర్ పిఏసిఎస్ కొనుగోలు కేంద్రం లోని గోపతి శ్రీనివాస్ ధాన్యం తేమ శాతం పరిశీలించగా వడ్ల నాణ్యత బాగుందని అభినందించి శాల్వా తో సన్మానించి రైతులందరు ఇలాగే నాణ్యమైన ధాన్యం తీసుకొస్తే పేదవారికి సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి వారి ఆకలి తీర్చవచ్చు అని తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగానే వారికి సీరియల్ నెంబర్ ఇవ్వాలని ఆ సీరియల్ ప్రకారమే కాంటా వేసి మిల్లులకి తరలించాలని తెలిపారు. గన్ని సంచులు, లారీల సమస్య, హమాలీ ల కొరత ఉన్నదా అని నిర్వాహకులని అడగగా లారీలు, హమాలీలు, గన్ని సంచుల సమస్య లేదని కమిషనర్ కి తెలిపారు.తదుపరి రికార్డులను పరిశీలించి బాలాజీ నగర్ పి ఎ సి ఎస్ నుండి 5000 క్వింటాలు, చిలుకూరు ఐకేపీ కొనుగోలు కేంద్రం నుండి 6052 క్వింటాలు మిల్లులకి తరలించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ సూర్యనారాయణ డిఆర్డిఎ పిడి వివి అప్పారావు, తహసీల్దార్ వాజీద్ అలీ,డి సి ఓ పద్మ, ఎపిడి సురేష్, పీఏ సిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ నరేష్, డైరెక్టర్ ప్రభాకర్,సి ఈ ఓ మంద వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ గిరిబాబు, డి టి సి ఎస్ రాంరెడ్డి,ఎ ఈ ఓ అనూష, సెంటర్ ఇంచార్జి స్వరూప, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం...



**కోదాడ,మే 4(నినాదం న్యూస్):** వడ్డే ఓబన్న జీవితం భావితరాలకు స్ఫూర్తి దాయకం అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఆవరణ ప్రాంతంలో వడ్డెర కులస్తులు ఏర్పాటుచేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొల్లం మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు.సమాజం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని ఆయన వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శం అన్నారు. వడ్డెరలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుంజ సైదులు, చింతల లింగయ్య, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, చింతల నాగేశ్వరరావు, షేక్ ఇమ్రాన్ ఖాన్, సంపేట ఉపేందర్, బత్తుల ఉపేందర్, వేముల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలు,గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై పోలీస్ కళాజాత





**గరిడేపల్లి,మే 4 (నినాదం న్యూస్):** ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్సై సలిగంటి నరేష్ , పి ఎస్ ఐ సురేష్ రెడ్డి మండల కేంద్రంలోనీ వెలిదండ గ్రామంలో సైబర్ నేరాలపైన,అన్ లైన్ బెట్టింగ్, గంజాయి,డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పిఎస్సై సురేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండాలని పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. రోడ్డు ప్రమాదాలు,డయల్ 100, బాల్య వివాహాలు,సిసి కెమెరాలు,గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని,మూఢ నమ్మకాలపై మేజిక్ షో,తల్లి తండ్రులను మంచిగా చూసుకోవాలని,తదితర అంశాలపై పాటలు,సైబర్ క్రైమ్స్ కళాబృందం ద్వారా ప్రదర్శిస్తు1930 సైబర్ టోల్ నంబర్ గురించి ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రజల రక్షణ భద్రత కోసమే పోలీస్ ఉందని, సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డులో ఒకసారి నమోదు అయితే పేరు ఎప్పటికి అలాగే నిలిచిపోతుందన్నారు.ఏదో ఒకసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు కోసం విదేశాలకు వెళ్లే సమయంలో పాస్పోర్ట్,వీసా పొందే విషయంలో పోలీస్ అనుమతి ఇవ్వబడుద న్నారు. మహిళలను పిల్లలను వేధిస్తే షీ టీం నెం. 8712686056 కి ఫిర్యాదు చేయాలన్నారు.పిడిఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయవద్దని,శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న కాలంలో మూఢనమ్మకాలు నమ్మ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ షీటీం ఏఎస్ఐ కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి నర్సయ్య,షీ టీం మహిళ హెడ్ కానిస్టేబుల్ కవిత,సాయి జ్యోతి,పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, గోపయ్య,చారి,గురులింగం, నాగార్జున,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యంగ పరిరక్షణ వేదిక సంస్థ రాజీవ్ గృహ కల్ప నూతన కమిటీ నియామకం



**ఖమ్మం మే 04.( నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ రెండు తెలుగు రాష్ట్రాలలోనూతన కమిటీలను నియమించుకుంటూ... గ్రామ స్థాయిలో ప్రారంభమైన కమిటీలను రాష్ట్ర స్థాయిలో విస్తరింపచేసుకుంటూ.. ముందుకు సాగుతున్నారు. ఆదివారం ఖమ్మంలోని రాజీవ్ గృహ కల్ప ప్రాంత ముస్లిం మైనార్టీలతో ఆర్ పి వి సంస్థ నూతన కమిటీ నియామకం జరిగింది..రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి గారి ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీ నియామకంలో భాగంగా కమిటీ అధ్యక్షుడుగా ఎండీ ఘని, ఉపాధ్యక్షుడిగా: SK.రహీమ్, ప్రధాన కార్యదర్శిగా: SK.జావీద్, సహాయ కార్యదర్శి యూసుఫ్ పాషా, SK సొందుమియా కోశాధికారి,గౌరవ సలహాదారులుగా SK యాకూబ SK సోందు. మహమ్మద్ ఆలీ భాయ్, SK. అఫ్జల్, కార్యవర్గ సభ్యులుగా షేక్ హుస్సేన్ ఖాన్, షేక్ జాకీర్, షేక్ ముఖరమ్, షేక్ యాకుబ్ పాషా (డీజే), షేక్ జానీ, షేక్ అలీమ్ , షేక్ మహమూద్, షేక్ హుస్సేన్, షేక్ సంథాని, జమాల్ లు నియమితులయ్యారు. ఈకార్యక్రమంలో మైనార్టీ జేఏసీ పాలేరు నియోజకవర్గం షేక్ నజీరుద్దీన్ తదితరులున్నారు..

## స్నానాల లక్ష్మీపురంలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

- రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలన



**వైరా, మే 4 (నినాదం న్యూస్):** వైరా నది వాగుపై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్ చెక్ డ్యాం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్టం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వైరా మండలం పర్యేటనలో భాగంగా స్నానాల లక్ష్మీపురం గ్రామం లో పర్యేటించారు. వారికి స్థానిక శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ స్వాగతం పలికి గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న స్నానాల ఘాట్,స్నానాల గదులు,ప్రహరీ గోడ,వైరా నది వాగు పై నిర్మాణం చేయనున్న రిటైనింగ్ వాల్,చెక్ డ్యాం,ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించి నిర్దేశించుకున్న గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.వారి వెంట ఆ గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రాచీన భారతంలో భగీరథుని స్థానం ప్రత్యేకం

- అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**భూపాలపల్లి, మే 4 (నినాదం న్యూస్):** ప్రాచీన భారత ఋషుల గొప్ప చరిత్రలో మహర్షి భగీరథుని స్థానం ప్రత్యేకమైనది. ఆయన మహాతపస్విగా, ప్రజల క్షేమం కోసం గంగా నదిని భూలోకానికి తీసుకురావడంలో చేసిన అశ్రాంత ప్రయాసల ఫలితంగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, మహర్షి భగీరథ నిశ్చల సంకల్పానికి ప్రతీకగా నిలిచిన వ్యక్తిత్వం, ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకమని భూపాల్ పల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ జయంతి నిర్వహించారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అథిగా పాల్గొని భగీరథ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మహర్షి భగీరథ సేవలను స్మరించుకున్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహర్షి భగీరథ సేవా దృక్పథం మరియు ప్రజల పట్ల ఉన్న బాధ్యతా భావాన్ని మన జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మహర్షి భగీరథ ఆశయాలను నేటి సమాజంలో అమలుపరచుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, సగర సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సత్యవతి కృష్ణ, సగర యువజన సంఘము జిల్లా అధ్యక్షులు హేమంత్, బిసి సంఘము బాద్యులు సత్యనారాయణ,కార్యాలయ సిబ్బంది, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు.. ఉద్యమాలే శరణ్యం



**నర్సంపేట, మే 4(నినాదం):** ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించి, దేశాన్ని కాపాడడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజా ఉద్యమాలే శరణ్యమని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కార్యదర్శి పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలను సమీకరించి ఎక్కడికక్కడ పోరాటాలు చేపట్టాలని కోరారు. ఆదివారం ఎంసిపిఐ(యు నర్సంపేట డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతృత్వ పోకడలతో మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, ప్రజలపై భారాలు వేస్తున్నారన్నారు.నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని,దేశభద్రతను ప్రజలను కాపాడడం విఫలం చెబుతున్నారనిఆరోపించారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అన్నారు. వ్యవసాయక దేశాన్ని కార్పొరేట్ దోపిడీ దేశంగా మార్చి వేశారని, రైతుల కూలీల కార్మిక హక్కులు కాల రాశారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితిలో బిజెపి మోడీ పాలన నుంచి దేశాన్ని కాపాడడానికి క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని, ఎక్కడికి అక్కడ ఆందోళనలు చేపట్టాలని కోరారు. అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, నాగెల్లి కొంరయ్య,డివిజన్ నాయకులు కేశెట్టి సదానందం,గాజుల వెంకటయ్య,ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మాసుక్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకుడు మార్త నాగరాజు లతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


## బస్టాండ్ నిర్మాణ పనులను పూర్తిచేయాలి

- బస్టాండ్ సుందరీకరణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం



**ఎల్కతుర్తి : ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** బస్టాండు సుందరీకరణ పనులను, రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఉదయం పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎల్కతుర్తి తాసిల్దార్ కార్యాలయం నుండి, ప్రభుత్వ ఆసుపత్రి వరకు, సైడ్ కాలువలు నిర్మించాలన్నారు. నిధులు మంజూరయ్యేలా తాను మాట్లాడతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ముల్కనూర్ రోడ్డు నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సైతం మురుగు కాలువను నిర్మించాలని సూచించారు. వచ్చేది వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు చేయాలన్నారు. బస్టాండ్ లో ఇటీవల ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి కార్యకర్తలు, అధికారులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తే వ్యాపారం ఆర్థిక వృద్ధి బాగుంటుందని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళలకు సూచించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి, మహిళ సాధికారతకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , మహిళా సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుక్కిన సంతాజి, గోలి రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, డాక్టర్ రమేష్, రమేష్, శనిగరం వెంకటేష్, అంబాల కుమారస్వామి, పాక రమేష్, గూడేల్లి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాలి దుమారానికి ఎగిరిపోయిన ఇంటి పైకప్పు



**ఆళ్లపల్లి,మే 4 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి మండలంలో ఓ గంట పాటు కురిసిన భారీ వర్షానికి, బోడాయికుంట గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు చెందిన ఇంటి పైకప్పు రేకులు గాలి దుమారానికి లేచిపోయాయి. వారి కుటుంబ సభ్యులు ప్రాణాపాయంతో కట్టుబట్టలతో బయటపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మండల అధికారులు వారి కుటుంబాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## అగ్రహారం అండర్ రైల్వే బ్రిడ్జి పనులు ప్రారంభం

- ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు



**ఖమ్మం,మే 04(నినాదం న్యూస్):** ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో నగరంలోని సీతారాంపురం - అగ్రహారం రైల్వే అండర్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. 15 రోజుల కిందట ఎంపీ అగ్రహారం వెళ్లి..స్వయంగా పరిశీలించి, అక్కడి పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే స్పందించి రైల్వే జీఎంను స్వయంగా కలిసి వివరించడంతో.. వెంటనే పనులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా.. ఆదివారం క్యాంపు కార్యాలయానికి స్థానిక రైతులు వెళ్లి ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, మందడి బ్రహ్మారెడ్డి, బొమ్మిశెట్టి రమేష్, అప్పి రెడ్డి, నర్ల శ్రీను, వెంకటేశ్వర్లు, సతీష్, వీరా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్ సత్య శారద



**నర్సంపేట, మే 4(నినాదం):** కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో గల పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఇటీవల అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో, మార్కెట్‌లో అధికారులు, రైతులు తీసుకుంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల ప్రభావం నుంచి ధాన్యాన్ని రక్షించేందుకు రైతులు టార్పాలిన్ కప్పి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి, పాడి క్లీనర్ ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, ధాన్యం నాణ్యత, రైతుల అవసరాలు, డబ్బు చెల్లింపులు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని అధికారుల కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలలో ప్యాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు, తాగునీరును అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని కలెక్టర్ శారద తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో దళితులకు మొండిచేయి

- అనర్హులకే ఇళ్ల కేటాయింపు
- నేనే రాజు నేనే మంత్రి అంటున్న ఇందిరమ్మ కమిటీ
- మాపై స్థానిక నాయకులకు
- ఎందుకు ఇంత కక్షా..
- దళితుల ఆవేదన...



**దమ్మపేట, మే 4(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి కల పేదవాడికి నిరాశే మిగిల్చింది. అర్హతతో సంబంధం లేకుండా ఇందిరమ్మ కమిటీ వారు ఇష్టానుసారంగా తమ తొత్తులకే ఇల్లు ఇచ్చి అర్హత ఉన్న దళితులకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వకుండా మొండిచెయ్యి చూపించిన ఘటన మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసుకొని కమిటీ సభ్యులు వారికి సంబంధించిన వాళ్ళకే అర్హత లేకపోయినా అధికార ప్రజాప్రతినిధుల అండదండలతో వారి ఇష్టానుసారంగా చేస్తూ అటు కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులకు, మంత్రివర్యులకు కాంగ్రెస్ పార్టీకి తీర్చలేని మచ్చని వెల్లబుచ్చుతున్న తరుణం చిన్నగొల్లగూడెంలో చర్చనీయంగా మారింది. హర్హత ఉన్న ఇండ్లు లేని పేదవారికి ఇవ్వకుండా ఎకరాల కొద్దీ పామాయిల్ తోటలు ఉన్న వారికీ ఇచ్చారని దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. తొలి జాబితాలో అర్హత ఉన్న ఒక్క దళితుల పేరు కూడా రాకపోవడంతో కమిటీ సభ్యులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికంగా ఉన్న ఇందిరమ్మ కమిటీ సొమ్ములకు కక్కుర్తి అర్హతలు లేని వారికి ఇచ్చారా..? లేక ముఖ్యమంత్రి వర్యులు, స్థానిక శాసనసభ్యులు దళితులను వద్దనుకున్నారా..? అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి గ్రామంలోనూ ఇందిరమ్మ కమిటీ నిర్ణయించిన వారికే ఇల్లు అన్న చర్చలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

**చిన్నగొల్లగూడెంలో కూడా అదే జరుగుతుందా....?**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచన మంచిదే అయినప్పటికీ దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేని విధంగా ఇందిరమ్మ కమిటీల తీరు మారింది. ఏది ఏమైనప్పటికీ కొన్ని గ్రామాల్లో, పంచాయతీలో మీరు ప్రారంభిస్తే...!మేము బిలులు చేస్తాం...? అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. చిన్నగొల్లగూడెం లో ఒక్క దళితులకు కూడా ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ఒక్కసారిగా కంగు తిన్నంత పనైంది. దళితులపై ఇంత చిన్న చూపు ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇంటి కల మా దళిత కుటుంబాలకు నిరాశే మిగిల్చిందంటూ మీడియా ముందు వాపోయారు. ఈసారైనా మారతాయాన్న మా బ్రతుకులు కావాలని స్థానిక పరిపాలనలో ఉన్న నాయకులు, ఇందిరమ్మ కమిటీ మాకు అర్హత ఉన్న ఇల్లు రాకుండా అడ్డు పడ్డారని గోడును వెళబుచ్చారు. వ్యక్తి గత కక్షలతో రాకుండా అపారా..? లేక దళితుల పేర్లు మరిచారా...? అన్న ప్రశ్నలు గ్రామంలో చక్కర్లు కొడుతున్నాయి.

**మాపై ఎందుకు ఇంత వివక్షత...**

మాపై స్థానిక నాయకులు ఎందుకు ఇంత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారో అర్థం కావడం లేదని, పార్టీలకు అతీతంగా స్థానిక ఎమ్మెల్యేకు అయన మీద ఉన్న అభిమానంతో అందరం ఓట్లు వేస్తేనే అంత భారీ మెజారిటీతో గెలుపొందారని అయన గెలిచాక అందరి బ్రతుకులు మారతాయన్న నమ్మకాన్ని కొందరు స్థానిక నాయకులు వారి స్వలాభం కోసం నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా దళితులను గుర్తించి అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను కోరుకుంటున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నాచారం, మే 4 (నినాదం న్యూస్ ) : ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ భరత్ నగర్ కి చెందిన తలకొండ కుమార్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు డబ్బు మరియు వస్తువులు ఎత్తుకెళ్లారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పడం జరిగింది. ఏసీపీ, సీఐ తో మాట్లాడి దొంగలను తొందరలోనే గుర్తించి కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, మణెమ్మ, లక్ష్మి నారాయణ పటేల్, ఆనంద్ చారి, యాకయ్య, రాజిరెడ్డి , ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్



నాచారం, మే 4 (నినాదం న్యూస్ ) : మల్లాపూర్ డివిజన్ సూర్యా నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో కాకతీయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఉచిత హెల్త్ క్యాంపులో ఉచిత వైద్య పరీక్షలు, ఉచిత మందులతో పాటు బిపి, డయాబెటిస్, ఆర్థోపెడిక్, కీళ్ల నొప్పులు, దగ్గు, దమ్ము, ఆయాసం, రక్తపోటు, షుగర్ లాంటి పరీక్షలను స్థానికులు ఉచితంగా సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరి ప్రకాష్, డా. రఘునాథరెడ్డి, డా. విజయ్ కుమార్, డా. సుమంత్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరి, కోశాధికారి నర్సింగరావు, ప్రభాకర్ రెడ్డి, అల్లాడి కృష్ణ, వాడే రాజేందర్, మహిళ సంఘం అధ్యక్షురాలు శశికళ, రవికుమార్, నాగేశ్వరావు, గుండు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ఆర్టీసీ బస్సు, ప్రయివేట్ బస్సు ఢీకొని 30 మందికి తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం**



మహేశ్వరం, మే 4 (నినాదం న్యూస్) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తుమ్మలూరు గేట్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ ఘటనలో సుమారు 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగ్రాతులను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ చెందిన కొందరు ప్రయివేటు బస్సులో సోమశిల గుడికి వెళ్లి తిరిగి హైదరాబాద్కు వస్తున్నారు. కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తుంది. తుమ్మలూరు గేట్ వద్ద ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరితోపాటు 30 మందికి పైగా గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. ప్రమాదం సమయంలో రెండు బస్సుల్లో సుమారు వంద మందికి పైగా ఉన్నారు. హైదరాబాద్–శ్రీశైలం హైవేపైన ప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ జామయింది. సుమారు 4 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్ను క్లియర్ చేశారు. ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



అల్వాల్, మే 4( నినాదం న్యూస్) : అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎంక్లేవ్, మురళీకృష్ణ కాలనీలో (ఐస్ ఫ్యాక్టరీ రోడ్ లప్పం గోదాం సమీపంలో) అది ఆరం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఆరంభమైంది. ఉదయం గణపతి పూజ, దేవత ఆహ్వానము, యాగశాల ప్రవేశము, ప్రధాన కలశ స్థాపన చండీయాగము ప్రారంభించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఈ నెల 4వ తేదీ ఆదివారం నుండి 8వ తేదీ గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని దేవాలయ కమిటీ పేర్కొన్నారు. ప్రతినిత్యం చతుర్వేద పారాయణములు, రామాయణము, శ్రీ మత్ భాగవత పారాయణంలు జరుగుతాయని, కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిష్టాపన చార్యులు బ్రహ్మశ్రీ తెగుళ్ల సనాతన సారథి కృష్ణ యజుర్వేద పండితులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనందబాబు, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్ పెద్ది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు ఆశీస్సులు అందరికీ ఉంటాయి

- భక్తిశ్రద్ధలతో ముగిసిన అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు
- హాజరైన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు



అల్వాల్, మే, 4 (నినాదం న్యూస్) : నల్ల పోచమ్మ మహంకాళి ఎల్లమ్మ తల్లుల దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండా లని మల్కాజ్గిరి శాసన సభ్యులు రాజశేఖర్ రెడ్డి అన్నారు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ లో గత మూడు రోజులుగా కొనసా గుతున్న నల్ల పోచమ్మ మరియు మహంకాళి మరియు ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ముగిశాయి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు హాజరై అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోపాల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నగేష్ ఇంటిని సందర్శించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాండురంగన్, సత్యనారాయణ, సాధు పరమేష్, శ్యామ్ గౌడ్, రాజా మల్లేష్ తోపాటు స్థానిక నాయకులు జేఏసీ వెంకన్న, సిద్ధిరాములు, హేమంత్ పటేల్,కిట్టు,నర్సింగ్ ,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

## వృద్ధ దంపతుల అనుమానాస్పద మృతి



అల్వాల్, మే 4( నినాదం న్యూస్) : అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ దంపతులు అనుమానా స్పద మృతి ఘటన స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు ఒంటిపై గాయాలు ఉండడంతో హత్యగా భావిస్తున్న పోలీసులుమృతి చెందిన దంపతులు కనకయ్య,రాజమ్మ గా గుర్తింపుకనకయ్య వాచ్మెన్ గా పనిచేస్తున్నట్లు గుర్తింపుకర్రలతో కొట్టి హతమార్చిన ఆనవాళ్లు ఉన్నట్టు గుర్తించిన పోలీసులు కాగా పోలీసులు కేసు నమోదు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రాహుల్ దేవ్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే లక్ష్యం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- మల్లిగవాడ్ ఫౌండేషన్ సేవలు అభినందనియం



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావ రణం అందించడమే నా లక్ష్యమని, చెరువుల పునర్జీవనం తరువాత సుజల జలంతో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతమైతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని, చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తా మని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరికరణ, పునరుద్ధరణ పనులను పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజ లకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరు వుల సుందరికరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుదామని అన్నారు. చెరు వుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని అన్నారు. మియపూర్ లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము కలిగిందని, త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారిన ఉన్నాయని తెలిపారు. మియపూర్ లోని చెరువులకు నేటితో దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య నేటితో తీరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. నెక్సస్ సెలెక్ట్ మాల్స్, ఐజి యు.ఎస్, హెచ్డీఎఫ్సి బ్యాంక్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను అయన ప్రత్యేకంగా అభినందించారు. చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయం లో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు తెలియచేశారు. చెరు వు చుట్టుపక్కల కాలనీ వాసులు, ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంర క్షించుకోవలని, చెరువుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీల అసోసియే షన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడిని పూర్తిగా అర్థం చేసుకోవడం ఒక అంతుచిక్కని ప్రయత్నం

- కొండ విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : శ్రీకృష్ణుడిని పూర్తిగా అర్థం చేసుకోవడం ఒక అంతుచిక్కని ప్రయత్నం అని, భాగవతాన్ని అంకితభావంతో చదవడం, నిరంతర పూజ ద్వారా ఆయన సారాంశంలో కొంత భాగాన్ని గ్రహించవచ్చునని, ఆయన మన నిర్మలమైన భక్తికి లొంగిపోతాడని, ఆయన పట్ల అచంచలమైన భక్తి ద్వారానే మనం మన ఆకాంక్షలను, కోరికలను సాధించ గలుగుతామని చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ ఉత్సవ మూర్తుల బహూకరణ మహోత్సవంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. మియాపూర్ డివిజన్ ఏఎస్ రాజు నగర్ పార్కులో రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ భగవానుని పూజలో పాల్గొని కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఉత్సవ మూర్తులను పంపిణీ చేస్తూ హిందూ పురాణాలలో ముఖ్యమైన దేవుడు శ్రీకృష్ణుడని ఆయన జీవిత చరిత్ర తెలుసుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేసారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. లక్ష్మణ్, రామరాజు, కేశవులు అరుణ్ కుమార్, గణేష్ ముదిరాజ్, అరవింద్, వీరు యాదవ్, బాలాజీ, నర్సింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.


## అత్యంత వైభవంగా రామావత్ శిరీష వెంకటేష్ నిశ్చితార్థం



మహేశ్వరం మే4 (నినాదం న్యూస్) : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గాభవాని నగర్కు చెందిన రాష్ట్ర గిరిజన సీనియర్ నాయకులు రామావత్ విజయ థావుర్యా నాయక్ కుమార్తె శిరీష వెంకటేష్ తో చంపపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయం ఎదురుగా కినర గ్రాండ్ లో నిశ్చితార్థం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిశ్చితార్థం వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్రం గిరిజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, పైలట్ అజ్మీర బాబి, హైకోర్టు అడ్వకేట్ నరేష్ కుమార్, రామావత్ లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు రూప్ సింగ్ నాయక్, రామవత్ బోనా నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానికులు నాయకులు అభిమానులు నాయకుల తో ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొని వారి బంధువుల, మిత్రుల, కుటుంబం సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అభిమానులు బంధువు మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్దలు చిన్నలు పెద్దలు చిన్నలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆటవిడుపుకు, పెద్దల మానసిక ప్రశాంతతకు పార్కులు దోహద పడుతాయి

- పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్





కుత్బుల్లాపూర్ మే 4 (నినాదం న్యూస్ ) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహదేవపురం పార్కును మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల ఆటవిడుపుకు, పెద్దలకు మానసిక ప్రశాంతత చేకూర్చడంలో పార్కులు ఎంతగానో ఉపయోగపడ తాయని, పార్కులను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అధికారులతో పాటు స్థానికుల ప్రజలందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, సుంకరి చందు, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, ఆంజనేయులు, రాములు గౌడ్, వహీద్, దూలప్ప, బోయిని మహేష్, శివ నాయక్, ప్రసాద్, మహదేవపురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, రంగా రావు, కోశాధికారి ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 4 (నినాదం న్యూస్) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరిలో నిర్వహించిన సంజీవని ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయువును, ఆరోగ్యాన్ని పెంపొందించే సంజీవని ఆంజనేయ స్వామి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కిరణ్, చింతల దేవేందర్, లక్ష్మణ్, జీవన్ రెడ్డి, జయభేరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గిరిబాబు, వాసుదేవ రెడ్డి, సాగర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మన్మోహన్ పాండే, శేఖర్, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ దేవరకొండపై ఎస్సీ ఎస్టీ
# అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- గిరిజనులను టెర్రరిస్టులతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
- పాత్లావత్ రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్



మహేశ్వరం, మే 4 (నినాదం న్యూస్) : ఈ దేశానికి మూలపురుషులు ఆదివాసులు అలాంటి వారి పైన సినిమా హీరో విజయ దేవరకొండ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ లో భాగంగా విజయ దేవరకొండ మాట్లాడుతూ పహల్గావ్ (జామూ కశ్మీర్)లో టెర్రరిస్టులు కాల్పులు జరపడంపై స్పందించారు అంతవరకు బాగానే ఉన్నది, కానీ 500 సంవత్స రాల క్రితం ఆదివాసులు గిరిజనులు ఈ విధంగానే కొట్టుకునేవారని ఈ విధంగానే దాడులు చేసేవారని వాక్యానించారు వారికి చదువు రాదని చదువు లేదని హీనమైన మాటలతో వారి పైన నిందలు వేశారు వారినీ అవమాన పరిచారు కావున తక్షణమే విజయ్ దేవరకొండ పై సుమోటోగా పోలీసులు కేసు నమోదు చేయాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని, వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు.

## అపార్ట్ మెంట్లో వంట చేసే పనిమనిషి అదృశ్యం

- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన భర్త



జవహర్ నగర్ మే 4 (నినాదం న్యూస్): పనిమనిషి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేటలో దండు వేణుగోపాల్ తన భార్య పుష్ప పిల్లలతో నివాసం ఉంటున్నారు. శ్రీమతి పుష్ప(40) యా ప్రాల్ పరిధిలోని జీకే ఫ్రైడ్ అపార్ట్మెంట్లో వంట మనిషిగా పనిచేస్తూ ఉంది. ఈనెల మూడవ తేదీన ఉదయం 6:30 గంటలకు ఎప్పటిలాగే పని కోసం ఇంటి నుండి బయటకు బయలుదేరి వెళ్ళింది. తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుమా రుడు తల్లి రాలేదని తండ్రికి సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా పుష్ప గురించి ఆచూకీ లభించలేదు. ఈమెరకు భర్త వేణుగోపాల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


## ఫోన్ చేసి రికార్డు తొలగించి యువతి అదృశ్యం



జవహర్ నగర్ మే 4 (నినాదం న్యూస్): ఫోన్ చేసి రికార్డు తొలగించి ఓ యువతీ ఇంటి నుండి బయటకు వెళ్లి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి దమ్మాయిగూడ న్యూ భవాని నగర్ లో చోటు చేసుకుంది .ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన కథనం ప్రకా రం దమ్మాయిగూడ లోని న్యూ భవాని నగర్ లో గిరిశెట్టి రవీందర్ భార్య రజిత పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. కుమార్తె కీర్తన (15) బొమ్మలరామారంలోని కస్తూర్బా పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. ఈ నెల మూడున కీర్తన గుర్తుతెలియని వ్యక్తికి ఫోన్ చేసి రికార్డు తొలగించి ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో కీర్తన ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శక్తి చైతన్యానికి ప్రతీక హనుమంతుడు

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) : శక్తి చైతన్యానికి ప్రతీక హనుమంతుడు అని, ఆయన పేరు తలుచుకుంటేనే తెలియని చైతన్యం ఉప్పొంగుతుందని, యువతరం హనుమంతుని ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని సాధించాలని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఆదివారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం విస్తరణ, పునర్నిర్మాణం భూమి పూజా కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయుడు పరమ భాగవతోత్తముడే కాదు ప్రభుభక్తి పరాయణుడని అన్నారు. సంకల్పం ఉంటే సాధించలేనిది లేదనేందుకు ఆంజనేయుడి సాహస కృత్యాలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రకాష్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు చింతకింది పవన్ గౌడ్, బాలింగ్ రమేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, ఎం శ్రీనివాస్ గౌడ్, పరమేష్, బెనర్జీ, వెంకట్ చారి, రాజారాం, సంగారెడ్డి, అంజనేలు, కే శ్రీనివాసులు, ఏ వి రావు, జి శ్రీనివాస్ గౌడ్, సింహాచలం, భాస్కర్, బాపురెడ్డి, సత్యనారాయణ, బాలరాజ్, నరేష్, మహేందర్, రవి, మల్లేష్, వీరాస్వామి, లక్ష్మీకాంత్, జాలయ్య, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



అల్వాల్, మే 4 (నినాదం న్యూస్) : చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెంకటాపురం డివిజన్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో దాహార్తి నుంచి ఉపశమనం కలుగుతుందని ఇలాంటివి ఎన్నో రహదారుల ప్రక్కన ఏర్పాటు చేయాలని బాటసా రూ లకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, పవన్, రాజు, మహేష్, శంకర్, జంగారెడ్డి, శోభన్ బాబు, లోకేష్, సురేష్, శివయ్య, మార్షల్ ,వీణ, ఆశ ,రాణి, కార్యకర్తలు పాల్గొన్నారు

# నీట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాం
- 2914 మంది విద్యార్థుల హాజరు
- 61 మంది విద్యార్థులు గైర్హాజర్
కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 4(నినాదం న్యూస్):**
జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంతం గా నిర్వహించామని, ఈ మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ బైపాస్ రోడ్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ, ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో నీటి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు ఆయా చోట్ల ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.. ఏర్పాట్లు పకడ్బందీగా చేశారా.. ఏమైనా ఇబ్బందులు తలెత్తాయా... పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించారా... అని అధికారుల నుంచి కలెక్టర్ వివరాలు సేకరించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు, రిజిస్ట్రేషన్, తనిఖీ చేపట్టిన ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గదుల్లోకి వెళ్లి పరీక్ష తీరు.. వసతుల కల్పనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్షకు ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో 2975 మందికి 2914 మంది నీట్ పరీక్షకు హాజరయ్యారని, 61 మంది విద్యార్థులు హాజరు కాలేదని పేర్కొన్నారు. నీట్ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఈ మేరకు పకడ్బందీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష జరిగిందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు. కలెక్టర్ వెంట నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, తహసిల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలన ..**
అదేవిధంగా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ నీట్ పరీక్ష కేంద్రాలను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా వసతుల కల్పన.. విద్యార్థుల హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. అన్ని వివరాలను తెలుసుకున్నారు. పోలీసుల భద్రత..విద్యార్థుల బయోమెట్రిక్, తనిఖీలు.. వివిధ అంశాలను కనుక్కున్నారు. ఎక్కడా ఏలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు అడిషనల్ కలెక్టర్ సూచించారు. నీట్ పరీక్ష ప్రశాంతంగా సాగిందని పేర్కొన్నారు.

## తపాలా సంఘానికి కామ్రేడ్ కృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయం


**-ఏఐపిఈయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, శ్రవణ్‌కుమార్**



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్) :**
గత 42 సంవత్సరాలనుండి తపాలా శాఖలో వివిధ హెూదా ల్లో పెద్దపల్లి కరీంనగర్ డివిజ న్లలో పలు తపాలా కార్యాలయా లల్లో ప్రజలకు నాణ్యమైన సేవ లందించడంతో పాటు ఉద్యోగుల సంక్షేమము కోసం తపాలా ఉద్యోగుల సంఘం ద్వారా అంకిత భావంతో పనిచేసిన కామ్రేడ్ కృష్ణారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఏఐపి ఈ యు రాష్ట్ర అధ్యక్షులు యు మహేందర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కృష్ణారెడ్డి సన్మాన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత కరీంనగర్ పోస్టల్ పౌర సంబంధాల అధికారిగా పదవీవిరమణ పొందిన కామ్రేడ్ పటేల్ కృష్ణారెడ్డి కి కరీంనగర్ డివిజన్ అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ రాగ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రాష్ట్ర వివిధ డివిజన్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరైయి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 42సంవత్సరాలనుండి ఒకే సంఘంలో ఉంటూ ఉద్యోగుల సంక్షేమం కొరకు అహర్నిశలు పాటు పడుతూ సంఘానికి అంకిత భావంతో చేసిన సేవలు చిరస్మరనీయమని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ యు మహేందర్ కామ్రేడ్ ఎ శ్రవణ్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సహాయ కార్యదర్శి దిలిప్, డివిజన్ కార్యదర్శి రామచంద్రం, సీనియర్ నాయకులు నర్సింగరావు, రెహ్మాన్, హన్మాండ్లు, ఎల్లయ్య, పావనకుమార్, శాంతన్ కుమార్, బ్రహ్మాచారి, కృష్ణకాంత్, పోస్టుమాన్ సంఘం రాష్ట్ర నాయకులు ఉదయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- గుండేడులో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే
- గ్రామ అభివృద్ధి కోసం రూ. 10 లక్షల విరాళం అందించిన కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో గ్రామస్తులు అందరూ కలిసి గ్రామ దేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించగా వారి ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించిన కౌశిక్ రెడ్డి గ్రామ అభివృద్ధి కొరకు పది లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని గ్రామదేవతల ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో పూజిస్తే రైతులకు మంచి పంటలు పడతాయని సకాలంలో వర్షాలు కురుస్తాయని కరువు కాటకాలకు దూరంగా ప్రజలు జీవిస్తారని ఆయన తెలిపారు. ఆదివారం ఆయన గుండెడు గ్రామంలో జరిగిన శివాలయం పోచమ్మ తల్లి మడేలయ్యా ఆలయాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి గ్రామస్తులు కుల సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కుల సంఘ నాయకులు గ్రామస్తులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్):**
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ఒక వివాహానికి హాజరై వెళ్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్ సాదరంగా ఆహ్వానించి ఆయనను సన్మానించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ కూడా వీరి వెంట ఉన్నారు. జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వారిని శాలువాతో సత్కరించి స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమారస్వామి, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు వొల్లాల రవి, యేబూషి అజయ్, నాయకులు పచ్చిమట్ల భాను, వెంకటేష్,.జావిద్, సల్మాన్, చిరంజీవి, సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ ఈటెల, ఎమ్మెల్యే వివేక్



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణం లోని పివి ఆర్ గార్డెన్స్ లో జరిగిన ఉస్మాని యా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మాదాసు రాహుల్ కార్తిక వివాహానికి పలువురు రాజకీయ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మాదాస్ రాహుల్ తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించిన జేఏసీ నేత. ఆదివారంజమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్స్ లో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ హైకోర్టు అడ్వకేట్ మాదాసు రాహుల్ రావు కార్తీక ల పెళ్లికి అతిరథ మహారాజులు ,గడ్డం వివేక్ వెంకటస్వామి, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, గద్దర్ కొడుకు సూర్యం, గెల్లు శ్రీనివాస్ యాదవ్, మందల భాస్కర్, దామల్ల సర్వయ్య, నాగం కుమారస్వామి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అతిరథ మహారథుల రాకతో పివిఆర్ గార్డెన్లో సందడి నెలకొంది ముఖ్యంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే వివేక్ అభిమానులు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి వారికి ఘన స్వాగతం పలికారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించడం ఆసక్తికర విషయం.

## నీట్ పరీక్ష కేంద్ద్రాల వద్ద బందోబస్తు పర్యవేక్షణ

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, మే 4(నినాదం న్యూస్):**
కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరిగిన నీట్ యూజి పరీక్ష కొరకు ఏర్పాటు చేసిన పటిష్టమైన బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ఈ క్రింది 07 పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఫర్ ఉమెన్, ఉజ్వల పార్క్, కరీంనగర్. గవర్నమెంట్ ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాల, కరీంనగర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్ గ్రామం. పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాలురు-1, విఐటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్, బొమ్మకల్, కరీంనగర్. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, శాంతి నగర్.ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్, పెట్రోలింగ్, ఎస్కార్ట్ టీములు, స్పెషల్ యాక్షన్ టీములు ఫుట్ పెట్రోలింగ్‌తో సహా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించడంతో పాటు, సిబ్బంది పనితీరును కూడా ఆయన స్వయంగా పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడటానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి మైనారిటీకి ఇవ్వాలి



**కరీంనగర్,మే 4(నినాదం న్యూస్):**
కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా అబ్జర్వర్ రఘునాథరెడ్డి, నామిళ్ళ శ్రీనివాస్ కు కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు పదవి ఒక మైనారిటీ కి ఇవ్వాలని అబ్దుల్ రెహమాన్ కోరడం జరిగింది ఎందుకంటే కరీంనగర్ నియోజకవర్గంలో దాదాపు లక్ష పైగా మైనారిటీలు ఉంటారు కరీంనగర్ పట్టణంలో 60 నుంచి 70,000 మైనారిటీలు ఉంటారు ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మైనారిటీకి అవకాశము ఇయ్యలే కాబట్టి ఈసారి సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఒక మైనారిటీ అబ్దుల్ రెహ్మాన్ కి ఇవ్వాలని అబ్జర్వర్లని రెప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగింది గదా 19 సంవత్సరాలనుంచి కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్ యుఐ నుంచి పనిచేసు కుంటూ డివిజన్ ప్రెసిడెంట్ వివిధ పదవులు పొంది యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా ఈ కాంగ్రెస్ ప్రెసిడెంట్గా రెండుసార్లు యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్గా పనిచేసి భారతదేశంలో రాహుల్ గాంధీతో ఐదు రోజులు పార్టిసిపేడ్ కావడం జరిగింది అలాగే తెలంగాణలో భారత్ జోల యాత్రలో రాహుల్ గాంధీ పాదయాత్రలో నడిచి గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రభుత్వంకు వ్యతిరేకంగా కష్టపడి పనిచేసిన కార్యకర్తగా నాకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఏ కార్ కార్యక్రమం చెప్పినా వాళ్లతో పాటు ఏ ప్రొటీన్స్ చేసిన కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఫుటోస్ లో పాటిసిపేట్ కావడం జరిగింది అందుకే ఒక్కసారి నాలాంటి కష్టపడిన కార్యకర్తకి ఒక మైనారిటీని అవకాశం ఇవ్వాలని అబ్జర్వర్లను కోరడం జరిగింది . అలాగే ఏఐసిసి సెక్రెటరీ మీనాక్షి మీనాక్షి నటరాజ్, అలాగే విశ్వనాథ్ అంజి విశ్వనాథన్, అలాగే ఆర్గనైజేషన్ ఇన్చార్జి ఎసిసి జనరల్ సెక్రెటరీ కేసు వేణుగోపాల్ ని కలిసి అలాగే పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని కూడా కలిసి రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరుగుతుంది . అలాగే మన కరీంనగర్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న అలాగే జిల్లా ప్రెసిడెంట్ కవంపల్లి సత్యనారాయణ తదితరులు కోరడం జరిగింది.

## దీక్షకు, సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి

- సగరుల సమస్యల పరిష్కారానికి కృషి..
- కరీంనగర్ కలెక్టరేట్లో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 4(నినాదం న్యూస్):**
భగీరథ మహర్షి మహా జ్ఞాని అని పరోపకారానికి పెట్టింది పేరు అని.. దీక్షకు సహనానికి ప్రతిరూపం భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సగరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వం ఆధ్వర్యంలో సగరుల కులగురువైన భగీరథ మహర్షి జయంతినీ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కటోర శ్రమతో దేన్నైనా సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారని పేర్కొన్నారు. సగర కులస్తుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని తద్వారా అనుకున్న పనిని సాధించి నిరూపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, మౌనిక సగర మాట్లాడుతూ సగర భగీరథ మహర్షి చరిత్రను వివరించారు. మహనీయుని స్మరణలో అందరూ ఉండాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేయడంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్‌కిరణ్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ అధికారి సంపూర్ణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి శ్యాంసుందర్, సగర సంఘం రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కానిగంటి శ్రీనివాస్ సగర, నాయకులు కొల్లూరి బుచ్చయ్య, కుర్మిండ్ల మనుసుకేష్, మహిళా నాయకులు కట్ట విజయ, గుంటి భాగ్య, కట్ట రాజమ్మ, కట్ట వసంత, కట్ట సరమ్మ, కట్ట లత, కట్ట ఈశ్వరతో పాటు మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ స్నేహం ఆత్మీయ కలయిక

- 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలిసిన స్నేహితులు



**కోదాడ(మునగాల),మే 4 (నినాదం న్యూస్) :**
25 ఎండ్ల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన కొన్ని ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట కలుసుకొని, స్నేహానికి వయసుతో సంబంధం లేదని నిరూపించారు. మునగాల మండలం నరసింహుల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అదే పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు.అనంతరం పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని,విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు మేకల అంజయ్య కృష్ణయ్య విద్యార్థిని విద్యార్థులు సోమపొంగు వీర గణేష్, షేక్ హుస్సేన్, సైదిరెడ్డి, రామాంజనేయులు, సైదిబాబు ,కే సైదులు, నాగరాజు ,సరిత, కవిత ,శ్రీదేవి, సునీత ,ప్రశాంతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ ఎమ్మెల్యేకు ఘన సన్మానం



**ధర్మారం మే 4 ( నినాదం న్యూస్):**
మండలంలోని న్యూకొత్తపల్లి గ్రామానికి వచ్చిన ముషీరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్ ను మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూట జయ సింహాను మర్యాదపూర్వకంగా కలిసిన గంగపుత్ర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ న్యూ కొత్తపల్లి గంగాదేవి ఆలయనికి మరియు నంది మేడారం గంగా దేవాలయ నిర్మాణానికి తన వంతుగా సహకరణ అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండల అధ్యక్షుడు గుమ్మల నర్సయ్య, బల్లారపు రమేష్, ఏంపల్లి శ్రీప్రవీణ్, కునారపు రామయ్య, సూర్ల రాజయ్య, పల్లికొండ తిరుపతి, కునారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



**ధర్మారం మే 4 ( నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలో తెనుగు వాడనుండి ఎండపేల్లి రోడ్డు వరకు వీటి రోడ్డు నిర్మాణానికి రేపు శంకుస్థాపన చేయనున్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పర్యటన రేపు ఉన్నందున ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పార్టీ నాయకుల అధికారులతో కలిసి పర్యవేక్షించారు.

## రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రైతు కుటుంబానికి ఆర్థిక చేయూత



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని పాపక్కపల్లి గ్రామానికి చెందిన చెందిన బొరాల రాజేందర్ కౌలు రైతు అప్పుల బాధతో గత సంవత్సరం నవంబర్ 29 నాడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా మృతుని కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత అందించారు. మృతుడు భూమిని కౌలు తీసుకొని పత్తి సాగు చేయగా పంట దిగుబడి రాకపోవడం వలన 10 లక్షల వరకు అప్పులు కాగా తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతునికి కూతురు, కొడుకు ఉన్నారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక నాయకులు పరామర్శించి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/-లు ఆర్థిక సహాయంతో బర్రె కొని ఇవ్వడం జరిగిందనీ వారు తెలిపారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య , ఇంజం చైతన్య, వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/-లు, నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఒక్కస్పూన్ కలుపుకొని

# తాగితే చాలు..

## కొవ్వు కరగాల్సిందే..!



**ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు.**

వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

### ఖాళీ కడుపుతో

# అరటిపండు తింటే .!

**అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి.**

నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటి పండు-మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.





# అరటి కాండంలో

# ఆరోగ్యం..

## కిడ్నీ వ్యాధులున్న వారికి ఇది దివ్యౌషధం..

**వేసవిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహజంగా దొరికే ఆహార పదార్థాలు కీలక పాత్ర పోషిస్తాయి. అరటి కాండం అటువంటి ఆరోగ్య గని. ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉన్న ఈ పదార్థం జీర్ణక్రియ, మూత్రపిండాల ఆరోగ్యం, బరువు నిర్వహణకు అద్భుతంగా తోడ్పడుతుంది.సులభంగా లభించే ఈ ఆహారాన్ని రోజువారీ జీవనంలో చేర్చి శరీరాన్ని ఉత్తేజపరుచుకోండి.**

**మూత్రపిండాల ఆరోగ్యం**

పొటాషియం, నీటి శాతం అధికంగా ఉండటం మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. కిడ్నీ స్టోన్స్ నివారణకు సహాయపడుతుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. మూత్ర మార్గ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రసం రూపంలో తీసుకోవడం ఈ ప్రయోజనాలను పెంచుతుంది.




**పోషక విలువలు**



అరటి కాండం నీటి శాతం (95%) ఎక్కువగా కలిగి తక్కువ కేలరీలు (100 గ్రా.కు 30 కేలరీలు) అందిస్తుంది. ఫైబర్ (1.5-2 గ్రా./100 గ్రా.), పొటాషియం (300-400 మి.గ్రా.), విటమిన్ బి6, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్స్, ఖనిజాలు కలిగి శరీర ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

**జీర్ణక్రియకు సహాయం**



అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం నివారిస్తుంది. గట్ బ్యాక్టీరియా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. రోజువారీ ఆహారంలో చేర్చడం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**బరువు నిర్వహణ**



తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగి బరువు తగ్గడానికి అనువైనది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. ఆహారంలో సలాడ్‌గా, కూరగా చేర్చడం ప్రయోజనకరం.

**రక్తపోటు నియంత్రణ**



పొటాషియం రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యాంటీఆక్సిడెంట్స్ శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. రోజువారీ తీసుకోవడం హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తుంది.

**ఉపయోగించే విధానాలు**



అరటి కాండాన్ని కూరగా, సలాడ్‌గా, రసంగా తీసుకోవచ్చు. రసం తయారీకి కాండాన్ని సన్నగా తరిగి, నీటితో కలిపి జ్యూసర్‌లో వేయండి. కొద్దిగా నిమ్మరసం, ఉప్పు కలపడం రుచిని పెంచుతుంది. కూరలో ఉల్లిపాయలు, మసాలాలతో కలిపి వండవచ్చు.



# రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ఊపు..

## ఆర్‌ఈఐటీల ద్వారా పెట్టుబడికి భరోసా

ప్రస్తుత రోజుల్లో ఎవరైనా తమ భూమిని జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో కొనుగోలు చేయాలని కోరుకుంటూ ఉంటారు. ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న భూములు కొనుగోలు ఆసక్తి చూపుతారు.

అయితే వాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇలాంటి సమయంలో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు పెట్టుబడిదారులకు మంచి ఎంపికగా నిలుస్తున్నాయి. మంచి ప్రదేశంలో ఆఫీస్, రిటైల్ స్థలాల్లో ఈ స్కీమ్ ద్వారా గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ చేయవచ్చు. రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ అంటే వివిధ రంగాల్లో ఆదాయాన్ని సృష్టించే రియల్ ఎస్టేట్‌ను కలిగి ఉన్న, నిర్వహించే లేదా ఆర్థిక సహాయం చేసే సంస్థ. ఆర్‌ఈఐటీలు అంటే రియల్ ఎస్టేట్ కోసం మ్యూచువల్ ఫండ్‌లుగా నిపుణులు అభివర్ణిస్తారు. భారతదేశంలో ఆర్‌ఈఐటీలు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ద్వార నియంత్రణలో ఉంటాయి. అలాగే వాటి ఆస్తుల్లో కనీసం 80% పూర్తయిన, ఆదాయాన్ని సృష్టించే ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలి. వాణిజ్య కార్యాలయ స్థలాలు, షాపింగ్ మాల్స్, గోడౌన్స్, హోటళ్లు వంటి వాటిల్లో పెట్టుబడికి అవకాశం ఉంటుంంది.

ఆర్‌ఈఐటీలు ఈ ఆస్తుల అద్దెదారుల నుంచి అద్దెను వసూలు చేస్తాయి. ఆ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని వారి యూనిట్ హోల్డర్లకు పంపిణీ చేస్తాయి.



ఆర్‌ఈఐటీలు ప్రధానంగా వారు నిర్వహించే ఆస్తుల నుంచి అద్దె, లీజు ఒప్పందాల ద్వారా ఆదాయాన్ని పొందుతాయి. ఈ ఆదాయం పెట్టుబడిదారులకు ఈ రూపంలో పంపిణీ చేస్తాయి. డివిడెండ్లు, వడ్డీ ఆదాయం, మూలధన లాభాలు పెట్టుబడిదారులకు రాబడినిస్తాయి. భారతీయ ఆర్‌ఈఐటీలు తమ నికర పంపిణీ చేసే నగదు రాబడిలో కనీసం 90 శాతం పెట్టుబడిదారులకు పంపిణీ చేయాలి. ఇది సాధారణ ఆదాయాన్ని కోరుకునే వారికి ఆకర్షణీయమైన ఎంపికగా చేస్తుంది.

ఆర్‌ఈఐటీలు షేర్ల మాదిరిగానే స్టాక్ ఎక్స్ఛేంజీలలో జాబితా చేసి, వర్తకం కూడా చేయవచ్చు. కాబట్టి మీరు ఆర్‌ఈఐటీ యూనిట్లను కొనుగోలు చేసినప్పుడు మీరు తప్పనిసరిగా రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోలో పాక్షిక యాజమాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు లెక్క ప్రస్తుతం భారతదేశంలో నాలుగు లిస్టెడ్ ఆర్‌ఈఐటీలు ఉన్నాయి.

**ఆర్‌ఈఐటీలు ఇవే...**

ఎంబసీ ఆఫీస్ పార్క్స్ ఆర్‌ఈఐటీ - భారతదేశపు మొట్టమొదటి, అతిపెద్ద ఆర్‌ఈఐటీ, వాణిజ్య కార్యాలయ ఆస్తులపై దృష్టి సారించింది.

మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ ఆర్‌ఈఐటీ - ప్రధాన నగరాల్లో ప్రీమియం బిజినెస్ పార్కులను కలిగి ఉంది.

బ్రూక్‌ఫీల్డ్ ఇండియా ఆర్‌ఈఐటీ %-% బలమైన ఆఫీస్ పోర్ట్‌ఫోలియోతో కెనడియన్ సంస్థ బ్రూక్‌ఫీల్డ్ స్పాన్సర్ చేసింది.

నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ఆర్‌ఈఐటీ - భారతదేశపు మొట్టమొదటి రిటైల్ ఆర్‌ఈఐటీ, షాపింగ్ మాల్స్ మరియు పట్టణ వినియోగ స్థలాలపై దృష్టి పెట్టింది. ఆర్‌ఈఐటీలు లిక్విడిటీ, ట్రేడింగ్ పరంగా ఈక్విటీల్లానే ఉంటాయి. అయితే వాటి రాబడి అద్దె దిగుబడి, ఆక్యుపెన్సీ రేట్ల ద్వారా నడుపుతారు. సాంప్రదాయ స్టాక్‌ల వంటి కార్పొరేట్ ఆదాయాల ద్వారా కాదు. భారతదేశంలో ఆర్‌ఈఐటీలు సాధారణంగా 7-9 శాతం వార్షిక రాబడిని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# ఐఫోన్, శాంసంగ్‌పై డిస్కౌంట్ డీల్..

## అమెజాన్, ఫ్లిప్ కార్ట్ బంపర్ ఆఫర్



మీరు చాలా కాలంగా ఐఫోన్ లేదా శామ్‌సంగ్ స్మార్ట్‌ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తుంటే, మీకో గుడ్ న్యూస్. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లలో కొనసాగుతున్న సేల్ ఈరెండు బ్రాండ్‌ల టాప్ మోడళ్లపై ఇప్పటి వరకు అతిపెద్ద డిస్కౌంట్లను అందిస్తోంది. EMI, ఎక్స్ఛేంజ్, బ్యాంక్ ఆఫర్ల ద్వారా వాటి ధరలు మరింత తగ్గుతాయి. సాధారణంగా రూ. 59,999కి రిటైల్ అయ్యే Samsung Galaxy S23 FE ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో రూ. 47,999కి అందుబాటులో ఉంది. మీరు Galaxy M15 5G లాంటి బడ్జెట్ ఫోన్‌పై ఇంట్రెస్ట్ ఉన్నట్లయితే.. అది కూడా రూ. 9,499కే లభిస్తుంది. 6,000mAh బ్యాటరీ, AMOLED డిస్‌ప్లేతో చాలా బాగుంది. Samsung Galaxy A55,A15, M14 లపై కూడా రూ.2,000 - రూ. 5,000 వరకు డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్లు లభిస్తున్నాయి.

ఐఫోన్ 13 ధర ఇప్పుడు రూ. 48,999కి పడిపోయింది. ఇంతకు ముందు రూ. 69,900 ధర ఉన్న మోడల్ ఇదే. అదేవిధంగా, ఐఫోన్ 14 కూడా రూ. 10,000 కంటే ఎక్కువ ఎక్స్ఛేంజ్ తగ్గింపును పొందుతోంది. మీరు ఫ్లాగ్‌షిప్ వినియోగదారు అయితే iPhone 15, iPhone 15 Plus కూడా రూ. 5,000 -రూ. 8,000 వరకు తక్కువ ధరకు బ్యాంక్ ఆఫర్‌లతో అందుబాటులో ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ రెండింటిలోనూ, HDFC, ICICI, SBI వంటి బ్యాంకుల కార్డులతో రూ. 3,000-రూ.5,000 తక్షణ తగ్గింపు అందుబాటులో ఉంది. అదే సమయంలో, మీరు మీ పాత ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేసుకోవడంపై రూ. 8,000 - రూ. 10,000 అదనపు తగ్గింపును కూడా పొందవ

## బెర్క్‌షైర్‌తో 60 ఏళ్ల బంధాన్ని

# వీడనున్న వారెన్ బఫెట్..

### తదుపరి సీఈవోగా గ్రెగ్ అబెల్..!



ప్రపంచ దిగ్గజ బిజినెస్ మ్యాన్ వారెన్ బఫెట్ బెర్క్‌షైర్ హాత్‌వే సీఈవో పదవిని త్వరలో వీడనున్నారు. ఈ మేరకు ఆయన తన రిటైర్మెంట్ ప్రణాళికలను ప్రకటించారు. 2025 ఏడాది చివరికల్లా బెర్క్‌షైర్ సీఈవో పదవి నుంచి వైదొలుగుతానని శనివారం జరిగిన వార్షిక వాటాదారుల సమావేశంలో ఆయన వెల్లడించారు. తన రెండో కుమారుడు హువర్డ్ బఫెట్ కంపెనీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని గ్రెగ్ అబెల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తారని ప్రకటించారు.

# కేవైసీ వ్యవస్థ సెంట్రలైజ్ దిశగా కృషి : సెబీ చైర్మన్

మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇతర మార్కెట్ నియంత్రణ సంస్థలతో కలిసి కేవైసీ వ్యవస్థ సెంట్రలైజ్ దిశగా కృషి చేస్తుందని సెబీ చైర్మన్ తుహిన్ కాంత్ పాండే తెలిపారు. కేంద్రీకృత కేవైసీ వ్యవస్థను రూపొందించడానికి పనిచేస్తున్న కమిటీకి ఆర్థిక కార్యదర్శి నేతృత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సెబీ చైర్మన్ వెల్లడించారు. అయితే, దీనికి ఎలాంటి కాలపరిమితిని నిర్ణయించనప్పటికీ.. త్వరలో పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కేంద్రీకృత కేవైసీ వ్యవస్థ ప్రత్యేకతను వివరిస్తూ.. ఈ వ్యవస్థ చాలా ప్రభావవంతంగా ఉంటుందని, ఇక్కడ కేవైసీ ఒకే చోట



జరుగుతుందన్నారు. కేవైసీ అన్ని ప్రదేశాల్లో ఆటోమేటిక్‌గా జరుగుతుందని చెప్పారు.కేవైసీ అప్‌లోడ్ చేయబడటమే కాకుండా.. దాని చెల్లుబాటును పూర్తిగా తనిఖీ చేయనున్నట్లు తుహిన్ కాంత్ పాండే వివరించారు. 2025లో కొత్త, సవరించిన సెంట్రల్ నో యువర్ కస్టమర్ రిజిస్ట్రీని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఏప్రిల్‌లో ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు సెంట్రల్ కేవైసీ రికార్డ్స్ రిజిస్ట్రీ పునర్నిర్మాణం, ఆర్థిక సేవలను సులభంగా యాక్సెస్ చేయడానికి కేవైసీ సమ్మతికి సంబంధించిన కీలక సమస్యలను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించారు. అనధికార సలహా సేవలను గుర్తించడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పాండే తెలియజేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో సహకారం ద్వారా సెబీ 70వేల కంటే ఎక్కువ మోసపూరిత పెట్టుబడి హ్యాండిల్స్, తప్పుదారి పట్టించే పోస్ట్‌లను విజయవంతంగా తొలగించిందని పేర్కొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులు తక్షణమే భారతదేశం విడిచిపోవాలి

- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి



**పెద్దపల్లి, మే 04(నినాదం న్యూస్):** భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు తక్షణమే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ కూడలిలో పాకిస్తానీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, గత నెలలో కాశ్మీర్లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసిందని, వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరిందని గుర్తు చేశారు. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చిందని,పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని భారతదేశం ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులను భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసిందని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే పోలీస్ శాఖ గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని, పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు,సీనియర్ నాయకులు తంగేడా రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్ రాజాం మహంత కృష్ణ,కలవల శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్,పడాల శ్రీధర్,గుడ్ల సతీష్, పడాల శ్రీను,మామిడి ఉమేష్, బొడ్డుపల్లి అంజి,మోడీ సతీష్,వేణు, మధుకర్,అంజి, శివ, సాయి,సురేందర్, మహేష్ కుమార్,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మంథనిలో మెగా వైద్య శిబిరం



**మంథని మే 4 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ కవర్ హాస్పటల్ సౌజన్యంతో మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఈసీజీ, గుండె (టు డి ఎకో) వైద్య పరీక్షలు నిర్వహించి ప్రముఖ వైద్యులచే ఆరోగ్యపరమైన సలహాలు అందించడం జరుగుతున్నారు. మంథని పట్టణవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కరెంటు కష్టాలకు తెర



**ధర్మారం మే 4 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలో ఉన్న వాటర్ ప్లాంట్ లు వాహన సర్వీసింగ్ సెంటర్లు సిమెంట్ బ్రిక్స్ వ్యాపారస్తులకు కొన్ని రోజుల క్రితం భూగర్భ గర్జన శాఖ నుండి వారికి నోటీసులు అందగా ఈ విషయాన్ని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కరెంటు సమస్యలను ఈరోజు పరిష్కరించారు . ఈ సందర్భంగా ఈ వ్యాపారస్తులు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నస్పూర్ ఎస్సైగా ఉపేందర్




**మంచిర్యాల ప్రతినిధి, మే 4 (నినాదం న్యూస్):** నస్పూర్ ఎస్సైగా ఉపేందర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలియజేశారు.


## ఆర్.జి.రావు ట్రస్ట్ అర్హత పరీక్షకు విశేష స్పందన



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 04(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం విద్యాధికారి కార్యాలయం ఆవరణలో ఆర్.జి.రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్‌తో పాటు ఐఐటి శిక్షణ ఉచిత అడ్మిషన్ అర్హత పరీక్షకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ పరీక్షకు 200 మంది విద్యార్థులు హాజరయ్యారని ట్రస్ట్ కాలేజీ ఇంచార్జి దినేష్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ బొంత దామోదర్, బొంత నర్సింగరావు తదితర ట్రస్ట్ సభ్యుల ఆదేశాల ప్రకారం అర్హత పరీక్ష విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మొదటి బ్యాచ్‌లో 10 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమని దినేష్ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థుల ఆర్థిక స్థితి బట్టి వారికి రెండు సంవత్సరాల పాటు ఉచితంగా విద్య అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, కార్యక్రమం కోఆర్డినేటర్ కటకం మధుకర్, ఎంఈఓ వాసాల ప్రభాకర్, ట్రస్ట్ ఇంచార్జి దినేష్, అధ్యాపకులు మామిడాల తిరుపతయ్య, దుర్గ మోహన్, మామిడాల శ్రీశైలం త్రివేణి, డి.రవి కుమార్, సూత్రాల వేణు, విష్ణు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## 22న కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్ర

- పెహల్ గాం ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారు
- లక్ష మందితో కరీంనగర్ లో హిందు ఏక్తా యాత్ర నిర్వహిస్తాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, మే 4 (నినాదం న్యూస్):** కరీంనగర్ లో బీజేపీ నాయకులతో కలిసి హిందూ ఏక్తా యాత్ర సన్నాహక సమా వేశం నిర్వహించిన బండి సంజయ్ పెహ ల్ గాం' ఘటనతో దేశ ప్రజలంతా ఆవే శంతో ర గి లి పో తు న్నా ర ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ దేశ ప్రజలంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న కమిట్ మెంట్, తెగువ, ధైర్య సాహసాలు అతి త్వరలోనే యావత్ ప్రపంచం చూడబోతోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజ లంతా ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైంద న్నారు. అందులో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరిం చుకుని ఈనెల 22న కరీంనగర్ లో కనీవినీ ఎరగని రీతిలో 'హిందూ ఏక్తా యాత్ర'ను నిర్వహించబోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణవ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే హిందూ ఏక్తా యాత్రలకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలవబోతోందన్నారు. కరీంనగర్ రేకుర్తిలోని మహాలక్ష్మీ గార్డెన్ లో హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నగర మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వందలాది మంది బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ప్రతి ఏటా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కోసం ప్రపంచంలోని హిందువులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విదేశాల్లో ఉండే హిందువులు సైతం ఆరోజు యాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెబుతారు. హిందూ ఏక్తా యాత్ర తరువాత కరీంనగర్ లో చాలా మేరకు బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాదీలు ఆగిపోయాయి. అయితే పెహల్ గాంలో ఉగ్రవాదుల జరిపిన ఉన్మాద చర్యలతో యావత్ ప్రజలు, హిందూ సమాజం ఆవేశంతో రగిలిపోతోంది. ఎప్పుడెప్పుడు పాకిస్తాన్ పైన ప్రతీకార చర్యలు తీసుకుంటారా? అని ఆలోచిస్తున్నారు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఒక దేశంతో యుద్ధం చేయాలంటే అనేక పర్యవసానాలు ఎదురవుతాయి. అన్నీ బేరీజు వేసుకున్న తరువాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ అదే పనిలో ఉన్నారు. కానీ ఒక్కటి మాత్రం నిజం. యావత్ దేశ ప్రజలంతా సగర్వంగా గల్లా ఎగిరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరు విషయంలో మోదీ తెగువ, పట్టుదల, పోరాట పటిమను కూడా యావత్ ప్రపంచానికి తెలిసి రాబోతోంది. ఉగ్రవాదుల, దేశద్రోహుల వెన్నులో వణుకుపుట్టేలా కరీంనగర్ లో ఈనెల 22న కనీవినీ ఎరగని రీతిలో హిందూ ఏక్తా యాత్రను నిర్వహించబోతున్నాం. ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే లక్ష మందికి తక్కువ కాకుండా హిందువులంతా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లో హిందువులంతా ఏకమయ్యారని, దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లలో వణుకు మొదలైంది. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే ఏక్తా యాత్రతో తెలంగాణ వ్యాప్తంగా హిందువులంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ది చెప్పడం ఖాయం అన్నారు.

## అధికారులతో రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే వివేక్






- ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఎలాంటి అవకతవకలు ఉండవు
- డబుల్ వెరిఫికేషన్ చేసి లబ్దిదారుల ఎంపిక

**చెన్నూర్ మే 4 (నినాదం న్యూస్):** చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పై రివ్యూ నిర్వహించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్ లతో రివ్యూ నిర్వహించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి...అనంతరం రివ్యూ మీటింగ్ లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు చెన్నూర్ నియోజకవర్గంలోసుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలు అయ్యింది...కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం జరిగింది 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన కేసీఆర్ బి ఆర్ఎస్ ప్రభుత్వమే చెన్నూర్ మండలంలోని సోమనపల్లి లో 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఇందిరమ్మ ఇళ్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎంపిక చేయడం జరుగుతుంది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం 60 చదరపు గజాలలో మాత్రమే కడితే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది...ఇందిరమ్మ ఇల్లు మంజూర్ అయిన నెల లోపే గృహ నిర్మాణం చేపట్టాలి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడంలో డబుల్ వెరిఫికేషన్ చేసి లబ్ది దారులను ఎంపిక చేయడం జరుగుతుంది ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఇల్లు మంజూరు చేయడం జరగదు అర్హులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు....అనంతరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పంట నష్టం రైతులకు హామీ ఇచ్చారు. చెన్నూర్ నియోజకవర్గం లోని అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం మామిడి మిర్చి రైతులకు నష్టపరిహారం త్వరలో నే సర్వే చేయించి అందిస్తామని రైతులు ఎవరు కూడా ఆవేదన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతు లందరికీ త్వరలోనే నష్టపరిహారం అందిస్తుందని తడిసిన ధాన్యాలు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రైతులకు హామి ఇచ్చారు.

## క్రీడలను ప్రోత్సహించేందుకే వేసవి శిక్షణ శిబిరాలు



**చింతపల్లి, మే4( నినాదం న్యూస్) :** క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నీరుడు అంజయ్య తెలిపారు. కుర్మపల్లి హైస్కూల్లో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని పాఠశాల హెడ్ మాస్టర్ పద్మా చారి అధ్యక్షతన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా మండల విద్యాధి కారి నీరుడు అంజయ్య, చింతపల్లి ఎస్ఐ యాదయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు..ఈ క్రీడలు ఉదయం 6నుండి 9వరకు సాయంత్రం 5 నుండి 7 వరకు నిర్వ హిస్తునట్టు తెలిపారు..యువకులు క్రీడాకారులు విద్యార్థులు ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా ఈ వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కుర్మపల్లి పరిసర ప్రాంతాల గ్రామాల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, కంప్యూటర్ బేసిక్స్ నేర్పించుటకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహించినట్టు తెలిపారు. ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థినీ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు.అనంతరం మండలం నుండి జాతీయ స్థాయి క్రీడాకారులను సన్మానించి అభినందించారు..ఈ కార్యక్రమం లో మర్రిగూడ ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, విటి నగర్ హెడమాస్టర్ కృష్ణమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మమ్మ, పి ఆర్ టి యు ప్రెసిడెంట్ వాసు దేవా రెడ్డి, ఎంపీపీస్ కుర్మపల్లి హెడ్ మాస్టర్ నారాయణ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఏరిటి మల్లేష్, కట్ట మహేష్, పీడీ రెహానా, పీడీ తస్లీమ్,పాఠశాల ఉపాధ్యాయులు విజిత, విజయలక్ష్మి, శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

## నియోజకవర్గంలో ఈటెలపై చెరగని అభిమానం





-ఎంపీని చూసి కన్నీరు పెట్టుకున్న గౌడ ముద్దుబిడ్డ

**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్):** హుజరాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జమ్మికుంట పట్టణానికి విచ్చేసి వెళ్తున్న సందర్భంగా ఓ గీతా కార్మికుడు ఈటలను చూసి తన ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం నియోజకవర్గం లో వివాహ వేడుకలకు హాజరై ఇల్లంతకుంట మీదుగా వెళుతున్న సమయంలో వినయ్ అనే గీత కార్మికుడు ఈటెల రాజేందర్ ను చూసి తన వాహనం దగ్గరికి పరిగెత్తుతూ వెళ్లి ఆప్యాయంగా పలకరించి కన్నీరు పెట్టుకున్నాడు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 20 సంవత్సరాల కాలం పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈటల రాజేందర్ తదుపరి జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలవడంతో మల్కాజ్గిరి ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. అప్పటినుండి హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కువ సమయం కేటాయించకపోవడంతో ఓ వివాహ కార్యక్రమానికి హాజరై తిరుగు వెళ్తున్న క్రమంలో రోడ్డుపై ఉన్న గీతా కార్మికుడు వినయ్ ఈటెల ను చూసి మీరు లేని లోటు నియోజకవర్గంలో కనబడుతుందని పేద ప్రజల పక్షాన ఉండే తమలాంటివారు అందుబాటులో ఉండాలంటూ కన్నీరు పెట్టుకోగా స్పందించిన ఈటల తన వాహనము దిగి గీతా కార్మికుని ఓదార్చారు. నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ఈటల రాజేందర్ ను చూడటానికి ఆయన అభిమానులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలివస్తు ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు. తమరు లేని లోటు స్పష్టంగా కనబడుతుందని భవిష్యత్తులో మీ సేవలు హుజురాబాద్ నియోజకవర్గానికి అవసరమని బహిరంగంగానే ఆయనకు తెలుపుతున్నారు. అభిమానుల ఉత్సాహాన్ని చూసి ఈటల రాజేందర్ మాట్లాడుతూ తప్పకుండా మీ అందరికీ అందుబాటులో ఉంటానని భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా నేను ఆదుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

## ఈటెల రాకతో పులకించిన గుండేడు గ్రామం



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆదివారం నియోజకవర్గం లో విస్తృత పర్యటన చేశారు. కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో పలు ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గుండేడు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో శివాలయం మడేలయ్యా పోచమ్మ తల్లి ఆలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈటెల రాజేందర్ రాకతో వేలాదిమంది కార్యకర్తలు భక్తులు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు ఆడారు.

## కోతుల దాడి మహిళకు తీవ్ర గాయాలు



**జమ్మికుంట, మే 4 (నినాదం న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని విద్యానగర్ ప్రాంతంలో కోతుల దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తాజాగా అడ్వకేట్ గోస్కుల శ్రీనివాస్ గల్లీలో కోతుల దాడికి గురైన పుల్లూరి త్రివేణి అనే మహిళ తీవ్రంగా గాయపడింది. దాడి సమయంలో కోతులు ఆమెను కరవడంతో ఆమె కాలి భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగించింది.కోతులు నివాస ప్రాంతాల్లోకి చొరబడి చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులు చేయడం, ఇంటి వస్తువులను ధ్వంసం చేయడం వంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఉదయం, సాయంత్రం సమయంలో ఇంటి బయటకు రావడాన్ని కూడా భయంతో మానేస్తున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీ శాఖ ప్రతినిధులు తక్షణమే స్పందించి కోతుల బెడదకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల దాడులను అడ్డుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని, పట్టణంలో భద్రతాభద్రమైన వాతావరణాన్ని నెలకొల్పాలని హుజురాబాద్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## గార్డియన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం...!

-పేద విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను అందించడమే సాహితీ ఫౌండేషన్ ఉద్దేశం



**జమ్మికుంట, మే 4(నినాదం న్యూస్):** ప్రస్తుత పరిస్థితులలో ప్రవేటు పాఠశాలలు అధిక ఫీజుల దోపిడీ లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి క్రమంలో... జమ్మికుంట కొత్తపల్లిలోని సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ తో పేద మధ్యతరగతి పిల్లలకి నాణ్యమైన ఇంగ్లీష్ విద్యను అందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడు ప్రైవేట్ పాఠశాలలో చదవాలనేటువంటి కోరికను నెరవేర్చుటకు గార్డియన్ స్కూల్ నీ స్థాపించామని ఇట్టి సదవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని అడ్మిషన్ల కోసం పాఠశాల కార్యాలయ ఫోన్ నెంబర్ ని (8121266344) సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అంకుష్ పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం



**భీమదేవరపల్లి మే 4 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం రోజు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. దేశంలో జనవరి లెక్కలతో పాటు కులాల లెక్కలు చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్రకాబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు బిజెపి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీల గురించి పట్టించుకోలేదని బిజెపి నాయకులు కాంగ్రెస్ని విమర్శించారు.సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి ప్రొద్దున, జిల్లా నాయకులు ఊసకోయిన కిషన్, దొంగల వేణు, సిద్ధమల్ల రమేష్, గంప సురేష్, కంకల సదానందం, మహిళ నాయకురాలు అంబిర్ కవిత, ములుగు సంపత్, అయిత సాయి పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా విజ్ఞానం..
# ర్యాంకులకు మూలం

**ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల రికార్డు**
**అభినందనలు తెలిపిన కళాశాల యాజమాన్యం**


**వనపర్తి ప్రతినిధి, మే 4 (నినాదం న్యూస్)**
విద్య విజ్ఞాన్ కళాశాలదైతే.. ర్యాంకులు సాధించింది మాత్రం విద్యార్థులే..! వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఫస్ట్, సెకండ్ ఇయర్ లో ర్యాంకులు సాధించి రాష్ట్ర స్థాయిలో చరిత్ర సృష్టించారు. ప్రతి ఏడాది పరీక్షల్లో పోటీపడి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి తనదైన శైలినీ ఈ కళాశాల విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల లలో ఎంపీసీ రెండవ సంవత్సరంలో పి. రేణుక 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి స్టేట్ నాలుగవ ర్యాంకు తో పాటు కళాశాలలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. ఎంపీసీ రెండవ సంవత్సరంలో టీ.గాయత్రి 989, కె. భార్గవి 987, డి.పావని 987, కే.ఉమేశ్వరి 984, పి.నందిని 974, ఏ. సుప్రియ 969 మార్కులు సాధించి విద్యార్థులు అందరిని ఆశ్చర్యపరిచారు. బైపిసి రెండవ సంవత్సరంలో పి. శ్రావణి 968, వి. అశ్వని 953, తనమై 952 మార్కులు, సిఇసి రెండవ సంవత్సరంలో


ఆర్.గణేష్


పి.రేణుక


సి.భావని

బి.అరుణ్ కుమార్ 941 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో సి.భావని అనే విద్యార్థిని 470 మార్కులకు గాను 466 మార్కులతో స్టేట్ థర్డ్ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించింది. సీఈసీ మొదటి సంవత్సరంలో ఆర్.గణేష్ 500 మార్కులకు గాను 487 మార్కులతో టౌన్ సెకండ్ ర్యాంకు సాధించాడు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో సి. అశ్విత 464, తేజస్విని 458, ఎండి.సోయల్ 458, సి.దివ్య 457, జి. గణేష్ 454, పి.కావ్యశ్రీ 447 మార్కులతో విజయదుందుభి మోగించారు. బైపిసి ఫస్ట్ ఇయర్ లో వి.పావని 417, ఎస్. చందు 413 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సి.రాజేష్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కళాశాల ఉండడం, విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధ్యాపకులు విద్యను అందించడంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. ఎంతో కష్టపడి రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులు సాధించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థినీ, విద్యార్థులకు, వారికి సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విజ్ఞాన్ కళాశాలలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని ఆయన అన్నారు. ఈ కళాశాలలో ఎప్సెట్, జేఈఈ మెయిన్స్, నీట్ పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




## పశువులను తరలిస్తున్న లారీ కంటైనర్ పట్టివేత

**కోదాడ(రూరల్), మే 4 (నినాదం న్యూస్):**



అక్రమంగా ఏటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాదులోని వధ శాలకు తరలిస్తుండగా 101 పశువులను కోదాడ రూరల్ పోలీసులు రామాపురం క్రాస్ రోడ్డు వద్ద శనివారం అర్ధరాత్రి పట్టుకున్నారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...ఆంధ్రప్రదేశ్ లోని హనుమాన్ జంక్షన్ పశువుల సంతలో 101 పశువులను కొనుగోలు చేసి అట్టి పశువులను కంటైనర్ నెంబర్ టీజీ-12-టీ-4906 లో వాహనములో ఎక్కించుకొని, వాటిని తాళ్ళతో క్రూరముగా బంధించి, ఎలాంటి నీరు, మేత లేకుండా, పశువుల అధికారి ఉత్తర్వులు లేకుండా హైదరాబాద్ లోని పశు వధశాలకు తీసుకొని వెళుండగా శనివారం అర్ధ రాత్రి రెండు గంటల సమయంలో రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుబడి చేసి అట్టి కంటైనర్, హైదరాబాద్ నగరానికి చెందిన డ్రైవర్ ఎర్రళ్ళ సునీల్ అను అతని మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కార్యకర్తలే కాంగ్రెస్‌కి ఆయువుపట్టు

**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం**
**పార్టీని బలోపేతం చేద్దాం**
**కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ పెద్ద పీట**
**రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తచాటాలి**
**సంగారెడ్డిలో జిల్లా కార్యవర్గ సమావేశంలో నీలం మధు ముదిరాజ్**



**జిన్నారం/పటాన్ చెరు మే 04 (నినాదం న్యూస్)**
కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.... సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రం సందర్శించిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజిగిరి, మే 4,(నినాదం న్యూస్):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి మండలం జేఎన్టీయూ కాలేజీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు పనితీరును ప్రిన్సిపల్ రూమ్ నుండి పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయని సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.





NINADAM CINEMA

## ఫైనల్ టచెస్ అంటూ ఆ ఫొటోస్ షేర్ చేసిన హీరోయిన్..



రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటించిన 'లైగర్' మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన యంగ్ బ్యూటీ అనన్య పాండే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ చిత్రం అనుకున్నంతగా విజయం సాధించలేదు. దీంతో టాలీవుడ్‌కి గుడ్ బై చెప్పేసి బాలీవుడ్‌కి చెక్కేసింది. అక్కడ అడపా దడపా సినిమా లు చేస్తూ హీరోయిన్‌గా రాణిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ అందాలతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. తాజాగా అనన్య పాండే తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో ఫైనల్ టచెస్ అండ్ దాని గురించి కొంచెం అంటూ డిఫరెంట్ టైప్స్ ఆఫ్ ఫొటోస్ షేర్ చేసింది. అలాగే తన క్యూట్ పిక్స్‌ను కూడా పంచుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారగా.. గాడ్ క్రియేట్ చేసిన బ్యూటిఫుల్ డాల్ అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



## అమ్మాయి.. అబ్బాయి వచ్చేస్తున్నారు

బుల్లితెరపై పలు కార్యక్రమాలతో ప్రేక్షకులకు చేరువయిన ప్రదీప్ మాచిరాజు నటించిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. దీపికా పిల్లి కథానాయిక. నితిన్-భరత్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రం మీ ఇళ్లలో వినోదాలు పంచడానికి సిద్ధమైంది. తాజాగా ఈ సినిమా ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో ఈ నెల 8 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం. ఓ ప్రాజెక్ట్ విషయమై మారుమూల గ్రామానికి వెళ్లిన ఓ సివిల్ ఇంజినీర్ చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. అక్కడ ఇంజినీర్‌కు ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఆ గ్రామంలో ఉన్న ఒకే ఒక్క అమ్మాయిని పెళ్లి చేసుకోవడానికి ఇంజినీర్ పడిన కష్టాలేంటి? ఇలాంటి ఆసక్తికర ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమాపై ఓ లుక్కేయ్యాల్సిందే.

## అవనిగా త్రిష.. పోస్టర్ పంచుకున్న 'విశ్వంభర' టీమ్



చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'విశ్వంభర'. త్రిష కథానాయికగా కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చిత్రీకరణ దశలో ఉంది. ఆదివారం త్రిష పుట్టినరోజు పురస్కరించుకొని చిత్రబృందం సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలో ఆమె పాత్రను పరిచయం చేసింది. ఇందులో ఆమె అవని పాత్రలో కనిపించనున్నారని చెప్పి.. లుక్‌ను రివీల్ చేసింది. చీరకట్టులో ఆమె మెరిసిపోతూ కనిపించారు. 2006లో విడుదలైన 'స్టాలిన్' తర్వాత చిరంజీవి - త్రిష కలిసి వర్క్ చేస్తోన్న చిత్రమిది. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందుతోంది. సినిమాలో భారీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని ఇప్పటికే టీమ్ వెల్లడించింది. ఓ వైపు చిత్రీకరణ చేస్తూనే మరోవైపు, డబ్బింగ్ పనులను ఆరంభించేసింది. ఈ సినిమాలో చిరంజీవి హనుమాన్ భక్తుడిగా కనిపించనున్నారు. చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా ఇది నిలవనుంది. ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎం.కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల తొలిపాట విడుదలైంది. నాలుగు పదుల వయసులోనూ కెరీర్ పరంగా రాణిస్తున్నారు త్రిష. కోలీవుడ్‌లో ఇటీవల వరుస సినిమాల్లో ఆమె నటించారు. ఈ ఏడాదిలోనే ఆమె నటించిన మూడు చిత్రాలు విడుదలయ్యాయి. ప్రస్తుతం ఆమె 'థగ్ లైఫ్', 'సూర్య 45', 'రామ్' ప్రాజెక్ట్‌ల్లో నటిస్తున్నారు.

## నేను కూడా నా యూరిన్ తాగాను..

**దాని వల్ల కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి.. హీరోయిన్ సంచలన కామెంట్స్**



స్టార్ యాక్టర్ పరేష్ రావల్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించినప్పటికీ.. ఇతనికి శంకర్ దాదా ఎంబీబీఎస్ సినిమాతో మాత్రం మంచి ఫేమ్ వచ్చింది. చిరంజీవి లింగం మావా అంటూ అతన్ని ముప్పుతిప్పలు పెట్టిన తీరు ఇప్పటికీ తలుచుకుంటే ఫుల్ నవ్వొస్తుంటది. అయితే ఆయన రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో అతను మోకాలి గాయంతో ముంబైలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేరినప్పుడు అజయ్ దేవ్‌గణ్ తండ్రి వీరు దేవ్‌గణ్ ఇచ్చిన సలహామేరకు అతను తన యూరిన్‌ను 15 రోజుల వరకు తాగాను అని, దాంతో తన గాయం నయం అయ్యిందని, అతని ఎక్స్ రే చూసి డాక్టర్లు కూడా షాక్ అయ్యారని షాకింగ్ కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు మరో నటి కూడా యూరిన్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. మరి ఆమె ఎవరో కాదండోయ్ బాలీవుడ్ బ్యూటీ అను అగర్వాల్. ఆమె యూరిన్ తాగడం గురించి మాట్లాడుతూ.. 'యూరిన్ తాగడం అనేది యోగాలో ఓ ముద్ర.. యూరిన్ తాగడం వల్ల మొహం పై ముడతలు తగ్గుతాయి. చాలా మందికి యూరిన్ తాగడం వల్ల కలిగే లాభాలు తెలియదు. తెలిసినా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. యూరిన్ తాగడాన్ని అమ్రోలి అంటారు నేను కూడా యూరిన్ తాగాను. యూరిన్‌లో కొంత తీసుకోవడం మంచిదే.. యూరిన్ తాగడం వల్ల నాకు ఆరోగ్య పరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది' అని సంచలన కామెంట్స్ చేసింది చెప్పుకొచ్చింది. అలాగే యూరిన్ తాగొద్దు అని డాక్టర్స్ చెప్తారుకదా..? అనే ప్రశ్నకు సైన్స్ 200 ఏళ్ళ నాటిది.. యోగ 1000ఏళ్ల నాటిది అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## హీరో నానిని మెచ్చుకున్న రామ్‌చరణ్



నాని హీరోగా నటించిన రీసెంట్ మూవీ 'హిట్ 3' బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకున్న ఈ చిత్రంపై రామ్‌చరణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా నాని కథల ఎంపికను ఆయన మెచ్చుకున్నారు. "హిట్ 3' గురించి అద్భుతమైన రివ్యూలు వింటున్నా. వినూత్నమైన స్క్రిప్ట్‌లను ఎంచుకుంటూ విభిన్న జానర్స్‌లో బ్లాక్‌బస్టర్స్ అందుకుంటున్న మై డియర్ బ్రదర్ నానికి కంగ్రాట్స్. ఇలాంటి ఇంటెన్స్ చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు శైలేశ్ కొలనుకు హ్యాట్సాఫ్. శ్రీనిధి శెట్టితోపాటు ఇతర చిత్రబృందానికి, నిర్మాతలకు అభినందనలు" అని రామ్‌చరణ్ రాసుకొచ్చారు. హిట్ యూనివర్స్‌లో భాగంగా దీనిని సిద్ధం చేశారు. పవర్‌ఫుల్ పోలీస్ అధికారి అర్జున్ సర్కార్ పాత్రలో నాని నటించారు. జమ్మూకశ్మీర్‌లోని హోమిసైడ్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (హిట్)లో అర్జున్ విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో క్రూరమైన ఓ హత్య కేసు వెలుగులోకి వస్తుంది. అది ఎవరు చేశారో పరిశోధిస్తుండగా అచ్చం అదే తరహాలో దేశవ్యాప్తంగా 13 హత్యలు జరిగిన సంగతి తెలుస్తుంది. దీని వెనుక ఓ పెద్ద నెట్‌వర్క్ ఉందని అర్జున్ గ్రహిస్తాడు. మరి, ఈ కేసును అతడు ఏవిధంగా పరిష్కరించాడనే కోణంలో దీనిని తెరకెక్కించారు. మే 1న ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## ఆ ఒక్క రాత్రి నన్నెంతో మార్చేసింది..

తనకు గతంలో జరిగిన ఓ కారు ప్రమాదం గురించి నటుడు నాని తాజాగా వెల్లడించారు. ఆ ప్రమాదం తర్వాత తాను జీవితాన్ని చూసే కోణంలో ఎంతో మార్పు వచ్చిందన్నారు. "కారు కొనుగోలు చేయడానికి కంటే ముందే నాకొక రోడ్డు ప్రమాదం జరిగింది. నా ఫ్రెండ్ కారు తీసుకుని స్నేహితులతో కలిసి హైవేపై డ్రైవ్‌కు వెళ్లా. రోడ్డుపై నిలిపిఉంచిన లారీని మా వాహనం ఢీకొట్టింది. రాత్రి సమయం కావడంతో చీకట్లో ఏమీ కనిపించని స్థితి. రోడ్డు మధ్యలో ఆగి ఉన్న లారీని గ్రహించేలోపు మా కారుకు జరగాల్సిన ప్రమాదం జరిగింది. లారీ వెనుక భాగం మా కారులోకి చొచ్చుకొచ్చింది. అద్దం ముక్కలు కావడంతో నా శరీరం మొత్తం రక్తం. నా పక్క సీట్‌లో ఉన్న స్నేహితుడు స్పృహ కోల్పోయాడు. ఏదో ఒక రకంగా ఆ కారు నుంచి బయటపడ్డాం. మేము అంబులెన్స్‌లో ఆస్పత్రికి వెళ్తున్న సమయంలో మరో యాక్సిడెంట్ మా కంట పడింది. ఓ పెళ్లి వాహనానికి ప్రమాదం జరిగింది. చాలామందికి గాయాలయ్యాయి. అందులో ఒక చిన్న పాప కూడా ఉంది. మా అంబులెన్స్‌లోనే వారిని ఎక్కించారు. ఆ పాపను చూశాక.. మాకు జరిగిన ప్రమాదాన్ని మర్చిపోయాం. ఆ పాపను ఐసీయూలో చేర్పించారు. తనకు ఎలా ఉందో తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఉదయం వరకూ ఆ రూమ్ బయటే నిల్చొని ఉన్నా. ఆ ఒక్క రాత్రి నన్నెంతో మార్చేసింది. జీవితాన్ని చూసే విధానం మారింది. మనం ఈ భూమ్మీద ఉండే ప్రతి క్షణాన్ని సంతోషంగా జీవించాలని అర్థమైంది" అని నాని చెప్పారు. ఇక ఆ ప్రమాదం తర్వాత తాను కారు నడిపింది తక్కువే అని అన్నారు.





## సినిమాల్లో పత్తా లేకుండా పోయిన హీరోయిన్..

**కానీ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్..**

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'కృష్ణగాడి వీర ప్రేమగాథ' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి ఫస్ట్ మూవీతోనే మంచి మార్కులు కొట్టేసింది. ఆ తర్వాత F2, F3 సినిమాలతో మరింత క్రేజ్ తెచ్చుకుంది. అలాగే తన అందం అభినయంతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ఇక కెరీర్ స్టార్టింగ్‌లోనే ఓ వ్యక్తితో ఎంగేజ్‌మెంట్ చేసుకుని షాక్ ఇచ్చిన ఈ బ్యూటీ కొన్నాళ్లకే బ్రేకప్ అయిపోయిందని వెల్లడించింది. అయితే అప్పుడు ఫుల్ బక్కచిక్కి పోయి కనిపించి అయ్యో పాపం అనిపించింది. ఇప్పుడిప్పుడే మళ్లీ మంచి గ్లామరస్‌గా తయారవుతుంది. ఇదిలా ఉంటే.. సినిమాలకు దూరమైన ఈ భామ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ నిత్యం అందాల జాతరతో అదరహో అనిపిస్తుంది. అంతేకాకుండా తన వ్యక్తిగత జీవితం గురించి పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా మెహ్రీన్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో లైట్ ఎల్లో కలర్ డ్రెస్‌లో హెయిర్ లీవ్ చేసుకుని ఫొటోస్‌కి పోజులిచ్చింది. ఇక వాటికి ఎల్లో హార్ట్ సింబల్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741